తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
26-3-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 53 పేజీలు: 10+4 వెల: 6.50


# GALGOTIAS UNIVERSITY
## REVOLUTIONISING LEARNING PEDAGOGY IN INDIA THROUGH "ACTIVE LEARNING"
IN CONSULTANCY COLLABORATION WITH
InsPIRE at NANYANG TECHNOLOGICAL UNIVERSITY SINGAPORE

LEADING TO SET BENCHMARKS GLOBALLY
## TOP RANKED IN QS ASIA & THE WORLD UNIVERSITY RANKINGS 2025

QS World University Rankings
Galgotias University 187 Southern Asia — ASIA RANKED 2025
Galgotias University 621-640 ASIA 2025 — ASIA RANKED 2025
THE World University Rankings 2025
45th Among Top Indian Universities - both Govt. & Private
in 1000-1200 Band - Worldwide



"I have **never** seen a university so committed to adopting what **contemporary research** shows to be the **most effective** conditions for student learning. **Galgotias University** has taken the **bold step** to pioneer **active learning** in all of its programs."

Prof. Richard James
Emeritus Professor,
The University of Melbourne, Australia
Advisor, Galgotias University



Her Excellency Smt. Anandiben Patel, Hon'ble Governor Of Uttar Pradesh felicitating Dr Dhruv Galgotia, CEO, Galgotias University for the University's exceptional performance in the QS Asia-World University Rankings 2025.

### AN HONOUR BEYOND WORDS. A LEGACY BEYOND BOUNDARIES.
We are steadfast in our commitment to realizing the visionary mission of our Hon'ble Prime Minister, Shri Narendra Modi Ji, to establish India as a Vishwaguru and propel it toward Viksit Bharat. With unwavering dedication, we also pledge to fulfill the ambitious vision of our dynamic leader, Hon'ble Chief Minister of Uttar Pradesh, Shri Yogi Adityanath Ji, to transform Uttar Pradesh into a global powerhouse of knowledge and innovation.

## G-SCALE
GALGOTIAS STUDENT CENTERED ACTIVE LEARNING ECOSYSTEM
• Critical Thinking • Collaboration • Engagement • Experiential Learning

Record Breaking Placements | Facilitating more Learning through Active/Collaborative Engagement | Fostering Entrepreneurial Spirit. Cultivating Job Creators over Job Seekers | Being in NCR and in close proximity with major industrial, corporate and aviation hubs, our students get the best of the faculty and industry exposure that enable our students to have a distinct edge over other universities

### The Edge That Sets Us Apart
Amongst #98 in India (Management Category)
#50 in India (Pharmacy Category)
By NIRF Ranking 2024 — nirf NATIONAL INSTITUTIONAL RANKING FRAMEWORK — शिक्षा मंत्रालय Ministry of Education Government of India
TOP 3 in India for filing MAXIMUM PATENTS
NAAC A+
Ranked Platinum+ Band: Institution of Prominence
NBA Accredited
School of Business AACSB
5th Ranked Amongst the Top Private Universities by Times School Survey 2025

### Apply Today for Career Focussed 2025-26 UG/PG/DIPLOMA/Ph.D. Programmes
Engineering | Computer Applications | Biosciences & Technology | Clinical Healthcare | Forensic Science | Design | Education | Nursing | Liberal Education
Media and Communications Studies | Law | Agriculture | Basic Sciences | Finance & Commerce | Pharmacy | Allied & Health Sciences | Business | Aviation
Logistics & Supply Chain Management | Hospitality & Tourism | Polytechnic | Vocational Education




India's 1st and Finest
**AI led Active Learning Campus**
@ Galgotias University

GALGOTIAS INCUBATION CENTRE — For Research Innovation Startup and Entrepreneurs
GALGOTIAS UNIVERSITY
For the complete list of programmes offered and to apply online visit
www.galgotiasuniversity.edu.in
+91 9582847072 / +91 9717300418
+91 9810162221 / +91 120 4370000



మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఉన్నత విద్యా మండలి చైర్మన్ కొత్త మధుమూర్తి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఓఎస్డి వెలగా జోషితో కలిసి జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

# ప్రజలపై భారం లేకుండా రాజధాని నిర్మాణం: మంత్రి నారాయణ

**విజయవాడ మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధానిఅమరావతిని ప్రజలపై ఒక్క పైసా భారం లేకుండా నిర్మిస్తామని పురపాలక పట్టణాభివృద్ధిశాఖా మంత్రి పొంగూరు నారాయణ పునరుద్ఘాటించారు.రాజధాని అమరావతిలోమంత్రి నారాయణ పర్యటించారు. ఇప్పటికే పలు పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తికాగా నిర్మాణంలో ఉన్న కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల బంగ్లాలను సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని మంత్రి పరిశీలించారు. అంనతరం మాట్లాడారు. ఏ రాష్ట్రానికి అయినా రాజధాని అవసరం. ప్రస్తుతం రాజధాని లేని రాష్ట్రం ఏపీ మాత్రమే. రూ.43 వేల కోట్లకు గతంలో మేము టెండర్లు పిలిచాం.అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా సర్వీస్ భవనాలు దాదాపు పూర్తయ్యాయి. గత ప్రభుత్వం ఇదేమీ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అనేక ఇబ్బందులు వచ్చాయి. ఐఐటీ మద్రాస్ నుంచి నిపుణుల బృందాన్ని పిలిచి బిల్డింగ్ నాణ్యత పరిశీలించి కాంట్రాక్టర్లతో చర్చించి కొన్ని సమస్యలు పరిష్కరించాం. 90శాతం పనుల టెండర్లు కంప్లీట్ అయ్యాయి. ఇవాళ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీ భవనాలను పరిశీలించాం. 186 భవనాలు మంత్రులు, జడ్జీలు, కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులకు వస్తున్నాయి. గెజిటెడ్ అధికారులకు 1440 ఎన్జీవోలకు 1995 నిర్మాణాలు వస్తున్నాయి. హైకోర్టు 16.85 లక్షల చదరపు అడుగుల్లో వస్తోంది. 250 మీటర్ల ఎత్తులో అసెంబ్లీ భవనం రానుంది. 15 రోజుల్లో కాంట్రాక్టర్లకు మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. ప్రజలపై ఒక్క పైసా భారం లేకుండా రాజధాని నిర్మాణం పూర్తి అవుతుంది. వరల్డ్‌బ్యాంకు, ఏడీబీ నుంచి రుణాలు తీసుకున్నాం. ల్యాండ్ వాల్యూ పెరిగిన తర్వాత అప్పు తీర్చుతాం. అని నారాయణ వెల్లడించారు.

# విధ్వంసం నుంచి వికాసానికి

>> బ్రాండ్‌గా మారింది. మే నెలలో తల్లికి వందనం పథకం ప్రారంభిస్తాం. రూ.15,000ల చొప్పున ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇస్తాం. పాఠశాలలు తెరిచేలోగానే ఈ పథకం ద్వారా ఆర్థికసాయం అందిస్తాం. అన్నదాత సుఖీభవ పథకం కింద మూడు దఫాలుగా రూ.20,000లు ఇవ్వబోతున్నాం. మత్స్యకారులకు కూడా ఆర్థిక సాయం అందించే కార్యక్రమం కూడా చేపడతాంఅని చంద్రబాబు పేర్కొన్నారు.

**ప్రజా సంక్షేమం మీ బాధ్యత :** సంక్షేమం ఫలాలు సక్రమంగా ప్రజలకు అందాలి. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం చివరిస్థాయి వరకు చేరాలి. ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలను దానం చేసినట్లు కాకుండా గౌరవభావంతో ఇవ్వాలి. ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలి. ప్రజలే ఫస్ట్ విధానంతో ముందుకెళ్లాలి. మీరు చేసే ప్రతిపనిని మేము సమీక్షిస్తున్నాం. పౌరులకు అందించే 22 సేవల నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నాం. ఈ ప్రభుత్వం మా కోసమే పని చేస్తోందన్న నమ్మకం ప్రజల్లో కలిగించాలి. వారికి సంక్షేమ పథకాలు సక్రమంగా అందే విధంగా చర్యలుండాలన్నారు.,ప్రతిపథకం గురించి వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుంది.విద్యా,వైద్యం,సంక్షేమ రంగాల్లో మనం అందించే లబ్ధిగురించి వారికి తెలియాలి


**డీఎస్సీ మెగా నోటిఫికేషన్ :** ఏప్రిల్ మొదటి వారంలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తాం. పగడ్బంధీగా మెగా డీఎస్సీ నిర్వహించాలి. 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేయాలనే దస్త్రంపైనే మొదటి సంతకం చేశాం. పాఠశాలలు ప్రారంభించే సమయానికి నియామకాలు పూర్తవ్వాలి. గతంలో రాష్ట్రంలో ఒకేసారి 1.5 లక్షల టీచర్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిది. 80 శాతం ఉపాధ్యాయులను మా హయాంలోనే నియమించాం.

**విజన్ మనకు ఒక డైరెక్షన్ :** స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్ లో 10 సూత్రాలు పొందుపరిచాం. రాష్ట్రం, జిల్లా,నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ప్రణాళికలు ఉండాల్సిందే. జిల్లాలో విజన్ ఎక్జిక్యూటివ్ ఛైర్మన్‌గా కలెక్టర్ ఉంటారు. నియోజవకర్గాలకు ఎమ్మెల్యే ఛైర్మన్‌గా ఉంటారు. రాష్ట్రంలో రూ.55 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. రెండేళ్లలో ఈ ప్రాజెక్టులన్నీ పూర్తవ్వాలి. పర్యావరణ, ఇతర అనుమతులకు కలెక్టర్లు చొరవ తీసుకోవాలన్నారు.

**చాలా హామీలు నెరవేర్చాం :** అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక హామీలు నెరవేర్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫింఛన్‌లు రూ.4 వేలు ఇస్తున్నాం. రూ.200 ఉన్న పింఛన్‌ను 2014లో రూ.2 వేలు చేశాం. ఇప్పుడు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు ఒకేసారి పెంచాం. రూ.500 ఉన్న దివ్యాంగుల పింఛన్‌ను రూ.3 వేలు చేశాం. దాన్ని మళ్లీ ఇప్పుడు రూ. 6 వేలకు పెంచాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైనవారికి మానవతా దృక్పదంతో రూ.15 వేలు ఇస్తున్నాం. ఇంతమంచి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు ప్రజలకు తెలియజేయాలి. అందుకే ప్రతినెలా 1వ తేదీన పేదల సేవలో కార్యక్రమం నిర్వహిస్తున్నాం.

**2027 కల్లా పోలవరం నిర్మాణం పూర్తి:** పోలవరాన్ని కేంద్ర సహకారంతో గాడినపెట్టాం. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. అమరావతి రాజధాని పనులు కూడా చేపట్టాం. ప్రపంచబ్యాంకు, ఏడీబీ వంటి సంస్థల నుంచి ఆర్థిక సాయం తీసుకుంటున్నాం. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్. ప్రపంచంలోనే బెస్ట్ మోడల్‌గా అమరావతి అభివృద్ధి చేస్తున్నాం. ప్రజలూ భాగస్వాములయ్యేలా చర్యలు ఉండాలి. నక్కపల్లి స్టీల్ ప్లాంట్ నిర్మాణంలోనూ ఈ తరహా మోడల్స్ చేపట్టాలి. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేయడం అమరావతితో ప్రారంభమైంది. అమరావతి రాజధానికి కొత్త రైల్వేలైన్‌తో పాటు, విశాఖ రైల్వేజోన్ సాధించాం.

ఇప్పటి వరకు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 2లక్షల 59వేల 642 రీ సర్వేకు సంబంధించినవి,2లక్షల 34వేల 944 రెవెన్యూ సదస్సులు ద్వారాను,లక్షా 91వేల 494 ఫిర్యాదులు పిజిఆర్ఎస్ ద్వారా వచ్చాయని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు. ఇక రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుచున్న మూడవ జిల్లా కలెక్టర్ల సమావేశం ప్రారంభోత్సవం సందర్భంగా చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ జి జయలక్ష్మి స్వాగతోపన్యాసం చేస్తూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రులకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి, డిజిపి కి, స్పెషల్ సిఎస్లకు, ప్రిన్సిపాల్ సెక్రటరీలకు, కార్యదర్శులకు జిల్లా కలెక్టర్లకు స్వాగతం పలికారు.



మంగళవారం న్యూఢిల్లీలోని పార్లమెంటు వద్ద సెంట్రల్ ఆర్మ్‌డ్‌ఫోర్స్ రిటైర్డ్ ప్రతినిధులతో భేటీ అయిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

# పీపుల్స్ ఫస్ట్: సిఎం నినాదం: మంత్రి పయ్యావుల



**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వానికున్న కీలక లక్ష్యమని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు. ప్రజలే ముఖ్యమనే ప్రధాన నినాదంతో సీఎం చంద్రబాబు ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుచున్న మూడవ జిల్లా కలెక్టర్ల సమావేశం భాగంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీపుల్ ఫస్ట్ అనే నినాదంతో తమ పాలన కొనసాగిస్తున్నారు ఆ ఉద్దేశంతోనే ప్రస్తుతం మూడో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహిస్తున్నారు.పియం సూర్య ఘర్ పథకం కింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని ఆ ఆశయ సాధనకు కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.అంతేగాక వివిధ ఉత్తమ విధానాలను అవలంభించడం ద్వారా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ప్రజలకు ఆమోదయోగ్యంగా అధికారులు పనిచేయాలికలెక్టర్లు దర్పం ప్రదర్శించడం కాదు.. క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు.సీఎం చంద్రబాబుఒక్కో నాయకుడి పాలన ఒక్కోలా ఉంటుంది చంద్రబాబుకొందరు అభివృద్ధి చేస్తే.. మరికొందరు నాశనం చేస్తారు.రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చాం.అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన మా విధానం.సంక్షేమ పథకాలు లేకపోతే పేదరిక నిర్మూలన జరగదు.సంక్షేమం అమలు చేయాలంటే అభివృద్ధి జరగాలి గత పాలకులు కేవలం విధ్వంసం శ్రీ కారం చుట్టడానికే జిల్లా కలెక్టర్ల సమావేశాన్ని ఒకే ఒక్కసారి నిర్వహించారు ప్రజల ఆకాంక్షలు, ఆశయాలే సాధన లక్ష్యంగా రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి కార్యాలయం పనిచేస్తున్నదని, అదే తరహాలో జిల్లా స్థాయి సిఎంఓ లుగా జిల్లా కలెక్టర్ కార్యాలయాలు ఎంతో శక్తివంతంగా పనిచేయాలి ప్రజల ఆకాంక్షలు ఆశయాలు నెరవేర్చడానికి మరియు ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి అనుగుణంగా శక్తివంతమైన డెలివరీ మెకానిజంతో జిల్లా కలెక్టర్లు పని చేసేందుకు అనుగుణంగా నూతన ఫార్మాట్లను రూపొందించడం జరిగింది తదనుగుణంగా జిల్లా కలెక్టర్ పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు.

# 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్రం నిర్ణయం

## రాజ్యసభలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి

**గుంతకల్లు రైల్వే,మార్చి 25,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వ సిబ్బందికి, పెన్షనర్లకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చే 8వ కేంద్ర వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి రాజ్యసభకు తెలిపారు. భారతీయ జనతా పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యులు శంభు శరణ్ పటేల్(బీహార్),మదన్ రాథోడ్ (రాజస్థాన్), కిరణ్ చౌదరి (హర్యానా)లు అడిగిన ప్రశ్న నెంబర్ (2776)కుసమాధానంగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి మంగళవారం ప్రత్యుత్తరం ఇస్తూ కేంద్రప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, పెన్షనర్లు పెంచేందుకు 8వ కేంద్ర వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. తద్వారా ఈ ఏడాది మార్చి 1నాటికి సర్వీసులో ఉన్నమొత్తం 36.57లోల మంది సిబ్బంది, పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లతో పాటు కేంద్ర రక్షణ శాఖలో పనిచేస్తున్న సిబ్బంది,పెన్షనర్లకు సైతం లబ్ది చేకూరుతుందని మంత్రి రాజ్యసభలో వెల్లడించారు.

# వల్లభనేని రిమాండ్ పొడిగింపు

**విజయవాడ, మార్చి 25:** మాజీ ఎమ్మెల్యే, వైకాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీకి విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు రిమాండ్ పొడిగించింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనలో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఏప్రిల్ 8 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ కోర్టు ఆదేశించింది. ఆయనతో పాటు మరో నలుగురు నిందితులను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. ఏ1 వల్లభనేని వంశీ మోహన్, ఏ4 గంటా వీర్రాజు, ఏ7 ఎలినేని వెంకట శివరామకృష్ణ ప్రసాద్, ఏ8 నిమ్మల లక్ష్మీపతి, ఏ10 వేల్పూరు వంశీలను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. దీంతో వీరికి ఏప్రిల్ 8 వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయాధికారి ఆదేశాలు జారీ చేశారు. విచారణ సమయంలో వంశీని న్యాయాధికారి నేరుగా పలు ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. జైల్లో సౌకర్యాలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు న్యాయాధికారి. గతంలో అనారోగ్యం దృష్ట్యా వేసిన పిటిషన్‌లపై మంచంతో పాటు పరుపు, దిండు కూడా అనుమతిస్తూ కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయనే దానిపై న్యాయాధికారి ఆరా తీయగా.. సింగిల్ బ్యారేక్‌లో ఉన్నందున ఇబ్బందిగా ఉందని, వేరే బ్యారేక్ మార్చాలని లేదా.. ఇప్పటికే తనతో పాటు రిమాండ్‌లో ఉన్న వారిలో ఒకరిని కాని ఇద్దరిని కానీ ఉంచే వెసులుబాటు కల్పించాలని న్యాయాధికారికి వంశీ విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించి గతంలోనే పిటిషన్ వేసిన పరిస్థితులు, అప్పటి విచారణపై న్యాయాధికారి స్పందించారు. మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేతగా ఉన్న నేపథ్యంలో భద్రత దృష్ట్యా వేరే వారిని వంశీతో కలిపి ఉంచలేమని జైలు అధికారులు, పోలీసులు గతంలోనే కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో అప్పటి నుంచి సింగిల్ బ్యారేక్‌లోనే ఉంచాలని న్యాయాధికారి సూచించారు. అదే అంశాన్ని ఈరోజు మరోసారి న్యాయాధికారి ప్రస్తావించారు. భద్రత దృష్ట్యా, జైలు అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా వేరే వారిని మీతో ఉంచే అవకాశం లేదని స్పష్టం చేశారు. అది కాకుండా ఆరోగ్యపరమైన ఇబ్బందులను కోర్టు దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రస్తుతం కోర్టు ఆదేశాల మేరకు మంచం, దిండు, పరుపు సౌకర్యం కల్పించారని.. వీలుంటే కుర్చీ ఏర్పాటు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని వినతి చేశారు. దీనిపై న్యాయధికారి సానుకూలంగా స్పందించి ఒక కుర్చీని ఏర్పాటు చేసేలా ఆదేశిస్తామని వంశీకి చెప్పారు.

# యేటేటా పెరుగుతున్న తిరుమలేశుని హుండీ ఆదాయం

## దశాబ్దకాలంలో రికార్డుస్థాయిలో రూ.900కోట్ల నుండి రూ.1,730కోట్లపైమాటే

## వడ్డీల రూపంలో ఆదాయం రెట్టింపు



**తిరుమల, మార్చి 25 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు మొక్కుబడుల రూపంలో హుండీకి సమర్పించుకుంటున్న కానుకలు ఏటేటా అనూహ్యంగా రెట్టింపవుతోంది. హుండీ ఆదాయం పరిగణలోనికి తీసుకునే తిరుమల తిరుపతి దేవస్థానం వార్షిక బడ్జెట్‌ను రూపొందిస్తుంది. గత దశాబ్ధకాలంలో వడ్డీకాసులవాని హుండీ ఆదాయం విశేషంగా పెరగడం భక్తుల ప్రగాఢవిశ్వాసానికి నిదర్శనం, 2015-16 ఆర్థికసంవత్సరానికి 2,530.10కోట్ల రూపాయలు వార్షిక బడ్జెట్ అంచనాలో హుండీ కానుకల ద్వారానే 905కోట్ల రూపాయలు రాబడిగా పేర్కొన్నారు. వివిధ బ్యాంకుల్లో పలురకాల డిపాజిట్లపై వడ్డీ రూపేణా 744.91కోట్ల రూపాయలు, ప్రసాదాల విక్రయాల ద్వారా 145కోట్ల రూపాయలు అంచనా వేశారు. అయితే అప్పట్లోనే బడ్జెట్ అంచనాలు మించి టిటిడి ఆదాయం గడించింది. హుండీ కానుకలు ఏకంగా 1,010 కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. డిపాజిట్లపై వడ్డీల రూపంలో 768.04కోట్లు, ప్రసాదాల విక్రయాలు ద్వారా 155కోట్లు రూపాయలు రెట్టింపుగా ఆదాయం లభించింది. దీన్ని అంచనాలతో 2016-17 వార్షిక బడ్జెట్‌ను 2,678.07కోట్ల రూపాయలుగా ఆమోదించారు. ఆ ఏడాది హుండీకానుకల ద్వారా 1,010కోట్ల రూపాయలు, వడ్డీల రూపంలో 778.93కోట్లు, ప్రసాదాల ద్వారా 175కోట్లు రూపాయలు ఆదాయంగా అంచనా తయారుచేశారు. అయితే ఆ బడ్జెట్‌ప్రతిపాదనలకంటే ఆదాయం గణనీయంగా పెరిగింది. హుండీ కానుకల ద్వారా ఆ ఏడాది 1,110కోట్లు రూపాయలు, వడ్డీల ద్వారా 762.58కోట్లు, ప్రసాదాల ద్వారా 165కోట్ల రూపాయలు గడించింది. ఆ ఏడాది వంటకోట్ల రూపాయలు ప్రసాదాల నుండి ఆదాయం తగ్గుముఖం పట్టింది. 2017-18 వార్షిక బడ్జెట్ 2,858.48కోట్లలో 1,110 కోట్ల రూపాయలు హుండీ కానుకల ద్వారా ఆదాయం అంచనావేయగా, డిపాజిట్లపై వడ్డీలద్వారా 807.72కోట్ల రూపాయలు, ప్రసాదాల విక్రయాల ద్వారా 165కోట్ల రూపాయలే ప్రతిపాదనలతో ఆమోదించారు. 2018-19 వార్షిక బడ్జెట్‌లో 2,401.70కోట్లతో అంచనా తయారుచేశారు. 2019-20 సంవత్సరంలో 3,116.25కోట్లబడ్జెట్ అంచనాలలో హుండీ కానుకల ద్వారా 1,231కోట్ల రూపాయలు, డిపాజిట్లరూపంలో వడ్డీల ఆదాయం 845.86కోట్లు, ప్రసాదాల విక్రయాల ద్వారా ఆదాయం 330కోట్ల రూపాయలుగా రూపొందించారు. ఇక 2020-21 కరోనా కాలంలోనూ ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి ఈ హుండీ ద్వారా ఆదాయం గణనీయంగా చేకూరింది. ఆ ఏడాది 3,309.89కోట్ల రూపాయల పద్దులో హుండీద్వారానే 1,351కోట్ల రూపాయలు ఆదాయం గడించవచ్చని అంచనావేశారు. ప్రసాదాల విక్రయాల ద్వారా 400కోట్లు రూపాయలు ఆదాయంగా రూపొందించారు. 2021-22లో 3వేలకోట్ల రూపాయలు వార్షిక ఆదాయం అంచనాలో 933కోట్ల రూపాయలు హుండీ ఆదాయంగా, 634.32కోట్లు రూపాయలు వడ్డీల ద్వారా ఆదాయం, ప్రసాదాల ద్వారా 280కోట్లురూపాయలు గడించవచ్చని భావించారు. గడచిన నాలుగేళ్ళలోనూ వరుసగా హుండీ ఆదాయం గణనీయంగా చేకూరింది. 2022-23 వార్షిక బడ్జెట్ అంచనాలో 3,096కోట్లుకాగా హుండీ కానుకల రూపంలో వెయ్యికోట్లు రికార్డుస్థాయి చేరింది. వడ్డీల రూపంలో 668.51కోట్లు,, ప్రసాదాల ద్వారా ఆదాయం 365కోట్లు రూపాయలు లభించింది. 2023-24 వార్షిక పద్దులో 5,122.80కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. అప్పట్లోనే పెరిగిన భక్తుల రద్దీకి తగ్గట్లు నెలనెలా వెంకన్న హుండీ కానుకలు కూడా భారీగా పెరిగాయి. హుండీ ద్వారానే ఆదాయం 1,611కోట్లు రూపాయలు గడించారు. వడ్డీల రూపంలో 1,068కోట్లు , ప్రసాదాలు ద్వారా 550కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. 2024-25 వార్షిక బడ్జెట్ 5,141.74కోట్ల రూపాయలు అంచనాల్లో భక్తులు కానుకల రూపంలో హుండీకి ఆదాయం 1,611కోట్ల రూపాయలుగా పరిగణించారు. డిపాజిట్లపై వడ్డీరూపంలో 1,167కోట్లు, ప్రసాదాల ద్వారా 600కోట్లు రూపాయలు చేకూరుతుంది. గత ఏడాది బడ్జెట్ అంచనాలకంటే భక్తులు సమర్పించిన హుండీ కానుకల ద్వారా 1,671కోట్ల రూపాయలు అనూహ్యంగా గణనీయంగా రికార్డుస్థాయి ఆదాయం చేకూరింది. వడ్డీల రూపంలో 1,253కోట్లు రూపాయలు , ప్రసాదాల ద్వారా 550కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. తాజా వెంకన్న వార్షిక బడ్జెట్‌లో 2025-26 కుగాను 5,58.68కోట్ల రూపాయలు ఆదాయం గడించేలా అంచనాలు తయారుచేయగా ఇందులో ఒక్క హుండీద్వారానే ఆదాయం 1,310కోట్ల రూపాయలు చేకూరుతుందని భారీగా అంచనావేశారు. భక్తుల సంఖ్య పెరగడం, కానుకలుగా మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు హుండీకి సమర్పించుకోవడం జరుగుతోంది. ఇక డిపాజిట్లపై వడ్డీ రూపంలో 1,310కోట్లు రూపాయలు, ప్రసాదాల ద్వారా 600 కోట్ల రూపాయలు ఆదాయం గడించవచ్చని టిటిడి భారీ అంచనాలతో పద్దును తయారుచేశారు. గత దశాబ్ధకాలంలో వేంకటేశ్వరస్వామి ఆదాయంలో హుండీ కానుకలు గణనీయంగా పెరిగింది. 2015లో హుండీ ఆదాయం 900కోట్ల రూపాయలు ఉండగా, 2025 అంచనాల్లో 1,729కోట్ల రూపాయలు సరాసరి(రూ.1,800కోట్లుచేకూరె అవకాశం ఉంది)రెట్టింపు ఆదాయం రికార్డుకానుంది. ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన, అత్యధిక ధనవంతుడు దేవుడుగా ఏడుకొండల వెంకన్న ఖ్యాతిచెందాడు.

# ఉగాదికి మూడో విడత నామినేటెడ్ పదవులు

>> బాధ్యత చేపట్టాల్సిందేనని చంద్రబాబు స్పష్టం చేశారు. దీంతో ఆశావహులు చాలా మంది ఇప్పటికే ఆ బాధ్యతలు చేపట్టారు. నామినేటెడ్ పోస్టులు ఆశిస్తున్న వారిలో మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్ చౌదరి, గన్ని వీరాంజనేయులు, పరసా రత్నం, దారపనేని నరేంద్ర, కనపర్తి శ్రీనివాసరావు, నాదెండ్ల బ్రహ్మం, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు. ప్రభాకర్ చౌదరి, గన్ని వీరాంజనేయులు సీట్ల సర్దుబాటులో టికెట్లు కోల్పోయారు. దారపనేని నరేంద్ర వైసీపీ హయాంలో అక్రమ కేసుల బాధితుడు. వీరితోపాటు ఇటీవల ఎమ్మెల్సీ ఆశించి నిరాశపడినవారు కూడా కీలకమైన నామినేటెడ్ పోస్టులు అడుగుతున్నారు.

### వారం - వర్జ్యం

తేది : 26-03-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి రా.1.44
ధనిష్ఠ రా.2.29
వర్జ్యం ఉ.7.35-9.06
దు.ఉ.11.57-12.46
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం:** ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**వృషభం:** బంధువుల నుంచి విలువైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన విద్యలపై ఆసక్తి చూపుతారు.

**సింహం:** అనుకోని సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**కన్య :** సన్నిహితులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**తుల:** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. వివాదాలకు దూరంగా వుండండి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**వృశ్చికం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. ఉద్యోగాలలో స్వల్ప మార్పులు.

**ధనుస్సు:** మిత్రులు కలసి సహాయ సహకారాలు అందిస్తారు. విలువైన పత్రాలు, వస్తువులు జాగ్రత్త అవసరం..

**మకరం:** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు

**కుంభం:** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. ఉద్యోగాలలో ప్రమోషనులు పొందుతారు.

**మీనం:** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. ఆకస్మిక ధనలాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నైపుణ్యాభివృద్ధి కోసం సిస్కోతో ఒప్పందం

>> చేస్తారు. మారుతున్న సాంకేతికలకు అనుగుణంగా ముందస్తు అవసరాలకు సరిపడా సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్న ఏపీ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. స్వీయఅభ్యసన (సెల్ఫ్ లెర్నింగ్) కోర్సుల్లో అవగాహన పెంచడం, విద్యార్థులను ప్రోత్సహించడం ముఖ్యోద్దేశం. వివిధ ప్రభుత్వ విభాగాల్లో అవసరాలకు అనుగుణంగా లెర్నర్ పార్టిసిపేషన్, కాంపిటీషన్స్, ఫ్యాకల్టీ ట్రైనింగ్, వర్క్ షాప్స్ నిర్వహణ వంటివి ఏపీఎస్ఎస్ డీసీ చేపడుతుంది. ఆయా కోర్సుల్లో విజయవంతంగా శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులు, ఉద్యోగులకు సిస్కో సర్టిఫికెట్లను జారీచేస్తుంది. ఏపీఎస్ఎస్ డీసీ ద్వారా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ లను అందిస్తారు. ఐటి కెరీర్ లో యువతులకు మద్దతు నిచ్చే విమెన్‌రాక్ ఐటీ(వ్రిట్),, అధునాతన టెక్నాలజీలో యువత, విద్యార్థులకు మద్దతునిచ్చే ఫైండ్ యువర్ సెల్ఫ్ ఇన్ ది ఫ్యూచర్(ఎఫ్‌వైఐఎఫ్)వంటి ప్రోగ్రామ్ లను సిస్కో సిఎస్ఆర్ నిధుల ద్వారా అందిస్తుంది. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, సిస్కో సీనియర్ వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ దేడ్రిచ్, గవర్నమెంట్ అఫైర్స్ డైరెక్టర్ హరీష్ కృష్ణన్, సేల్స్ బిజినెస్ డెవలప్ మెంట్ డైరెక్టర్ కె.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# 11పరుగుల తేడాతో పంజాబ్‌కింగ్స్ విజయం

## పోరాడి ఓడిన గుజరాత్ టైటాన్స్

**అహ్మదాబాద్, మార్చి 25:** ఐపిఎల్ 18వ సీజన్‌లోఐదో మ్యాచ్ చివరివరకూ ఉత్కంఠభరితంగానే సాగింది. తొలుత బ్యాటింగ్‌చేసిన పంజాబ్‌కింగ్స్ జట్టు ఐదు వికెట్ల నష్టానికి 20 ఓవర్లలో 243 పరుగులుచేస్తే తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన గుజరాత్ టైటాన్స్ జట్టు ఐదు వికెట్లనష్టానికి గాను 20 ఓవర్లలో 232 పరుగులుమాత్రమేచేయగలిగింది. ఒకదశలో గుజరాత్‌జట్టు విజయం ఖాయం అనుకున్న దశలో పంజాబ్‌జట్టు అప్రమత్తం కావడంతో గుజరాత్‌కు సాధ్యంకాలేదు. చివరకు పంజాబ్‌కింగ్స్ 11 పరుగుల తేడాతో గెలిచింది. కింగ్స్‌కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 97 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మెరుపు అర్థసెంచరీతో చెలరేగి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అయ్యర్‌మెరుపులతో డీలాపడిన గుజరాత్ టైటాన్స్ బౌలర్లను యువచిచ్చరపిడుగు శశాంక్‌సింగ్ 44 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. రబాడా, సిరాజ్‌లు వేసిన ఆఖరి ఓవర్లలో బౌండరీలతో విరుచుకుపడ్డాడు. 20వ ఓవర్‌లో ఐదు ఫోర్లతో 23 రన్స్ పిండుకున్న శశాంక్ గుజరాత్‌కు కష్టసాధ్యమైన లక్ష్యాన్ని నిర్దేశించడంలో కీలకంగా నిలిచాడు. టాస్ ఓడిన పంజాబ్‌కింగ్స్ కొండంత స్కోరుచేసి గుజరాత్‌కు 244 పరుగుల టార్గెట్ విధించింది. నేటిమ్యాచ్‌లో అహ్మదాబాద్ స్టేడియం బౌండరీలతో మోతమోగింది. శ్రేయస్ అయ్యర్, శశాంక్‌సింగ్‌లు ఇద్దరూ కూడా 28 బంతుల్లోనే 81 పరుగులుజోడించి పంజాబ్‌స్కోరును 240 దాటించి తమ సత్తాచూపించారు.

గుజరాత్ బౌలర్లలో సాయికిశోర్ మూడు వికెట్లు తనఖాతాలో వేసుకుంటే రబాడ, రషీద్‌ఖాన్‌లు తలో వికెట్‌తీసారు. తదుపరి బ్యాటింగ్‌కువచ్చిన గుజరాత్ నిర్ణీత ఓవర్లలో 232పరుగులకే పరిమితం అయింది.జట్టులో సాయిసుదర్శన్ 41 బంతుల్లో ఐదుఫోర్లు ఆరుసిక్స్‌లతో 74 పరుగులుచేసాడు. శుభ్‌మన్‌గిల్ 14 బంతుల్లో 2 ఫోర్లు, మూడు సిక్స్‌లతో 33 పరుగులుచేసాడు. జోస్ బట్లర్ 33 బంతుల్లో నాలుగుఫోర్లు రెండు సిక్స్‌లతో 54 పరుగులుచేస్తే రూథర్‌ఫోర్డ్ 27 బంతుల్లో నాలుగు ఫోర్లుమూడు సిక్స్‌లతో 46 పరుగులుచేసి దూకుడుగా ఆడినప్పటికీ భారీ లక్ష్యం కావడంతో పోరాడి ఓటమి పాలయిందనే చెప్పాలి. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్‌సింగ్‌రెండు, మాక్‌సవెల్, యాన్సెన్‌లు ఒక్కో వికెట్‌తీసారు.

# మరో భారీ ఎన్‌కౌంటర్

>> మృతిచెందారని పదుల సంఖ్యలో లొంగుబాట్లు జరిగాయని తెలిపారు.నక్సల్స్ వ్యతిరేఖ కార్యకలాపాలలో ప్రభుత్వం పోలీస్ శాఖ ఆదేశాల మేరకు బస్తర్ ప్రాంతంలో డిఆర్జీ ఎస్టీఎఫ్ బస్తర్ ఫైటర్స్ కోబ్రా సిఆర్పీఎఫ్ బిఎస్ ఎఫ్ ఐటిబిటి సిఎఎఫ్ బలగాలు మోహరించడం జరిగిందని ఈ ప్రాంతంలో శాంతియుత వాతావ రణాన్ని కల్పించేందుకు అవి కృషిచేస్తున్నాయని ఐజీ సుందర్‌రాజ్ మరోమారు స్పష్టంచేసారు. **ముగిసిన "సారయ్య" ఉద్యమ ప్రస్థానం..** దంతెవాడ బీజాపూర్ జిల్లాల సరిహద్దు గీదం పోలీస్ స్టేషన్ పరిధిలోని గిర్సాపర నెల్గోడ బొడ్గా ఇకెలి అటవి ప్రాంతంలో మంగళవారం జరిగిన ఎన్ కౌం టర్‌లో ముగ్గురు మావో యిస్టులు మృతిచెం దారు.మృతుల్లో మావోయిస్టు అగ్రనేత వరంగల్ వాసి అంకేశ్వరపు సారయ్య ఆలియాస్ సుధీర్ సుధాకర్ ( మురళీ ) ఉన్నాడు.వరంగల్ లోని మడిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని తారలపల్లి గ్రామానికి చెందిన ఆకేశ్వరపు వెంకటయ్యకు రవి సారయ్య ఇద్దరు కొడుకులు కాగా సారయ్య ముప్పై ఏళ్ల క్రితం ఆ ప్రాంతంలో రజాకార్లు భూస్వాములు పెద్దదార్లపై పోరాడుతున్న నక్సల్స్‌పట్ల ఆకర్షితుడై ఉద్యమబాట పట్టాడు. మావోయిస్టు ఉద్యమంలో అంచెలంచెలుగా ఎదిగిన ఆయన ప్రస్తుతం దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడుగా పనిచేస్తున్నాడు.ఇతని తలపై ఇరవై ఐదులక్షల రివార్డు ఉంది.తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్లో మృతిచెందటంతో గ్రామంలో కుటుంబ సభ్యుల్లో విషాదఛాయలు అలుము కున్నాయి.



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

26-3-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 53 పేజీలు: 10+4 వెల: 6.50


యేటేటా పెరుగుతున్న తిరుమలేశుని హుండీ ఆదాయం 2లో

వల్లభనేని వంశీ రిమాండ్ పొడిగింపు

# విధ్వంసం నుంచి వికాసానికి

### మాట ఇచ్చినట్లుగా మంచి పాలన అందిస్తున్నాం

### 15శాతం వృద్ధితోనే స్వర్ణాంధ్ర 2047 సాధ్యం

### అధికారులు బాధ్యతతో వ్యవహరించాలి

### ఏప్రిల్ మొదటివారంలో మెగా డిఎస్సీ నోటిఫికేషన్

### కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు



మంగళవారం జిల్లా కలెక్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిన పెట్టి, పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చినట్టుగానే దానిని నిలబెట్టుకునేందుకు ఈ 9 నెలల పాలనలో కృషి చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లూ తమ విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లిందని, జరిగిన నష్టాన్ని రాష్ట్రం అధిగమించి అభివృద్ధి చెందేలా, ప్రజలకు సంక్షేమం అందించేలా చిత్తశుద్ధితో పని చేయాలని ముఖ్యమంత్రి జిల్లాల కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలో మంగళవారం జరిగిన మొదటిరోజు కలెక్టర్ల సమావేశంలో మాట్లాడిన ముఖ్యమంత్రి రానున్న రోజుల్లో ప్రజల కోసం, జిల్లా కోసం ఏం చేయాలనే దానిపై యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రజలపై మీ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, మీ పనితీరుతో వచ్చే ఫలితాలు వారిపై శాశ్వతంగా చూపిస్తాయని కలెక్టర్లను ఉద్దేశించి అన్నారు. 26 జిల్లాల కలెక్టర్ల పనితీరును నిరంతరం సమీక్షిస్తున్నామని చెప్పారు.సంపద సృష్టి చేస్తేనే సంక్షేమానికి ఖర్చు పెట్టగలం. స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపొందించుకుని 10 సూత్రాల ఆధారంగా పనిచేయాలి. రాష్ట్రం జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ఈ ప్రణాళికలు చేరాల్సిందే. దీనికి సంబంధించిన టీమ్ లను కూడా నిర్దేశించాం. జీఎస్డీపీ, జీవీఏలతో పాటు తలసరి ఆదాయాన్ని కూడా గణనీయంగా పెంచాలి. వచ్చే ఏడాదికి 15 శాతం ప్లస్ జీఎస్డీపీ సాధించేలా కలెక్టర్లు కృషి చేయాలి. వ్యవసాయం, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలిఖి అని చంద్రబాబు సూచించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద స్టీల్ ప్లాంట్ నిర్మాణంలోనూ ఈ తరహా మోడల్స్‌ను చేపట్టాలి. జాతీయ రహదారుల నిర్మాణం ఆటోపైలట్ విధానంలో జరగాల్సిందే. రైల్వే ప్రాజెక్టులు కూడా రూ.75,000ల కోట్లతో జరగబోతున్నాయి. అవి అభివృద్ధి చెందితే రాష్ట్రానికే ఉపయోగపడతాయని కలెక్టర్లు ఆలోచించాలి. గుంతలు లేని రహదారులు, సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులపైనా దృష్టి పెట్టాలి. డెమాక్రటైజేషన్ ఆఫ్ పవర్ జనరేషన్ అనేది కొత్త విధానం. 20 లక్షల కుటుంబాలకు సోలార్ రూఫ్ టాప్ అమర్చడం లక్ష్యంగా ముందుకెళ్దాం. పాఠశాలలు కూడా అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దాలి. ప్రీమాన్ సూన్, పోస్ట్ మాన్ సూన్ సమయాల్లో భూగర్భజలాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రిచంద్రబాబు అన్నారు. రెండున్నర దశాబ్దాల కింద మొదలు పెట్టిన అరకుకాఫీ ఇప్పుడు ప్రముఖ >>2

### ఉగాదికి మూడో విడత

# నామినేటెడ్ పదవులు

### టిడిపి అధిష్ఠానం కసరత్తు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఉగాది నాటికి కూటమి ప్రభుత్వం మూడో విడుత నామినేటెడ్ పదవులు ప్రకటించనుంది.ఆ దిశలో నామినేటెడ్ పదవుల భర్తీ కోసం టీడీపీ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఈ నెల 30న ఉగాది పర్వదినాన మూడో విడత జాబితా విడుదల చేయాలని కృతనిశ్చయంతో ఉంది. అయితే ఈ సారికి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ)ల భర్తీకే పరిమితం కావాలని భావిస్తుండడంతో కీలకమైన కార్పొరేషన్లను ఆశిస్తున్న ఆశావహులకు నిరాశేనని చెప్పవచ్చు. అయితే మహానాడుకల్లా అన్ని నామినేటెడ్ పదవులూ భర్తీ చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించిన దరిమిలా రెండు నెలల్లోనే వారి ఆశలు నెరవేరే అవకాశాలు ఉన్నాయని టీడీపీ వర్గాలు అంటున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చాక గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. 20 కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు మొత్తం 99మందితో తొలి జాబితాను అప్పట్లో విడుదల చేశారు. రెండో విడత భర్తీ ప్రక్రియ నవంబరులో జరిగింది. 59 మందితో రెండో జాబితా విడుదలైంది. తొలి, రెండో విడతల్లో సుమారు 150 మంది నేతలకు న్యాయం చేశారు. మూడో విడత నామినేటెడ్ పోస్టుల భర్తీపై నాలుగు నెలలుగా కసరత్తు జరుగుతున్నా సామాజిక సమీకరణలు, కూటమి పార్టీల డిమాండ్ల నేపథ్యంలో ఓ కొలిక్కి రావడం లేదు. ఎట్టకేలకు ఏఎంసీ చైర్మన్లతో మూడో విడత జాబితాకు తుదిరూపు ఇస్తున్నారు. రాష్ట్రంలో 218 మార్కెట్ కమిటీలు ఉండగా ఈ విడతలో 50 నుంచి 60 స్థానాలే భర్తీ చేయనున్నారు. మిగిలి నవాటిని మే నెలలో భర్తీ చేయాలను కుంటున్నారు. నామినేటెడ్ పోస్టుల భర్తీకి ఒక్క టీడీపీ నుంచే 60వేల పైచిలుకు దరఖాస్తులు అందాయి. పార్టీలో ఏ స్థాయిలో ఉన్నవారైనా కుటుంబ సాధికార సారథి (కేఎస్ఎస్) >>2



మంగళవారం మంత్రి నారా లోకేష్ సమక్షంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, సిస్కో ప్రతినిధులు ఎంఒయు చేసుకున్న దృశ్యం

### నైపుణ్యాభివృద్ధి కోసం

# సిస్కోతో ఒప్పందం

### మంత్రి లోకేష్ సమక్షంలో సిస్కో, ఎస్ఎస్‌డిసి ఎంఒయు

### 50వేల మంది యువతకు డిజిటల్, ఐటి నైపుణ్యాభివృద్ధి శిక్షణ

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య (డిగ్రీ, ఇంజనీరింగ్), వృత్తివిద్య అభ్యసిస్తున్న విద్యార్థుల్లో ఐటి, అడ్వాన్స్డ్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రఖ్యాత ఐటి సంస్థ సిస్కో, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నడుమ ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షాన ఉండవల్లి నివాసంలో ఇరుపక్షాల ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సిస్కో విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను విస్తరించడానికి నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, తి। వంటి రంగాలలో అత్యాధునిక కంటెంట్‌ను అందిస్తుంది. అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించనుంది. ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. ఏ కోర్సుల్లో శిక్షణ అందించాలో ఉన్నత విద్యాశాఖ నుంచి ప్రాధాన్యతల ఆధారంగా కోర్సుల జాబితాను ఖరారు చేస్తారు. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించే విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్యను ప్రోత్సహించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. ఈ ఒప్పందం ద్వారా 50వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధికి సిస్కో శిక్షణ అందించనుంది. నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడం, ఉపాధిని పెంపొందించడమే ఈ సహకారం లక్ష్యం. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్య సామర్థ్యాన్ని పెంపొందించేలా సిస్కో వర్చువల్ విధానంలో నెట్‌అకాడ్ పోర్టల్ ద్వారా స్వీయఅభ్యసన, బోధకుల నేతృత్వంలో ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్ ప్రాక్టికల్ ఎక్స్ పీరియన్స్ కోర్సుల్లో శిక్షణ ఇస్తుంది. విద్యార్థులకు ఆయాసంస్థల డిమాండ్ ఆధారిత కోర్సుల్లో శిక్షణ కార్యక్రమాలను డిజైన్ >>2

# వచ్చే నెల 'మన మిత్ర'

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగం, వాడకంపైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం కోసం ఏప్రిల్ నెలలో ప్రతి ఇంటికీ మనమిత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఐటీ మరియు రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని తెలిపారు. ప్రభుత్వ సిబ్బంది, అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరికి మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ గురించి అవగాహన కల్పిస్తారని, అలాగే ఆ ఇంట్లో ఉన్నవారందరి స్మార్ట్ ఫోన్లలో వాట్సాప్ గవర్నెన్స్ నంబరు 9552300009 సేవ్‌చేసి, దాని ద్వారా ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్న సేవలు ఎలా పొందాలి అనే దానిపైన అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ అమలు గురించి వివరించారు. పౌరులెవ్వరూ కూడా ప్రభుత్వ సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కేవలం తమ స్మార్ట్ ఫోనులో ఉన్న వాట్సాప్ ద్వారానే సులభంగా పొందే అవకాశం కల్పించాలనే సదాశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్‌ను అమల్లోకి తెచ్చిందన్నారు. దీని ద్వారా ప్రస్తుతం ప్రభుత్వం 210 సేవలు కల్పిస్తున్నామని, మరో వారంలో రోజుల్లో ఈ సంఖ్య 250కి పెంచుతున్నామనమని, పక్షం రోజుల్లో 350 సేవలు అందించనున్నామన్నారు. రాబోయే రోజుల్లో దాదాపు 1000 రకాల సేవలను పౌరులకు అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. పౌరులకు కావాల్సిన ధృవపత్రాలు కూడా వాట్సాప్ ద్వారా అందించనున్నామన్నారు. ఆధార్ అనుసంధానం, డిజీలాకర్ల ద్వారా తమ ధృవపత్రాలను ఏ కార్యాలయానికి వెళ్లకుండా కేవలం తమ ఫోనులో ఉన్న వాట్సాప్ గవర్నెన్స మనమిత్ర ద్వారా ఇట్టే క్షణాల్లో పొందే సదుపాయం దీనిద్వారా కల్పిస్తున్నామన్నారు. డిజిటల్ సర్టిఫికెట్ చట్టబద్ధమేనని అన్నారు. అధికారులు కూడా పౌరులు డిజిటల్ సర్టిఫికెట్లను చూపిస్తే మళ్లీ ఫిజికల్ సర్టిఫికెట్లు సమర్పించాలనే ఒత్తిడి చేసే పరిస్థితి ఉండదన్నారు. పౌరుడు సమర్పించిన డిజిటల్ సర్టిఫికెట్ అసలైనదా కాదా అనేది క్యూఆర్ కోడ్ ద్వారా తనిఖీ చేస్తే ఇట్టే తెలిసిపోతుందన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా డిజిటల్ సర్టిఫికెట్ పౌరులు పొందుపరిస్తే మళ్లీ అధికారులు ఫిజికల్ సర్టిఫికెట్ సమర్పించమని ఒత్తిడి చేయరాదని కోరారు. 9552300009కి ప్రచారం కల్పించండిమనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నంబరు 9552300009కు జిల్లాల్లో, క్షేత్రస్థాయిలో విస్తృతస్థాయిలో ప్రచారం కల్పించాలని భాస్కర్ కాటంనేని జిల్లా కలెక్టర్లను కోరారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కూడా దీనిపైన అవగాహన కల్పించాలన్నారు. ఎలా వాడాలి, ఎలా ఉపయోగించుకోవాలి అనే దానిపైన అవగాహన కల్పించాలన్నారు. జిల్లాల్లో దీనిపైన ఒక నిరంతర శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించాలని కోరారు. ఇదే సందర్భంలో ప్రభుత్వ శాఖలు కూడా తాము వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందించే సేవల్లో ఖచ్చితత్వం పాటించాల న్నారు. వర్క్ ఫ్రం హోం సర్వేకార్యక్రమం కూడా దాదాపుగా పూర్తి అయిందన్నారు. ఈసర్వేలో ఏఏ విద్యార్హతలు ఉన్నాయనేది వర్గీకరించి దాని ప్రకారం వారికున్న నైపుణ్యాల స్థాయి ఆధారంగా వారికి శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహి తతతతస్తామని తెలిపారు. జిల్లాల్లో నిర్మిస్తున్న ఆర్టీజీ భవనాల పరిరక్షణకు కూడా కలెక్టర్లు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.


> వాట్సప్ గవర్నెన్స్ వాడకంపై అవగాహన కార్యక్రమం
>
> ప్రస్తుతం 210 సేవలకు వర్తింపు
>
> మరో 15 రోజుల్లో 350 సేవలు
>
> డిజిటల్ సర్టిఫికెట్లు కూడా ఇస్తాం: సిఎం చంద్రబాబు

### దండకారణ్యంలో

# మరో భారీ ఎన్‌కౌంటర్

### ముగ్గురు మావోయిస్టులు హతం

### మృతుల్లో స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు సారయ్య వరంగల్ వాసి






మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకొన్న పోలీసులు

**చర్ల, మార్చి 25,ప్రభాతవార్త:** దండకారణ్యంలో మారోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది.వరుస ఎన్ కౌంటర్లతో అటవి ప్రాంతంలో నెత్తుటి ఏరులై పారుతుంది.కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా విధించిన డెడ్ లైన్ కల్లా మావోల ఏరివేత ఇక షూరా?అనిపిస్తుంది.తాజా సంఘటనలు బట్టి చూస్తే ఒక వైపు ఎన్ కౌంటర్లు మరోవైపు లొంగుబాట్లు భారీగా పట్టుబడుతున్న ఆయుధాలతో మావోయిస్టుల మనుగడ ప్రశ్నార్థంగా మారింది. చత్తీస్‌గఢ్ లోని దంతెవాడ బీజాపూర్ జిల్లా సరిహద్దులో ని గీధం పోలీస్ స్టేషన్ పరిధిలోని గిర్సాపర నెల్గోడ బొడ్గా ఇకేలి గ్రామాల సరిహద్దు ప్రాంతాలలో నక్సల్స్ ఉనికిని కనిపెట్టిన నిఘా వర్గాల సూచనలతో దంతెవాడ డిఆర్జీ బస్తర్ ఫైటర్స్ నక్సల్స్ కోసం సెర్చ్ ఆపరేషన్ చేపట్టంది. ఈక్రమంలో మంగళవారం ఉదయం మావోల స్థావ రాన్ని గుర్తించి కాల్పులు జరిపారు.ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు.మృతుల్లో మావోయిస్టు అగ్రనేత దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు సారయ్య ఆలియాస్ సుధీర్ సుధాకర్ (మురళీ) ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.ఇతని తలపై చత్తీస్‌ఘడ్‌లో 25 లక్షల రివార్డు ఉంది. ఏకే 47ఆయుధం కలిగిఉన్నాడు ఇతని స్వస్థలం తెలంగాణా రాష్ట్రం వరంగల్ వాసిగా గుర్తించారు. మరో ఇద్దరు ఎస్ ఎస్ జడ్ సిఎం కమిటీ సభ్యులు మన్ను బర్సా పండరు అటరా ఇరువురిపై 4 లక్షల రివార్డు కలిగి ఉన్నారని బస్తర్ రేంజి ఐజీ పి.సుందర్ రాజ్ దంతెవాడ డిఐజీ కమలోచన్ కశ్యప్ తెలిపారు.ఈ ఎన్ కౌంటర్ అనంతరం వారు మాట్లాడుతూ మావోయిస్టుల పై నిషేధం కొనసాగుతుందని మావోయిస్టు కార్యకలపాలను అణిచివేసేందుకు భద్రతా బలగాలు చురుగ్గా పనిచేసిస్తున్నాయి. 83రోజుల వ్యవధిలో జరిగిన వివిధ ఎన్ కౌంటర్లలో ఇప్పటివరకు 100 మంది మావోయిస్టులు >>2

### పేదలకు న్యాయమే

# ప్రభుత్వ లక్ష్యం

### ఫ్రీహోల్డ్ భూములపై ప్రత్యేక డ్రైవ్: జిల్లాల్లో ప్రత్యేకంగా రియల్ ఎస్టేట్ కమిటీల ఏర్పాటు : మంత్రి సత్యప్రసాద్



**విజయవాడ, మార్చి25, ప్రభాతవార్తప్రతి నిధి:** రాష్ట్రంలో ప్రైవేటు భూమి లేవీ కూడా 22ఏలో ఉండకూడదనేదే ప్రభుత్వ ఆశయమని, ఆ దిశగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రజలకు భూమి అనేది సెంటిమెంటుతో కూడుకున్న వ్యవ హారమని, పేదలకైతే అది ఒక భరోసా, క్షేత్రస్థాయిలో ప్రజలు తమ భూములకు సంబంధించి వివాదాలు లేకుండా హాయిగా ఉండాలని చూడటమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల భూ వివాదాల పరిష్కారానికి జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. సచివాలయంలో మంగళవారం ప్రారంభమైన 3వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు మేలు చేయాలనే ఒక ధృడసంకల్పంతో పనిచేస్తున్నారని, జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ప్రజలు, ప్రభుత్వానికి మధ్య అను సంధాన కర్తలుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది నెలల్లో మూడుసార్లు కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రభుత్వం ఏర్పడిన ఈ తొమ్మిది నెలల కాలంలో రెవెన్యూ శాఖలో పలు సంస్కరణలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయడంతో పాటు, ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక చట్టాన్ని, ఆర్ ఓ ఆర్ చట్టాలను తీసుకొచ్చామని తెలిపారు. ఆర్ ఓ ఆర్ చట్టాన్ని సవరించి అప్పీల్ అధికారాన్ని డీ ఆర్వో ల నుండి ఆర్డీవోలకు మార్చాం. దీంతో భూ యజమానులకు త్వరగా వారి అప్పీళ్లు పరిష్కారామవుతాయని తెలిపారు. ప్రైవేటు భూములు ఎట్టిపరిస్థితిలోనూ 22ఏ వివాదాల్లో ఉండకూడదన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. చాలా మందికి తమ భూమి ఎందుకు 22ఏ వివాదంలో ఉందో కూడా తెలీదన్నారు. జిల్లా కలెక్టర్లు కూడా జిల్లాల్లో భూ వివాదాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రెవెన్యూ శాఖలో భూ వివాదాలకు సంబంధించి ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, అర్జీలను అన్నిటిని పరిష్కరిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రూ.700 కోట్లు దుర్వినియోగం చేసి సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకుంటే ఇప్పుడు వాటిని తొలగిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎంతోమంది ముందుకు వస్తున్నారని, అయితే క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఫ్రీ హోల్డ్ భూములు ఎలాంటి వివాదాలు లేకుండా చూసుకోవాలన్నారు. వివాదాలుంటే పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపించే ప్రమాదముంటుందన్నారు. దీనికోసం జిల్లాల్లో ప్రత్యేకించి ఒక రియల్ ఎస్టేట్ కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా, రెవెన్యూ, మున్సిపాల్టీ, పంచాయతీ, పట్టణాభివృద్ధి సంస్థలు, బ్యాంకర్లు అందరూ ఈ కమిటీలో సభ్యులుగా ఉండేలా చూడాలన్నారు. ఈ కమిటీ ప్రతి నెల లేదా రెండు నెలలకు ఒకసారి సమావేశమై ఆయా జిల్లాల్లో ప్రభుత్వ భూములకు సంబంధించి ఉన్న వివాదాలు పరిష్కరించాలని కోరారు.

# త్వరలోనే ఓపెన్, తెలుగు వర్సిటీలు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు ఓపెన్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వీటి ఏర్పాటుపై త్వరలోనే ఉన్నత స్థాయి సమావేశ నిర్వహించి తగిన నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధుమూర్తి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఓఎస్డి డాక్టర్ వెలగా జోషితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు ఉన్నత విద్యా మండలి చైర్మన్ గా అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి ముఖ్యమంత్రికి ప్రొఫెసర్ మధుమూర్తి ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు ఓపెన్ యూనివర్సిటీలలో పనిచేసే సిబ్బంది జీతాల సమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. యూనివర్సిటీలలో విద్యా ప్రమాణాలు మెరుగు పరచడం, యువతకు ఉపాధి కల్పించే కొత్త కోర్సులను ప్రవేశ పెట్టడం వైపు దృష్టి సారించాలని ఉన్నత విద్యా మండల చైర్మన్‌కు ముఖ్యమంత్రి సూచించారు. ఆంధ్రప్రదేశ్లో ఉన్న పారిశ్రామికవేత్తలతో కలిసి విద్యారంగాన్ని ఉపాధి అవకాశాల దిశగా ఎలా తీర్చిదిద్దాలో తగిన సూచనలు, సలహాల కోసం విస్తృత స్థాయి సమావేశాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. దీనికి తగిన విధంగా సిలబస్ను రూపొందించి నిరుద్యోగ సమస్యను నివారించడానికి తగిన కార్యాచరణ రూపొందించాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధుమూర్తికి ముఖ్యమంత్రి ఆదేశించారు.

జీవితం ఒక పాఠశాల వంటిది. ఇక్కడ ప్రతి బాధ, ప్రతి ప్రమాదం విదారకత మనకు అమూల్యమైన పాఠాన్ని నేర్పుతుంది.

-స్వామి వివేకానంద

# మాటల్లోనే మహిళా భద్రత!

ఎన్ని చట్టాల చేసినా, కఠిన చర్యలు తప్పవని ఎన్నిసార్లు ఎందరు నేతలు హెచ్చరించినా మహిళలపై దాడులు, అత్యాచారాలు, వేధింపులు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వికృతరూపం దాలుస్తున్నాయి. చట్టాలన్నా, అధికారులన్నా పాలకులన్నా ఏమాత్రం భయభక్తులు లేకుండాపోతున్నాయి. సాంకేతికంగా అభివృద్ధిచెంది విజ్ఞానం ఆర్జించే కొద్దీ ఏది మంచో ఏది చెడో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. మనుషుల ప్రవర్తనలో మార్పురావాలి. సభ్యతాసంస్కారాలు పెంపొందాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా పయనిస్తున్నామనిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో ఎమ్ ఎమ్‌టిఎస్ రైలులో ఒక యువతిపై అత్యాచారానికి యత్నించిన సంఘటన దిగ్భ్రాంతి కలిగిస్తున్నది. ఆగంతకుడి బారి నుంచి తప్పించుకునే ప్రయత్నంలో వేగంగా వెళుతున్న రైలు నుంచి బాధితురాలు కిందికి దూకడంతో తీవ్రంగా గాయపడింది. రక్తసిక్తమైన ఆ అమాయకురాలిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చావుబతుకుల మధ్య మృత్యువుతో పోరాడుతున్నది. ఇరవైమూడేళ్ల ఆ యువతి ఒక ఉమెన్స్ హాస్టల్‌లో ఉంటూ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నది. మొన్న శనివారం మధ్యాహ్నం మూడుగంటల సమయంలోనే సికింద్రాబాద్‌కు వచ్చి తన మొబైల్ ఫోన్‌ను రిపేర్ చేయించుకొని తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో తెల్లాపూర్ మేడ్చేల్ ఎమ్ఎమ్‌టిఎస్ రైలు ఎక్కింది. ఆమె ఎక్కిన లేడీస్ కోచ్‌లో ఉన్న మహిళలు రాత్రి ఎనిమిది గంటల సమయంలో అల్వాల్ స్టేషన్‌లో దిగిపోవడంతో ఆ బోగిలో బాధితురాలు ఒక్కరే మిగిలిపోయింది. అది గమనించినఆగంతకుడు బోగిలోకి ప్రవేశించి బాధితురాలిపై అఘాయిత్యం చేయబోయాడు. తన శక్తిమేరకు అడ్డుకొని భయాందోళనకు గురై పరిస్థితి చేయిదాటుతుందని గ్రహించిన ఆ యువతి కొంపల్లి రైల్వేబ్రిడ్జి సమీపంలో నడుస్తున్న రైలు నుంచి కిందికి దూకింది. తీవ్ర గాయాలపాలై ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆ యువతిని గుర్తించిన స్థానికులు అంబులెన్సులో ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఇటీవల కాలంలో మహిళలపై అఘాయిత్యాలు అంతకంతకు పెరుగుతున్నాయి. మరోపక్క మహిళల రక్షణ కోసం చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. అందుకు అనుగుణంగా కేసులు నమోదు చేసి నేరస్తులను జైళ్లకు పంపుతున్నారు. అయినా ఇవేమీ ఆగడం లేదు. వాస్తవంగా ఢిల్లీలో నిర్భయపై ప్రైవేట్ బస్సులో జరిగిన అత్యాచార సంఘటన ఒక్క భారత్‌లోనే కాదు అప్పట్లో యావత్ ప్రపంచాన్ని కుదిపేసింది. స్వచ్ఛందంగా పార్టీలకు అతీతంగా యువత ముందుకు వచ్చి ఆందోళనలు, నిరసనల కార్యక్రమాలు చేపట్టడంతో దిగి వచ్చిన ప్రభుత్వం చర్యలకు శ్రీకారం చుట్టింది. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతంకాకుండా పటిష్టమైన చట్టాన్ని రూపొందించారు. ఆ చట్టానికి 'నిర్భయ' చట్టంగా నామకరణం చేశారు. నేరం రుజువు అయితే జీవితకాలంపాటు నేర తీవ్రతను బట్టి మరణశిక్ష విధించే విధంగా చట్టానికి పదునుపెట్టారు. ఈ చట్టాన్ని అమలు చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. దీంతో కొంతమేరకు మహిళలపై నేరాలు తగ్గుతాయని ఆశించారు. కానీ ఆ తర్వాత కూడా ఏ మాత్రం తగ్గలేదు కదా అంతకంతకు పెరిగిపోతున్నాయి. మాతృమూర్తిగా అర్ధాంగిగా, సోదరిగా, కన్నకూతురిగా, సమున్నత గౌరవ మర్యాద, మన్ననలు అందుకోవలసిన మహిళలపై హింస పెరిగిపోవడం దురదృష్టకరం. బాలికలపై లైంగిక హింస, వేధింపులు, అత్యాచారాలు, సైబర్ నేరాలు లాంటి దాష్టీకాలు ఎన్నో జరుగుతున్నాయి. ఆ వేధింపులను భరించలేక, మరో దారిలేక దేశవ్యాప్తంగా యేటా వేలాదిమంది బాలికలు, మహిళలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇంకొకపక్క ఎన్నోనేరాలు వెలుగు చూడడానికి కూడా నోచుకోవడం లేదు. అందుకు రకరకాల కారణాలున్నాయి. పోలీసు స్టేషన్‌లో నమోదవుతున్న కేసుల్లో కూడా అధికశాతం న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. మరికొన్ని ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఇక యావత్ దేశాన్ని నిర్ఘాంతపరిచిన కోల్‌కతా వైద్యవిద్యార్థిని హత్యాచార సంఘటన. ఆనాడు ఉలిక్కి పరిచింది. ఆందోళనలు కూడా జరిగాయి. చివరకు న్యాయస్థానం ఆదేశం మేరకు సిబిఐ కూడా విచారణ చేపట్టింది. ఇక ప్రేమించడం లేదని కోపంతో యువతులను దారుణంగా హత్యచేస్తున్న సంఘటనలు ఇటీవల పెరిగిపోతున్నాయి. మొన్న ఆంధ్రప్రదేశ్‌లో తల్లీకూతురు ఇద్దరిని ఒక కామాంధుడు పొట్టన పెట్టుకున్నాడు. చాలా సంఘటనల్లో నేరస్తులు అంతోఇంతో చదువుకున్నవారే. విద్యావంతులే ఈ దారుణాలకు పాల్పడుతున్నారు. జరుగుతున్న సంఘటనలు సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి. సంఘటనలు జరిగినప్పుడల్లా ఖండించడం పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని పాలకులు చెప్తూనే ఉన్నారు. ఈ విషసంస్కృతి పెరిగిపోతుందనేందుకు జరుగుతున్న సంఘటనలు అద్దంపడుతున్నాయి. మరొకపక్క మహిళలపై హింసకు చరమగీతం పాడాలన్న ఉద్దేశంతో ఎంతో కృషి జరుగుతున్నది. మన దేశంలోనే కాదు ఇతర దేశాలు కూడా చట్టాలు చేస్తున్నాయి. ఏదిఏమైనా మాటల్లోనే కాక మహిళా రక్షణ చేతల్లో చూపాలి. అవసరమైతే చట్టాలకు మరింత పదును పెట్టాలి. అప్పుడే నేరస్తుల్లో చట్టమన్నా, పోలీసులన్నా భయభక్తులు ఏర్పడతాయి.

మీ ఆలోచనలు సదాచారమార్గం నుంచి మిమ్మల్ని దూరం చేసే సంకేతాలను ఇస్తున్నాయంటే దురదృష్టం మీకై కాచుకు కూర్చుంది అని భావించండి.



తిరుక్కురళ్

ఈ ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదు. అయితే అందుకు అవలంబించే విధానం లోపభూయిష్టంగా ఉండరాదు.



ఎల్లెన్ గ్లాస్గో

## ప్రజావాక్కు



### సెలవు దినంగా ప్రకటించాలి

మహాత్మాజ్యోతిరావు పూలేసాంఘిక దురాచారాలైన బాల్య వివాహాలు, అంటరానితనం, వివక్షలపైఅలుపెరగని పోరాటం చేశారు. సత్యశోధక సమాజాన్ని స్థాపించి ఎందరికో విద్యను అందించడంతోపాటు, సమాజాన్ని అభ్యుదయ మార్గంలో నడిపారు. రచయితగా, సంస్కరణోద్యమశీలిగా చరిత్రలో నిలిచారు. బడుగు, బలహీన, అణగారిన వర్గాల కోసం తనజీవితాన్ని పణంగాపెట్టిన మహాత్మ జ్యోతిరావు పూలేకు భారతరత్న ప్రకటించాలి. తన ఇంటిలోనే తొలి మహిళా ఉపాధ్యాయుని తయారు చేసిఎందరికో ఆదర్శంగా నిలిచారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఏప్రిల్11న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారిక పండుగ దినంగా, సెలవుదినంగా ప్రకటించాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

### ఒత్తిడిలేనిదెవరికి?

విద్యార్థులు పరీక్షల సమయంలో ఎదురయ్యే ఒత్తిడిని ఎలా జయించాలో ఈమధ్య ప్రముఖులు చర్చా కార్యక్రమాలు ఏర్పాటుచేస్తూ పరిష్కార మార్గాలు తెలియచేస్తున్నారు. అయితే ఈ ఒత్తిడిని ఒక్కవిద్యార్థులే కాదు. ఉద్యోగులు, నిరుద్యోగులు, వ్యాపారస్తులు, మహిళలు, యువతులు, బాలికలు, రాజకీయ నాయకులు ఇంకా ఇలా ఎందరో ప్రతినిత్యంఒత్తిడితో సమతమతవుతున్నారు. కొందరు ఒత్తిడినితట్టుకుని ఎలాగోలా బతికేస్తున్నారు. చాలా మంది మద్యం, మాదకద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారు. అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. అయితే ఒత్తిడిని జయించడానికి ఎన్నోమార్గాలు ఉన్నాయి.

-మిథునం, హైదరాబాద్

### గురుకుల జూనియర్ కళాశాలలు

గురుకులాలలో హైస్కూల్, జూనియర్ కళాశాలలు కలిసి ఉండడం వలన పరిపాలన విధానంలో ప్రిన్సిపాల్‌లకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. క్రమశిక్షణ లోపిస్తుంది. పర్యవేక్షణసరిగ్గా ఉండడంలేదు. కొన్ని ప్రాంతాలలో ట్రైబల్ వెల్ఫేర్ విద్యాసంస్థలలో హై స్కూల్, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఒకే చోట ఉంటున్నాయి. వేరువేరుగా ప్రిన్సిపాల్‌లను విడివిడిగా నియమించాలి. విద్యార్థులపై ప్రత్యేకమైన శ్రద్ధ కనబరచవచ్చు. వచ్చే విద్యా సంవత్సరంనుండి ఈ విధానాన్ని ప్రారంభించాలి.

- రాపాక రవీందర్, జనగాం

### సభ్యుల పెంపుదల తేలికకాదు

పార్లమెంటు సభ్యుల పెంపుదల అంత తేలిక కాదు. జనాభా ప్రాతిపదిక ఒక పాయింట్ అయితే, జనాభా పెరుగుదల సేకరణ తరువాతే డీలిమిటేషన్ ప్రక్రియ మొదలు కావాలి. తరువాత పార్లమెంటులో అన్నిపార్టీల వారితో విస్తృతంగా చర్చ జరగాలి. అన్ని రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సమ్మతి పొందాలి. చివరకు చట్టం చేయాలి. ఈ ప్రోసెస్ చాలా శ్రమతో, కాలయాపనతో కూడినది. కేంద్రం ఈ పెంపుదల ఆలోచనను బయట పెట్టగానే తొందరపడి తమిళనాడు ముఖ్యమంత్రి హడావిడిగా బి.జె.పియేతర రాష్ట్ర ముఖ్యమంత్రులందరితో సమావేశం నిర్వహించారు. పాల్గొన్న సభ్యులందరూ కేంద్ర ప్రభుత్వం మీద విరుచుకుపడ్డారు. అందరూ ఘాటు ఘాటుగా మాట్లాడేశారు. ఆలు లేదు చూలులేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్టుంది ఈ అనవసరపు తొందరపాటు చర్య. అయితే ఒక్క ముఖ్య విషయం ఇక్కడ గుర్తించాలి. కేంద్రంలో ఎన్.డి.ఎ. ప్రభుత్వానికి కావలసినంత మోజారిటీఉందికదాని రాష్ట్రాల అభిప్రాయాలను విస్మరిస్తే పరిస్థితులు విషమంగా పరిణమిస్తాయి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### మత రాజకీయాలు

తమ వద్దకు వచ్చే రోగులని ఆరోగ్యవంతులని చేసి పంపాలని వైద్యులు అనుకుంటారు. అలానే విద్యను బోధించే గురువులు, బట్టలుకుట్టే దర్జీలుతమ వృత్తిధర్మాలనునెరవేర్చాలని చూస్తారు. అవసరార్థం తమ వద్దకు వచ్చిన వారి కులం, మతం తెలుసుకునే ప్రయత్నంచేయరు. ఎవరికైనా తమసేవలను అందించడానికి సిద్ధం అంటారు. కళాకారులకి కూడా కులమతాల పట్టింపులుండవు. తామున్న రంగాలకు న్యాయం చేయాలని చూస్తారు. మనదేశంలో స్థిరపడి కులమతాలకు అతీతంగా ప్రజలకు సేవ చేసిన విదేశీయులు ఎందరో ఉన్నారు. అయితే ఈ మధ్య కొందరు కుల మతాలను తరచు ప్రస్తావిస్తున్నారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### రిజర్వేషన్ గడువు పెంచాలి

రైల్వే రిజర్వేషన్ ఇంతకుముందు మూడు నెలల ముందు చేసుకునే సౌకర్యంఉండేది. కానిఇప్పుడు రెండునెలలకు కుదించారు. జనప్రయాణరద్దీదృష్ట్యా మళ్లీ90రోజులు పెడితే బాగుంటుంది. మామూలు ప్రయాణాలు కాకుండా తిరుమల సేవా, దర్శన టిక్కెట్లు, రైలు టిక్కెట్ల సమన్వయం కాకుండా ఉంది. దీనివలన90రోజుల ముందే రిజర్వేషన్ సౌకర్యంగా ఉంటుంది.

-తిరుమల దేవి, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# మావోయిస్టుల నియంత్రణలో పోలీసు పాత్ర

**ప్రజారక్షకుడిగా పోలీసును ప్రజలు గుర్తించిన నాడు ఎలాంటి ఉద్యమాలైనా చరిత్ర గమనంలో విఫలమైనవిగా కలిసిపోక తప్పదు. పోలీసుల పాత్ర సైద్ధాంతిక దృక్పథంతో పనిచేసే వారి పట్లముఖ్యంగా ఎన్నుకున్న విధానాలు విభిన్నంగా కనపడినా, ప్రజలకోసం చేసేవిగా కనపడినప్పుడు మరో విధంగా ఉండకతప్పదు. బలప్రయోగం లొంగుబాటు చర్యలు వారిపట్ల పనికిరావు. మారిన కాలంలో పోలీసులు కేవలం అణచివేతకే ఉన్నారన్న ముద్రను తొలగించుకోక తప్పదు. పోలీసు, రక్షణకోసం ప్రజాహితం కోసం సహాయకంగా ఉండటంతోపాటు చట్టాన్ని అధిగమించే వారిని నియంత్రించడానికి ఉన్నాడన్న పేరును తెచ్చుకోవాలి. అప్పుడే ప్రజలకు పోలీసు దగ్గరవుతాడు.**



రావులపాటి సీతారాంరావు

గడిచిన రెండుమూడు సంవత్సరాలలో మావోయిస్టుల ప్రతి ఘటనతోపాటు వారి అణచివేతను కూడా ప్రభుత్వాలు క్రమపద్ధతిలో చేస్తుండటం అందరూ గమనిస్తూనే ఉన్నారు. మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాలు క్రమేపీ ప్రభుత్వాల సంక్షేమ కార్యక్రమాల వల్లనో, మావోయిస్టు విధానాలపట్ల ఆకర్షణ లేకపోవడం వల్లనో బాగా తగ్గిపోయాయి. ఎక్కువ మంది మిలిటెంట్లు, మావోయిస్టులు, అడవులలో అనారోగ్యం పాలిటబడి, వయసు పైబడటం వల్ల ప్రభుత్వాలకు లొంగిపోతున్నారు. జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారు. అయితే అసలు సిసలైన పరిష్కారాన్ని అటు మావోయిస్టులూ, ఇటు ప్రభుత్వాలు పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల ఇంకా ఈ సమస్య అప్పుడప్పుడూ తలెత్తుతూనే ఉన్నది. మిలటరీ పరిష్కారం అంటే ప్రభుత్వ అణచివేత ధోరణి. అదే విధంగా మావోయిస్టుల బుల్లెట్ సిద్ధాంతం ఈ మారిన కాలంలో, కాలం చెల్లిన సొల్యూషన్లుగానే పరిగణించాలి. విద్యార్థులు, యువత ఇది వరకటి మాదిరి ఈ ఉద్యమ ధోరణికి ఆకర్షితులు కాకపోవడం వల్ల మావోయిస్టుల సంఖ్య క్రమేపీ గణనీయంగా తగ్గిపోతున్నది. యువతకు ఉద్యోగాలు దేశంలో కాకపోయినా ఇతర దేశాలలో ఎక్కువ సంఖ్యలో లభిస్తుండటంతో అటు వైపు దారిమళ్లించారు. ట్రైబల్ ప్రాంతాలలో కూడా యువకులకు విద్యాబుద్ధులు అమరటంతో, మావోయిస్టుల ప్రభావానికి లోనుగాకుండా పట్టణాలకు దారి పట్టి మెరుగైన జీవన విధానాలను వెతుక్కుంటున్నారు. అర్బన్ ఏరియాస్‌లోకూడా మావోయిస్టుల స్లీపర్ సెల్స్ బాగా తగ్గిపోవడం వల్ల వారు పట్టణాలలో బలహీనపడ్డారు. పౌరహక్కుల సంఘాలు కూడా ప్రస్తుత పరిస్థితులలో అచేతనావస్థలో ఉన్నాయి. ఇన్ని పరిణామాల మధ్య కేంద్రప్రభుత్వం దృఢవైఖరి వల్ల మావోయిస్టులు నిశ్చేష్టులవటంతో ఉద్యమం నీరుకారే పరిస్థితి ఏర్పడింది. ఈ మధ్యబస్తర్, చత్తీస్‌ఘడ్‌లో జరిగిన రెండు ఆపరేషన్లలో దాదాపు 30 మంది మావోయిస్టులు హతమయ్యారు. దీనితో దాదాపు 100మందికి వారి హతుల సంఖ్య పెరిగింది. దాదాపు 20 సంవత్సరాలపైబడి కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టులు చేస్తున్న ఉద్యమాన్ని ప్రస్తుతం సంకట పరిస్థితిలోకి ప్రభుత్వాలు నెట్టి వేశాయి. మళ్లీ వారు తలెత్తే పరిస్థితి, ఈ ఛాలెంజిని అధిగమించే పరిస్థితి రానున్న కాలంలో ఉంటుందా అన్నది అనుమానాస్పదంగానే మారింది. నిజానికి 2000 సంవత్సరం అటూ ఇటుగా మావోయిస్టుల పోరాటం ఎప్పుడైతే ప్రభావిత రాష్ట్రాల ప్రభుత్వాలతోపాటు కేంద్ర ప్రభుత్వం కూడా దేశ భద్రతకు, సామాన్యుల రక్షణకు ఛాలెంజీగా పరిగణించి దిద్దుబాటు చర్యలు ముఖ్యంగా పోలీసులు క్రమపద్ధతిలో శిక్షణ పొంది (ఉదాహరణకు అవిభక్త ఎ.పిలో గ్రేహౌండ్స్ నిర్మాణం, శిక్షణ) ఎదురుదాడితోపాటు, వారి ఆనుపానులు కనుక్కోవటమేగాకుండా వారికి సహాయపడే మిలిటెంట్లుస్లీపర్ సెల్స్‌తో సహా ఏరివేత కార్యక్రమం, ఎన్‌కౌంటర్లు తలపెట్టారో, మావోయిస్టులు కేవలం చత్తీస్‌ఘడ్ లాంటి ప్రాంతాలకే, వారి ఉనికి కోసం పరిమితమయ్యారు. అప్పటి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వాలు మార్పులకు లోనయినా, నక్సలైట్లుగా



పిలవబడే మావోయిస్టులను నియంత్రించటంలో వెనుకడుగు వేయలేదు. చర్చల పేరిట అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమం ఒకవిధంగా మావోయిస్టుల నాయకత్వాన్ని బలంగా దెబ్బతీసింది. తెలుగు రాష్ట్రాలలోని పోలీసులు ప్రాణాలు పోగొట్టుకోటానికి కూడా సిద్ధపడి రాష్ట్రాల భద్రతను కాపాడటం నిజంగా హర్షణీయం. అందుకే ఈ రాష్ట్రాలలో మావోయిస్టులు దాదాపు కనుమరుగయ్యారు. హింస ద్వారా, బుల్లెట్ ద్వారా రాజ్యాధికారం పొందాలనే కమ్యూనిస్టు మావోయిస్టుల భావజాలానికి కాలం చెల్లిందని, భారతదేశంలో ప్రజాస్వామ్య పాలనను హెచ్చుమందిప్రజలు ఆమోదించారన్న నగ్నసత్యాన్ని వారు కాదనలేని తప్పని పరిస్థితి. అడవి ప్రాంతాలలో ట్రైబల్స్ నివసించే ప్రాంతాలలో చదువులేని అమాయక ప్రజానీకాన్ని ముఖ్యంగా యువతను మిలిటెంట్లుగా మార్చి, బలం ఉన్నట్లు ప్రజామోదం పొందాలనుకోవటం, ఇప్పటి పరిస్థితుల్లో ప్రజానీకానికి ఆమోదయోగ్యం కాదు. కొలంబియాలోని రివెల్యూషనరీ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ (ఎఫ్.ఎ.ఆర్.సి), నేపాల్‌లోని మావోయిస్టులు అనుభవం వల్ల ఈ పద్ధతికి స్వస్తిచెప్పారు. అందువలనే మావోయిస్టులు మనదేశంలో కూడా వారి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకొని జనజీవనంలో భాగమై ట్రైబల్ ప్రజల బాగోగులు చూడ ప్రయత్నిస్తే ఎవరూ కాదనలేరు. కేవలం బలప్రయోగం ద్వారానే వారు మూఢనమ్మకాలతో వారి భావజాలం ద్వారా ఫలితాలు రాబట్టాలంటే సాధ్యం కాని పరిస్థితులలో భారతదేశమే కాదూ మిగతా ప్రభావిత దేశాలు కూడా ఉన్నాయి. అయితే మనదేశంలోని ప్రభుత్వాలు కూడా బలప్రయోగం ద్వారా కాకుండా సామరస్య ధోరణిలో ప్రజలు శాంతియుత పద్ధతులతో, ప్రజాస్వామ్య పరిధిలో సంక్షేమంతోపాటు, అభివృద్ధి అందరికీ సాధించటం సాధ్యమే అన్నది చేతల ద్వారా నిరూపించటం ఒకలక్ష్యంగా పెట్టుకోవాలి. ఏపనికైనా జనామోదం అవసరం. అది సాధించుకోవాలి. అలాకాకుండా కేవలం మిలటరీ పద్ధతులు అవలంబిస్తే మావోయిస్టులు, వారి సిద్ధాంతాలకు ఊపిరి పోసినట్లవుతుంది. ఆ ఎరుకతో రాష్ట్రాలలోని పాలకులు, కేంద్రంలో అధికారంలో ఉన్నవారు, ప్రజాహిత పాలన సాగిస్తే మావోయిస్టులకు ఉనికే ఉండదు. లొంగిపోతున్న మావోయిస్టులు గత చరిత్రను మర్చిపోయి జనసామాన్యంలో కలిసిపోయే విధంగా పరిస్థితులూ, సౌకర్యాలను కల్పించాలి. సొల్వాజుడుం కాంపెయిన్ అనుభవం ఇంకా ప్రభుత్వంమీద పడ్డ ఆరోపణను తొలగించలేకపోతున్నది. ఎన్‌కౌంటర్లలో క్రాస్‌ఫైర్‌లో చాలా మంది అమాయక ట్రైబల్స్ మిలిటెంట్లుగా భావించబడి, బలైపోయారన్న అపవాదును ప్రభుత్వాలు మూటగట్టుకోకూడదు. త్వరితగతిన మావోయిస్టుల ప్రభావిత అడవి ప్రాంతాలలో, రవాణా సౌకర్యంతోపాటు, విద్యా వైద్యశాలలు నిర్మించాలి. కొన్నిచోట్ల తిరుగుబాట్లు ఎదుర్కోవాల్సి వచ్చినా, తలపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు, అణిచివేత బదులు, అభివృద్ధి పథంలో ప్రయోజనాలను ప్రభుత్వం తరపున చేపట్టే కార్యక్రమాలను ముందుండి అందచేయడం వలనే! ప్రజారక్షకుడిగా పోలీసును ప్రజలు గుర్తించిన నాడు ఎలాంటి ఉద్యమాలైనా చరిత్ర గమనంలో విఫలమైనవిగా కలిసిపోక తప్పదు. పోలీసుల పాత్ర సైద్ధాంతిక దృక్పథంతో పనిచేసే వారి పట్లముఖ్యంగా ఎన్నుకున్న విధానాలు విభిన్నంగా కనపడినా, ప్రజలకోసం చేసేవిగా కనపడినప్పుడు మరో విధంగా ఉండకతప్పదు. బలప్రయోగం లొంగుబాటు చర్యలు వారిపట్ల పనికిరావు. మారిన కాలంలో పోలీసులు కేవలం అణచివేతకే ఉన్నారన్న ముద్రను తొలగించుకోక తప్పదు. పోలీసు, రక్షణకోసం ప్రజాహితం కోసం సహాయకంగా ఉండటంతోపాటు చట్టాన్ని అధిగమించే వారిని నియంత్రించడానికి ఉన్నాడన్న పేరును తెచ్చుకోవాలి. అప్పుడే ప్రజలకు పోలీసు దగ్గరవుతాడు. ●

# వాతావరణ హెచ్చరికలపై అవగాహన అవసరం

కింజరాపు అమరావతి

రెండువేల ఇరవైనాలుగు సంవత్సరం అత్యంత వేడి సంవత్సరం అని డబ్ల్యుఎంఒ ఇటీవల నిర్ధారించింది. సంక్లిష్ట పరస్పర చర్యలను అర్థం చేసుకోవడం, అంచనా వేయడం కోసం ప్రభావవంతమైన ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం చాలా అవసరం. వాతావరణ హెచ్చరిక కేంద్రాల ఖచ్చితమైన వాతావరణ సూచన, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ప్రజలను అప్రమత్తం చేస్తాయి. ఇది వారి జీవనోపాధి అల్లకల్లోలం కాకుండా కాపాడుతుంది. మానవ ప్రేరిత వాతావరణ మార్పు మరింత తీవ్రమైన వాతావరణ పరిస్థితులకు దారితీస్తున్నందున, ప్రభావవంతమైన బహుళ ప్రమాద ముందస్తు హెచ్చరిక వ్యవస్థల అవసరం గతంలో కంటే చాలా ముఖ్యమైనది. రాబోయే తుఫానులు, వరదలు లేదా కరువుల గురించి ప్రజలను హెచ్చరించే, సహాయక చర్యలను అందించే వ్యవస్థలు విలాసవంతమైనవి కావు. కానీ జీవితాలను రక్షించే, ఆర్థిక నష్టాలను తగ్గించే, పెట్టుబడిపై దాదాపు పది రెట్లు రాబడిని అందించే ఖర్చుతో కూడుకున్న సాధనాలు. ముందస్తు హెచ్చరికల వలన ఈ సమస్యలను పూర్తిగా పరిష్కరించలేకపోయినా చాలా వరకూ నష్టాన్ని నివారించవచ్చు. ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ఇప్పటికే మరణాల సంఖ్యను తగ్గించడంలో సహాయపడ్డాయి. ప్రమాదకర వాతావరణం, నీరు లేదా వాతావరణ సంఘటనల వల్ల కలిగే నష్టాలను తగ్గించాయి. వాతావరణ ప్రమాదాలు పెరుగుతున్న కొద్దీ వీటి ఆవశ్యకత పెరుగుతూనే ఉంది. అయితే అత్యాధునిక సాంకేతికతతో ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ఏర్పాటు చేయాలంటే ప్రపంచంలో కొన్ని దేశాలకు మాత్రమే సాధ్యం అవుతుంది. అల్ప ఆదాయ దేశాలు ఈ వ్యవస్థలు నిర్మించుకోలేవు. ఇది ప్రపంచ దేశాల మధ్య అంతరాలను సృష్టిస్తుంది. కానీ అన్ని దేశాల ప్రజల ప్రాణాలను కాపాడటం, జీవనోపాధిని రక్షించడం, సమాజ స్థితిస్థాపకతను బలోపేతం చేయడం లాంటివి అన్నిదేశాల ఉమ్మడిబాధ్యత. దీనికొరకై ఈ అంతరాలను తగ్గించడం లేదా మూసివేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అందువలన ఏడాది ఇతివృత్తంగా "ముందస్తు హెచ్చరిక అంతరాన్ని కలిసి మూసివేయడం"గా తీసుకోవడం జరిగింది. ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను పెంపొందించడంలో ప్రపంచ సహకార ప్రాముఖ్యతను ఈ థీమ్ నొక్కి చెబుతుంది. ముందస్తు హెచ్చరిక అంతరాన్ని కలిసి తగ్గించడం ద్వారా, మనం సురక్షితమైన, మరింత స్థితిస్థాపకంగా ఉండే ప్రపంచాన్ని నిర్మించగలము. బహుళ ప్రమాద ముందస్తు హెచ్చరిక వ్యవస్థల ప్రపంచ స్థితి ( గ్లోబల్ స్టేటస్ ఆఫ్ మల్టీ హాజార్డ్ ఎర్లీ వార్నింగ్ సిస్టమ్స్ ఎంహెచ్ఇడబ్ల్యుఎస్) 2024 నివేదిక ప్రకారం 2015 నుండి ప్రపంచం అత్యధిక స్థాయిలో ముందస్తు హెచ్చరిక కవరేజీని నివేదించింది. తక్కువ సమగ్రమైన ఎంహెచ్ఇడబ్ల్యుఎస్ ఉన్న దేశాలు విపత్తు సంబంధిత మరణాల నిష్పత్తిని కలిగి ఉన్నాయని, ఇది గణనీయమైన నుండి సమగ్ర కవరేజ్ ఉన్న దేశాల కంటే దాదాపు ఆరు రెట్లు ఎక్కువగా ఉందని, దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ విపత్తు ప్రభావిత వ్యక్తులను కలిగి ఉన్నాయని నివేదించింది. 2024నాటికి 108 దేశాలు బహుళ ప్రమాదముందస్తు హెచ్చరిక వ్యవస్థలకు కొంత సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని తెలిపాయి. ఇది 2015లో 52 దేశాల కంటే రెట్టింపు కంటే ఎక్కువ. అందరికీ ముందస్తు హెచ్చరికలు అనేది 2027 చివరి నాటికి ప్రజల్ ప్రాణాలను రక్షించే ముందస్తు హెచ్చరిక వ్యవస్థల ద్వారా భూమిపై ఉన్న ప్రతి ఒక్కరినీ ప్రమాదకరమైన వాతావరణం, నీరు లేదా వాతావరణ సంఘటనల నుండి రక్షించేలా చేయాలని అంతర్జాతీయ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అందరికీ ముందస్తు హెచ్చరికల వ్యవస్థ అందుబాటులోనికి తేవడానికి నాలుగు విషయాలు ప్రధానమైనవి. అవి ఒకటి విపత్తు ప్రమాద పరిజ్ఞానం కలిగి ఉండాలి. రెండు ప్రమాదాల గుర్తింపు, పరిశీలనలు, పర్యవేక్షణ, విశ్లేషణ అంచనా వేయగలగాలి. మూడు హెచ్చరిక సమాచారాన్ని వ్యాప్తి చేయగలగాలి. నాలుగు ప్రతిస్పందించడానికి సంసిద్ధత కలిగి ఉండాలి. అయితే అంచనా సామర్థ్యాలు గణనీయంగా అభివృద్ధి చెందినప్పటికీ, పరిశీలన నెట్‌వర్క్‌లు, అంచనా ఖచ్చితత్వం, అధికనాణ్యత వాతావరణ, జలసంబంధమైన డేటాను పొందడంలో అంతరాలు అలాగే ఉన్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో జాతీయ వాతావరణ జల సంబంధమైన సేవలను బలోపేతం చేయడం వాతావరణ అనుకూలతకు మాత్రమే కాదు, ఇది ప్రపంచ స్థితిస్థాపకత, భద్రత ఆర్థిక స్థిరత్వానికి కూడా అవసరం. అన్ని దేశాలలో వాతావరణ సంబంధిత ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలకు స్థితిస్థాపకత, అనుకూల సామర్థ్యాన్ని బలోపేతం చేయడం వాతావరణ మార్పు చర్యలను జాతీయ విధానాలు, వ్యూహాలు, ప్రణాళికలలో సమగ్రపరచడం, వాతావరణ మార్పుల తగ్గింపు, అనుసరణ, ప్రభావ తగ్గింపు ముందస్తు హెచ్చరికపై విద్య, అవగాహన పెంచడం, మానవ సంస్థాగత సామర్థ్యాన్ని మెరుగుపరచడం చేయాలనియుయన్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో పదమూడవది తెలుపుతుంది. 2030 కల్లా ఇవి సాధించాల్సిన అవసరం ప్రపంచ దేశాల అన్నింటి మీద ఉంది. ●

# నేటితరానికి ధర్మబిక్షం స్ఫూర్తికావాలి

బొమ్మగాని నాగభూషణం

ఒక పార్టీ బిఫారమ్స్ గెలిచిన ప్రజాప్రతినిధి రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియని రోజులు, అధికారంలో ఉంటే ఒక రకంగా అధికారం కోల్పోతే మరో రకం మాట్లాడే నేతలే మనకు నిత్యం దర్శనమిస్తుంటారు. నేటి రాజకీయ వ్యవస్థ కప్పలతడ్కెడ రాజకీయాలతో కుప్పకూలిపోతున్న దశలో నిజాయితీ. రాజకీయాలకు ప్రతినిధులుగా ఉన్న త్యాగధనులు ఎవరైనా ఉన్నారంటే వారే ధర్మభిక్షం. ప్రజా ప్రతి నిధులుగా కొనసాగిన నాటితరం నేతల జీవిత చరిత్రలను నేటి తరానికి తెలియజెయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అటువంటి త్యాగమూర్తులలో ఒకరైన ధర్మభిక్షం 14వ వర్ధంతి సందర్భంగా స్మరించుకుందాం. 1930లోనే సూర్యాపేట మిడిల్ స్కూల్ విద్యార్థిగా బిక్షం అనే ఒక సామాన్య గీతకార్మిక కుటుంబం నుంచి వచ్చిన బొమ్మ గాని గోపమ్మ, ముత్తి లింగయ్య దంపతుల కుమారుడు నిజామ్ నవాబు జన్మదినోత్సవాలను పాఠశాలలో జరుపుటకు హెడ్మాష్టర్ ఖరీముల్లా ఖాన్ ఇచ్చిన ఫర్మానాను ధిక్కరించడమే కాదు నిరసనతో బహిష్కరించి సంస్థానంలో సంచలనానికి దారి తీసిన ఘనుడాయన. 1938లో హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆరంభమై అగ్నికణంలా ఎగిసిన వందేమాతర ఉద్యమానికి నల్లగొండ హైస్కూలు విద్యార్థిగా నాయకత్వం వహించినందుకు బడినుండి బహిష్కరించారు. ఇలాంటి చదువులను తానే బహిష్కరిస్తున్నానంటూ తిరిగి సూర్య పేటకు చేరి ఆర్యసమాజ ఉద్యమాన్ని అందుకొన్న సమాజ సేవకుడు బిక్షం. పేదరికంతోనో దూరభారం వలననో చదువు కోలేని విద్యార్థులకోసం హైదరాబాద్ రెడ్డి హాస్టల్ స్ఫూర్తిగా సూర్యాపేటలో హాస్టల్ నెలకొల్పి పేద బడుగులకే కాదు ఉప్పునూతల పురుషోత్తమ రెడ్డి, మందడి ప్రభాకర్ రెడ్డి (సినీ యాక్టర్) వెదిరె రామ్మోహన్ రెడ్డి, కట్టా చినవెంకట్ రెడ్డి మల్లు వెంకట నర్సింహ్మారెడ్డి వంటి ఉన్నత వర్గాల వారికి హరిజన వాడలో మహాత్మాగాంధీ స్ఫూర్తితో రాత్రి వయోజన కేంద్రాలను నిర్వహించి ఎడ్ల గోపయ్య మాజీ ఎం.ఎల్.ఎ తదితరులనెందరినో అక్షరాస్యులుగా, రాజకీయ చైతన్యవంతులుగా మలిచిన విద్యావేత్త బిక్షం. ఒక చేతితో దాన మడిగి, రెండో చేతితో విద్యార్థుల విద్యకోసం ధర్మం చేసిన బిక్షం కేవలం బిక్షం కాదని అతడు ధర్మబిక్షం అని సూర్యా పేటలో బిక్షం స్థాపించిన వసతిగృహం వార్షికోత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న నాటి హైదరాబాద్ నగర కొత్వాల్ రాజబహదూర్ వెంకట రామిరెడ్డి ఇచ్చిన ధర్మ బిరుదుతో తల్లిదండ్రులు పెట్టిన పేరు బిక్షం కాస్తా నాట నుండి ధర్మబిక్షంగా మారింది. రష్యా విప్లవ ప్రభావాలు, దేశంలో స్వాతంత్ర పోరాటాలు అన్నింటికంటే ముఖ్యంగా రష్యా విప్లవ రచయిత మక్సింగోర్కి రచించిన



ధర్మబిక్షం

నవల తాను కమ్యూనిష్టుగా మారడానికి దోహదం చేసిందంటారు ధర్మబిక్షం. నల్లగొండ జిల్లాలో తొలి కమ్యూనిష్టు సెల్ను ఏర్పాటు చేసిన ఘనత కూడా ధర్మ బిక్షానికే దక్కుతుంది. నల్లగొండ జిల్లాలో ఆయన ముద్రలేని కార్మిక, ఉద్యోగ సంఘాలు లేవు అంటే అతిశయోక్తికాదేమో, నాగార్జునసాగర్ డ్యామ్ నిర్మాణం జాతికి గర్వ కారణమే అయితే డ్యామ్ నిర్మాణంలో పాలుపంచుకున్న కార్మికుల హక్కులు కూడా ముఖ్యమేనంటూ వారి పక్షాన సంఘంపెట్టి పోరాడిన కార్మికనేత ధర్మబిక్షం. మూడుసార్లు ఎం.ఎల్.ఏగా గెలిచిన సాదాసీదాగా ఆఫీసులకైనా. అసెంబ్లీకైనా రిక్షాపైనే ప్రయాణం చేసిన సామాన్యప్రజల ప్రతినిధి ధర్మబిక్షం మొదటిసారి పార్లమెంట్‌కు పోటీలో దిగుతూ నేను ధనవంతున్ని కాదు నన్ను గెలిపించుకోవాలంటే మీరే నాకు ఓటు వేయాలి నా ప్రచారానికి, నామినేషన్కు నోటు మీరే ఇవ్వాలి అని ఆయన ఎన్నికల ప్రచారంలో చేసిన విజ్ఞప్తికి స్పందించి అప్పటిక ప్పుడు ప్రజలు నామినేషన్కు సరిపడ డబ్బును విరాళం ఇచ్చారు. ఓట్లువేసి అత్యధిక మెజారిటీతో ధర్మబిక్షాన్ని గెలిపించుకున్నారు. రెండవ పర్యాయం నల్లగొండ లోక్‌సభ బరిలో 480 మంది అభ్య ర్థులు పోటీచేయగా న్యూస్ పేపరంతటి బ్యాలెట్ పత్రంలో ధర్మబిక్షం ఎన్నికల గుర్తు కంకి కొడవలిని గుర్తించి ఓటువేసి ప్రజలు ఆయనను 76వేల ఓట్ల మెజారిటితో గెలిపించారు. ఇది ధర్మబిక్షం పట్ల ప్రజల ప్రేమను చిహ్నమే కాదు భారత ఎన్నికల చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచి పోతుంది. ప్రజల కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో ఐదున్నర సంవత్సరాలు జైలు జీవితం గడుపుతూనే చెంచెల్‌గూడ జైల్ ఔరంగాబాద్ జైళ్ళలో ఒకవైపు సంస్థానంలో సాయుధ పోరాటానికి మద్దతుగా, మరోవైపు జైలులో మగ్గుతున్న రాజకీయ ఖైదీల హక్కుల కోసం పోరాటాలు చేసిన నేత బొమ్మగాని ధర్మబిక్షం, పోలీసుల టార్చర్లను చీకటి జైలు గది నిర్బంధాలను చిరునవ్వుతో భరించిన త్యాగశీలి ప్రముఖ కమ్యూనిష్టు నేత ధర్మబిక్షం, స్వాతంత్ర ఉద్యమానికి మద్దతుగా నూలు వడికి, విదేశీవస్తువుల బహిష్కరించి గ్రంథాలయోద్యమాలను నడిపిన స్వాతంత్ర పోరాట సిపాసి ధర్మబిక్షం. భారత దేశానికి స్వాతంత్రం సిద్ధించిన రోజున కూడా ఆయన జైలు గోడల నడుమ రాజకీయ ఖైదీగా జైలు జీవితం అనుభవించారు ధర్మబిక్షం. భారత ప్రభుత్వం ఆయనను స్వాతంత్ర్య సమరయోధునిగా గుర్తించి తామ్రపత్రంతో సన్మానించింది. ఆయన సేవలను, ఆయన ఆదర్శాలను, పార్లమెంట్ సభ్యుల బృందం కలిసినప్పుడు ప్రస్తావించిన నాటి ప్రధాని పి.వి.నర్సింహ్మారావు ధర్మబిక్షం స్వార్థమెరుగని నాయకుడు అని, ప్రజల కోసమే తప్ప తన కోసం ఏనాడు సిఫారసులు చేయమని కోరని నిస్వార్థ రాజకీయ నాయకుడని ప్రసంసించడం ఈసందర్భంగా గుర్తుచేసుకోవడం సముచితము. ధర్మబిక్షం వంటి నాయకుని స్ఫూర్తి నిరంతరం ప్రజలకు అందాలంటే ఆయన కాంస్య విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై నెలకొల్పడం, ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు పాఠ్యాంశంగా బోధించడం. వారి జయంతి, వర్ధంతులను ప్రభుత్వం నిర్వహించడం వంటి కనీస బాధ్యతలు నేటి ప్రభుత్వాలు గుర్తిస్తే సమాజానికి మేలు జరుగుతుంది. ●

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ, మార్చి 25,ప్రభాత వార్తప్రతి నిధి:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వాని కున్న కీలక లక్ష్యమని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు. ప్రజలే ముఖ్యమనే ప్రధాన నినాదంతో సీఎం చంద్రబాబు ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్నా రన్నారు. రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుచున్న మూడవ జిల్లా కలెక్టర్ల సమావేశం భాగంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీపుల్ ఫస్ట్ అనే నినాదంతో తమ పాలన కొనసాగిస్తున్నారు ఆ ఉద్దేశంతోనే ప్రస్తుతం మూడో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహిస్తున్నారు.పియం సూర్య ఘర్ పథకం కింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని ఆ ఆశయ సాధనకు కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.అంతేగాక వివిధ ఉత్తమ విధానాలను అవలంభించడం ద్వారా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ప్రజలకు ఆమోదయోగ్యంగా అధి కారులు పనిచేయాలికలెక్టర్లు దర్పం ప్రదర్శిం చడం కాదు..క్షేత్రస్థాయిలో పర్యటిం చాలన్నారు.సీఎం చంద్రబాబు ఒక్కో నాయకుడి పాలన ఒక్కోలా ఉంటుంది చంద్రబాబుకొందరు అభివృద్ధి చేస్తే.. మరికొందరు నాశనం చేస్తారు. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ప్రజలకు హామీఇచ్చాం. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన మా విధానం.సంక్షేమ పథకాలు లేకపోతే పేదరిక నిర్మూలన జరగదు.సంక్షేమం అమలు చేయాలంటే అభివృద్ధి జరగాలి గత పాలకులు కేవలం విధ్వంసం శ్రీ కారం చుట్టడానికే జిల్లా కలెక్టర్ల సమావేశాన్ని ఒకే ఒక్కసారి నిర్వహించారు ప్రజల ఆకాంక్షలు, ఆశయాలే సాధన లక్ష్యంగా రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి కార్యాలయం పనిచేస్తున్నదని, అదే తరహాలో జిల్లా స్థాయి సిఎంఓ లుగా జిల్లా కలెక్టర్ కార్యాలయాలు ఎంతో శక్తివంతంగా పనిచేయాలి ప్రజల ఆకాంక్షలు ఆశయాలు నెరవేర్చడానికి మరియు ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి అనుగుణంగా శక్తివంతమైన డెలివరీ మెకాని జంతో జిల్లా కలెక్టర్లు పని చేసేందుకు అను గుణంగా నూతన ఫార్మాట్లను రూపొందించడం జరిగింది తదనుగుణంగా కలెక్టర్ పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు.

### సేవలపై సంతృప్తి స్థాయి పెరిగేందుకు కృషి

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలపై ప్రజల్లో మరింత సంతృప్తి స్థాయి పెంచేలా జిల్లాల్లో యంత్రాంగం పనిచేయాలని ఆ దిశగా జిల్లా కలెక్టర్లు కృషి చేయాలని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా అన్నారు. సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన పీపుల్స్ పెర్సెప్షన్ పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

## టౌన్ ప్లానింగ్ విభాగంలో ముగ్గురు అధికారుల బదలీ

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ టౌన్ ప్లానింగ్ విభాగంలో ముగ్గురు అధికారుల బదిలీఅయ్యారు.విజయవాడ చీఫ్ సిటీ ప్లానర్ జీవీ జీఎస్వీ ప్రసాద్ ను టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ కార్యాలయానికి బదిలీపట్టణాల మాస్టర్ ప్లాన్ సెల్,అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో పర్య వేక్షణ బాధ్యతలు అప్పగించారు. విజయవాడ చీఫ్ సిటీ ప్లానర్ గా సంజయ్ రత్న కుమార్ నియమించారు.జవిశాఖపట్నం కాకినాడ పెట్రోలియం, కెమికల్ అండ్ పెట్రో కెమికల్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ(వికెపిసిపికెఐఆర్ఎడిఎ)జాయింట్ డైరెక్టర్గా వి.శిల్పకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

## సిస్ట్రాకు మెట్రోరైల్ సిఎంపి తయారీ బాధ్యత

**విజయవాడ మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి:**రాష్ట్రంలో విజయవాడతో పాటు రాజధాని అమరావతి, విశాఖపట్నం మెట్రోరైల్ ప్రాజెక్టులకు కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ తయారీకి దిల్లీకి చెందిన సిస్ట్రా ఎంవీఏ కన్సల్టింగ్ కు అనుమతిస్తూ ప్రభుత్వంఉత్తర్వులు జారీ చేసింది. తదనుగుణంగా ఆ బాధ్యతలను సిస్ట్రాకు అప్పగిస్తూ తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీ మెట్రోరైల్ కార్పొరేషన్ ఎండీని పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ఆదేశించింది. ఈ ప్రాజెక్టులకు సీఎంపీ తయారీకి గతంలో ఇచ్చిన గడువు ముగిసింది. ఈ విషయంలో అప్పటి వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. దాంతో కేంద్ర ప్రభుత్వం మరోసారి సీఎంపీ తయారీకి అనుమతిస్తూ ఇటీవల నిధులు కేటాయించింది.

## సీమ మీదుగా బెంగళూరు - గుల్బర్గా మధ్య పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మార్చి 25,ప్రభాతవార్త** ప్రస్తుత ఉగాది,రంజాన్ పండుగల సీజన్లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ రాయలసీమ మీదుగా జిల్లాల బెంగళూరు-గుల్బర్గా-బెంగళూరుల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 06519ప్రత్యేక ఎక్స్ప్రెస్ ఈ నెల 28న శుక్రవారం బెంగళూరు నుండి రాత్రి 9.15గంటలకు బయలుదేరి, శనివారం ఉదయం 7.40గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుండి బెంగళూరు వెళ్లే నెంబర్ 06520ప్రత్యేక ఎక్స్ప్రెస్ ఈ నెల 29న శనివారం గుల్బర్గా నుంచి ఉదయం 9.35గంటలకు బయలుదేరి, అదేరోజు రాత్రి 8గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో యలహంక, ధర్మవరం, అనంతపురం, గుంత కల్లు, ఆదోని, మంత్రాలయం రోడ్, రాయచూర్, క్రిష్ణా,యాద్గిర్, షాహాబాద్ స్టేషన్లలో నిలుస్తాయి.



రాజ్యసభలో మాట్లాడుతున్న ఎంపి మేడా రఘునాథరెడ్డి

## కాశీనాయన జ్యోతి క్షేత్ర అటవీ భూములు డీనోటిపై చేయాలి

### రాజ్యసభలో వైఎస్సార్సీ ఎంపి రఘునాథరెడ్డి డిమాండ్

**రాజంపేట అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త** ప్రతిరోజు వేలాదిమంది పేదలకు ఉచితంగా భోజనం అందించే శ్రీ కాశీనాయన జ్యోతి క్షేత్ర అటవీ భూములు డి నోటిపై చేయాలనీ రాజ్యసభలో వైసీపీ ఎంపీ మేడా రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. వేలాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతినేలా అటవీ అధికారులు జ్యోతి క్షేత్రంలో కూల్చివేతలపై సభలో మంగళవారం ఆయన ప్రస్తావించారు.ఆధ్యాత్మిక గురువుగా శ్రీ కాశీనాయన రాష్ట్రవ్యాప్తంగా వందకు పైబడి అన్నదాన సత్రాలను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చుతున్నారని పేర్కొన్నారు. దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న ఈ క్షేత్రానికి కర్ణాటక, తమిళనాడు, కేరళ నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం భక్తులు వస్తారని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక గురువుగా ఈ ప్రాంతంలో కాశీనాయనపై అపారమైన ప్రేమానురాగాలు ప్రజలకు ఉన్నాయని పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతంలో కాశీనాయన గురువుగా రైతులపై చెరగని ముద్ర వేశారన్నారు. మొదటి పంటలో వచ్చే ధాన్యాన్ని జ్యోతి క్షేత్రానికి అన్నదానం కోసం పంపుతారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయితే ఇటీవల ఈ క్షేత్రంలో అటవీ అధికారులు కూల్చివేతలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ సంఘటన భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న కాశీనాయన జ్యోతి క్షేత్ర భూములను డి నోటిపై చేయాలనీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మల్టీప్లెక్స్లు, షాపింగ్ మాల్స్లో వాహన పార్కింగ్ రుసుములు క్రమబద్ధీకరణ

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** మల్టీప్లెక్స్లు, షాపింగ్ మాల్స్ లో వాహన పార్కింగ్ రుసుములను ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. ఇష్టానుసారంగా రుసుములు వసూలు చేయకుండా కట్టడి చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఏ సందర్భాల్లో రుసుములు వసూలు చేయాలో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే నెల 1 నుంచి కొత్త నిబంధనలు అమలులోకి వస్తాయని పేర్కొంది. ఎలాంటి సందర్భంలో రుసుములు వసూలు చేయాలో నిర్దేశిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ సోమవారం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే నెల 1 నుంచి కొత్త నిబంధనలు అమలులోకి వస్తాయని పేర్కొంది. ప్రభుత్వ తాజా నిర్ణయం ప్రకారం మొదటి 30 నిమిషాల వరకు పార్కింగ్ రుసుములు పూర్తిగా ఉచితమని అర్థమవుతుంది. 30 నిమిషాల నుంచి గంట వరకు పార్కింగ్ చేసిన వ్యక్తులు మల్టీప్లెక్స్లు, మాల్లలో ఏదైనా వస్తువు కొన్నట్లుగా బిల్లులు చూపిస్తే అలాంటి వారికి రుసుములు వర్తించవు. 30 నిమిషాల నుంచి గంట వరకు పార్కింగ్ చేసిన వ్యక్తులు మల్టీప్లెక్స్లు, మాల్లలో ఏదైనా వస్తువు కొన్నట్లుగా బిల్లులు చూపిస్తే అలాంటి వారికి రుసుములు వర్తించవు. బిల్లులు చూపనట్లయితే అలాంటి వారి నుంచి పార్కింగ్ రుసుములు వసూలు చేయవచ్చు. గంటకుపైగా చేసిన పార్కింగ్పై వాహన చోదకులు సినిమా టికెట్, ఇతరత్రా బిల్లులు చూపినట్లయితే వారికి ఉచితం. ఆధారం చూపని వారి నుంచి రుసుములు వసూలు చేయవచ్చు. బిల్లులు/సినిమా టికెట్లు చూపని వారి నుంచి రుసుములు ఎంత వసూలు చేయాలన్న దానిపై పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పష్టత ఇవ్వలేదు. కానీ రాష్ట్రంలోని మల్టీప్లెక్స్లు, మాల్లలో వాహన పార్కింగ్ రుసుములను మాత్రం ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. ఇష్టానుసారంగా రుసుములు వసూలు చేయకుండా కట్టడి చేస్తూ నిర్ణయం తీసుకుంది. బిల్లులు చూపనట్లయితే అలాంటి వారి నుంచి పార్కింగ్ రుసుములు వసూలు చేయొచ్చు. గంటకుపైగా చేసిన పార్కింగ్పై వాహన చోదకులు సినిమా టికెట్, ఇతరత్రా బిల్లులు చూపినట్లయితే ఉచితం. ఆధారం చూపని వారి నుంచి రుసుములు వసూలు చేయొచ్చు. బిల్లులు/సినిమా టికెట్లు చూపని వారి నుంచి రుసుములు ఎంత వసూలు చేయాలన్న దానిపై పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పష్టత ఇవ్వలేదు.

## మెట్లోత్సవం పుణ్యప్రదం - వేడుకగా భజనమండళ్ల గోవిందనామస్మరణలు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలపై ప్రజల్లో మరింత సంతృప్తి స్థాయి పెంచేలా జిల్లాల్లో యంత్రాంగం పనిచేయాలని ఆ దిశగా జిల్లా కలెక్టర్లు కృషి చేయాలని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా అన్నారు. సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన పీపుల్స్ పెర్సెప్షన్ పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండటం లాంటి అంశాల్లో ఇంకా సంతృప్తి పెరగాల్సిన అవసరముందన్నారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ గతంలోకంటే ప్రస్తుతం మెరుగైందని, అయితే అది మరింత మెరుగుపడాల్సి ఉందన్నారు. ఆర్టీసీ సేవలు, ఇసుక లభ్యత, శాంతి భద్రతలు క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ తదితర అంశాలపై ఐవీఆర్ ఎస్ సర్వే ద్వారా సేకరించిన ప్రజా సంతృప్తి స్థాయిపైన ఆయన ముఖ్యమంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా కలెక్టర్లందరికీ ఏఏ ప్రాంతంలో ఆయా కార్యక్రమం పూర్తి స్థాయిలో జరగలేదు, ఎక్కడ ఇంకా మెరుగు పడాల్సి ఉందనే వివరాలు అందజేస్తున్నామనిన్నారు.

## ఎసిబి వలలో పిఠాపురం రూరల్ ఎస్సై గుణశేఖర్

**పిఠాపురం, మార్చి 25, ప్రభాత వార్త :** పిఠాపురం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై గుణశేఖర్ రూ.20 వేలు లంచం తీసుకుంటూ, ఏసీబీకి చిక్కారు.పిఠాపురం మండలం దొంతమూరు గ్రామానికి చెందిన కిల్లాడి దుర్గాప్రసాద్, సానబోయిన గంగరాజు అనేవారి నుండి రూ.20 వేలు లంచం తీసుకుంతుండగా రూరల్ ఎస్సై, అతని వ్యక్తిగత డ్రైవర్ శివ ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అవినీతి నిరోధక శాఖ డిఎస్పి



కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఎసిబి సిబ్బంది పక్కా సమాచారంతో దాడి చేసారు.సంఘటనపై కాకినాడ అడిషనల్ ఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ శాఖపరమైన విచారణ చేపట్టారు.

## ఉప సభాపతి రఘురామకృష్ణ రాజు అమరావతి చిత్రకళ వీధికి మద్దతు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర కళాకారులను ప్రోత్సహించాలని పిలుపుఉండి ఎమ్మెల్యే,ఉప సభాపతి కనుమూరి రఘురామకృష్ణ రాజు అమరావతి చిత్రకళ వీధికి తన మద్దతు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి కమిషన్ ఛైర్పర్సన్ తేజస్వి పొడపాటి గారితో కలిసి, ఈ గొప్ప కళా ఉత్సవాన్ని ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ అనేక కళా రూపాలకు నిలయంగా ఉంది. ఇలాంటి వేదికలు కళాకారులను ప్రోత్సహించడానికి ఎంతో అవసరం. మన కళారూపాలను జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా అందరం కృషి చేయాలి." అని అన్నారు.




అమరావతి చిత్రకళ వీధి పోస్టరును ఆవిష్కరిస్తున్న రఘురామ,తేజస్వీ

కళాకారులను ప్రోత్సహించడానికి తన మద్దతుగా స్వయంగా ఒక చిత్రానికి బ్రష్ స్ట్రోక్ వేసి, కళా సమాజానికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమానికి మద్దతునిచ్చిన రఘురామకృష్ణ రాజు గారికి తన కృతజ్ఞతలు తెలియజేస్తూ, తేజస్వి గారు కళాకారుల సమాజాన్ని బలోపేతం చేసే ఇలాంటి ప్రోత్సాహం ఎంత ముఖ్యమో వివరించారు. కళాకారులు సంబంధిత వెబ్సైట్లో రిజిస్టర్ చేసుకొని ఈ విశిష్టమైన కళా వేడుకలో పాల్గొనవచ్చు.

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం**
గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020.

**ఓ.ఎ.నెం.64/2025**

డెట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రక్రియ) రూల్స్, 1993 యొక్క సబ్-రూల్ (2ఎ)తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారం సమన్లు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (గణపవరం), ప్రాతినిధ్యం వహించువారు మేనేజర్ & అధీకృత సంతకందారు ... దరఖాస్తుదారు
మరియు
మెస్సర్స్ దిరిసాల వీర వెంకట సత్యనారాయణ
టు,
దిరిసాల వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : సత్యనారాయణ, ఇ.నెం. 2-144, సూర్య నగర్, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా - 534211. ... ప్రతివాది

**పేపరు ప్రచురణ ద్వారా ప్రతివాదులకు సమన్లు**

గౌరవనీయ ప్రిసీడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ వారి సమక్షమున ఓ.ఎ.నెం.64/2025, తేది.28.03.2025న జాబితా (లిస్టెడ్) చేయటమైనది.
రుణం రూ.48,24,370.50 పై వసూలు కొరకు మీ పైన చేసిన దావా (ఓ.ఎ) ననుసరించి, చట్టం యొక్క 19(4) సెక్షన్ క్రింద సదరు దరఖాస్తు పైన గౌరవనీయ ట్రిబ్యునల్ సమన్లు / నోటీసు జారీ (దరఖాస్తు డాక్యుమెంట్లు కాపీలు వగైరాతో మా సమక్షమున అందచేయబడతాయి) చేయబడినది.
చట్టం యొక్క 19వ సెక్షన్ (4)వ సబ్-సెక్షన్ తదనుగుణంగా, మీరు, ప్రతివాదులు ఈ క్రింది అంశాలు గమనించవలెను:
1) సమన్లు జారీ చేసిన 30 రోజులలోగా కోరిన ఉపశమనం ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపాలి.
2) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన ఎస్సెట్స్ లేదా ఆస్తులు కాకుండా ఇతర ఆస్తులు మరియు ఎస్సెట్స్ వివరాలను వెల్లడించాలి.
3) ఆస్తులు ఎటాచ్మెంట్ కొరకు దరఖాస్తు విచారణ మరియు డిస్పోజల్ పెండింగ్లో ఉన్నందున, సెక్యూర్డ్ ఎస్సెట్స్ లేదా అటువంటి ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన వాటితో లావాదేవీలు చేయుట లేదా విక్రయించుట నుండి మిమ్మల్ని నిరోధించడమైనది.
4) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన లేదా బహిరంగ పరచిన సెక్యూర్డ్గా ఇచ్చిన ఎస్సెట్స్ మరియు / లేదా ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు పైన మీరు సాధారణ వ్యాపారం మినహా, వాటిని ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా విక్రయించుట, లీజు లేదా ఇతరత్రా లావాదేవీల ద్వారా మీరు బదిలీచేయ వీలులేదు.
5) సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు అమ్మకం ద్వారా వచ్చిన అదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అట్టి విక్రయ ఆదాయాన్ని సదరు ఆస్తులు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిగియున్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు నందు నిర్వహిస్తున్న ఖాతా నందు జమ చేయవలెను.
ఇందుకు సంబంధించి లిఖిత స్టేట్మెంట్ను దాని కాపీని దరఖాస్తుదారునికి దాఖలు చేస్తూ తేది.28.03.2025న ఉదయం 10.30 గంటలకు ప్రిసైడింగ్ ఆఫీసర్/ రిజిస్ట్రార్ సమక్షంనకు హాజరు కావలసినదిగా కూడా మీకు సూచించడమైనది అట్లు చేయనిచో దరఖాస్తు మీ పరోక్షమున విచారించబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.
(ఇది నా స్వహస్తాలతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 27 ఫిబ్రవరి, 2025న ఇవ్వడమైనది)
సం/- అధీకృత అధికారి వారి సంతకం
సమన్లు జారీ చేయు వారు

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY(APCRDA)**
**Lenin Center, Governerpet, Vijayawada – 520002 (A.P.)**

**E Procurement Short Tender Notice**
NIT No. Lr. No: 115/MAU61-EE0LS(OTH)/4/2025-RZLE, Dt.25.03.2025
Name of Work :APCRDA-" Repair and Restoration of Dandelion Fountains Complete on Wide Median at Tadepalli Sub Control Police Station near Varadhi on NH -16"- ECV:12,53,530/-.
The bid can be downloaded on AP e-procurement portal from **26.03.2025 to 02.04.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **02.04.2025 up to 15.00 Hrs,** Technical bid opening **02.04.2025 @16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.**

**E Procurement Short Tender Notice**
NIT No. 116/MAU61-ADMN0IS(INVC)/7/2025-IS, Dt:24/03/2025
Name of Work :APCRDA-" Supply, Installation, testing and commissioning of Audio-Video Conferencing system @ O/o Hon'ble MA&UD Minister's Conference Hall, Block-2, AP Secretariat, Amaravati"ECV: 53,90,946/-.
The bid can be downloaded on AP e-procurement portal from **26.03.2025 to 29.03.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **29.03.2025 up to 15.00 Hrs,** Technical bid opening **29.03.2025 @16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.**

**E Procurement Short Tender Notice**
NIT No. 117/MAU61-ADMN0IS(GIS)/1/2024-GIS, Dt:24/03/2025
Name of Work :APCRDA-" Upgradation of existing ArcGIS Licenses and Purchase of New ArcGIS Licenses with 3 Years of AMC/Support for O/o APCRDA, Vijayawada"ECV: 4,57,00,000/-(Excl. of all taxes).
The bid can be downloaded on AP e-procurement portal from **26.03.2025 to 29.03.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **29.03.2025 up to 15.00 Hrs,** Technical bid opening **29.03.2025 @16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.**
Sd/- Commissioner, APCRDA,Vijayawada

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**
SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత చిరునామా: మెస్సర్స్ ఎస్.ఆర్. ఫిష్ ఆక్వా ఫీడ్స్ & సీడ్స్, ప్రొప్రయిటర్ : శ్రీ సైదు రంగబాబు, తండ్రి : జగదీశ్వరరావు, డి.నెం.7ఎ-8-33, కొత్త రోడ్డు, తూర్పు వీధి, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా - 534001. వేరొక చిరునామా : శ్రీ సైదు రంగబాబు, తండ్రి : జగదీశ్వరరావు, డి.నెం.7బి-4-6, సనాతన గోపాల రైస్ మిల్ ఎదురుగా, తూర్పు వీధి, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా - 534001. 2వ చిరునామా: శ్రీ సైదు రంగబాబు, తండ్రి : జగదీశ్వరరావు, ఫ్లాట్ నెం.507, శ్రీ సాయి విజయకృష్ణ ఎన్క్లేవ్, న్యూ బాలాజీ నగర్, తంగెళ్ళమూడి, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా., హామీదారు : శ్రీమతి ముంగర సుశీల, భర్త : సన్యాసిరావు, డోర్ నెం.3-119, నత్తగుల్లపాడు, భుజబలపట్నం, కృష్ణాజిల్లా.,
సర్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది. 03-07-2021న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 19-06-2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.42,57,335/- (అక్షరాల నలభై రెండు లక్షల యాభై ఏడు వేల మూడు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే) + తేది.20.06.2021 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.18.09.2021న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.24-09-2021న (సాక్షి : పశ్చిమ గోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు హన్స్ ఇండియా : విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.03-07-2021న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**
ఆస్తి నెం.1: పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు, వెంకటాపురం గ్రామం & పంచాయితీ, పంచాయితీ ఆఫీస్ దగ్గర, కనకదుర్గ గుడి ఎదురుగా, ఆర్.ఎస్.నెం.873/1 & 873/2, ప్లాట్ నెం.9 లోని 704.6 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 46 చ॥గ॥ల అవిభాజ్య వాటాలోని "లక్ష్మీ శ్రీనివాస టవర్స్" లోని 4వ అంతస్తు నందు 1070 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాతో సహా)తో, డోర్ నెం.8-126తో గల నివాస ఫ్లాట్ నెం.403 యావత్తు ఆస్తి శ్రీమతి ముంగర సుశీల, భర్త: సన్యాసిరావు గారికి చెందినది. (రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.635/2014, తేది.27.01.2014 ప్రకారం) స్థలమునకు హద్దులు: తూర్పు : షేక్ ముజుబార్ రెహ్మాన్ గారి స్థలం ఆస్తి, పడమర: 33 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ఫ్లాట్ నెం.10 లోని స్థలం ఆస్తి, ఉత్తరం : ఉమ్మడి స్థలం. ఫ్లాట్ హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి వరండా, మెట్లు మరియు ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై
ఆస్తి నెం.2: ఏలూరు జిల్లా, ఏలూరు, తంగెళ్ళమూడి గ్రామం & పంచాయితీ వద్ద ఆర్.ఎస్.నెం.65/3ఎ, ప్లాట్ నెం.24,25,26,27 లోని 1244.44 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 28.28 చ॥గ॥ల అవిభాజ్యపు వాటాతో ఉన్న 1120 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాతో సహా) స్టిల్ + గ్రౌండ్ + 4 అప్పర్ ఫ్లోర్స్తో గల "పావని హోమ్ ఇన్ డీలక్స్" 4వ అంతస్తు నందు గల నివాస ఫ్లాట్ నెం.ఫోర్-7 యావత్తు ఆస్తి శ్రీ సైదు రంగబాబు, తండ్రి : జగదీశ్వరరావు గారికి చెందినది. (రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.7500/2013, తేది.31.10.2013 ప్రకారం) స్థలమునకు హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.31,32,33 & 34లోని స్థలం, పడమర : 33 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.23 లోని స్థలం ఆస్తి, ఉత్తరం: ప్లాట్ నెం.28 లోని స్థలం మరియు 29 భాగం. ఫ్లాట్ హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర : వరండా, దక్షిణం : డక్ట్ & లిఫ్ట్, ఉత్తరం : డక్ట్.
తేది: 15-02-2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం**
గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020.

**ఓ.ఎ.నెం.1207/2024**

డెట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రక్రియ) రూల్స్, 1993 యొక్క సబ్-రూల్ (2ఎ)తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారం సమన్లు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గణపవరం బ్రాంచ్, ప్రాతినిధ్యం వహించువారు బ్రాంచ్ మేనేజర్ ... దరఖాస్తుదారు
మరియు
నల్లం శ్రీనివాసరావు, తండ్రి : సింహాచలం
టు,
డి1: శ్రీ నల్లం శ్రీనివాసరావు, తండ్రి : సింహాచలం, నివాసం : డి.నెం.13-14-6/2, నల్లం వారి వీధి, గుణుపూడి, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా - 524202. ... ప్రతివాది

**పేపరు ప్రచురణ ద్వారా ప్రతివాదులకు సమన్లు**

గౌరవనీయ ప్రిసీడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ వారి సమక్షమున ఓ.ఎ.నెం.1207/2024, తేది.01.04.2025న జాబితా (లిస్టెడ్) చేయటమైనది.
రుణం రూ.34,33,896.85 పై వసూలు కొరకు మీ పైన చేసిన దావా (ఓ.ఎ) ననుసరించి, చట్టం యొక్క 19(4) సెక్షన్ క్రింద సదరు దరఖాస్తు పైన గౌరవనీయ ట్రిబ్యునల్ సమన్లు / నోటీసు జారీ (దరఖాస్తు డాక్యుమెంట్లు కాపీలు వగైరాతో మా సమక్షమున అందచేయబడతాయి) చేయబడినది.
చట్టం యొక్క 19వ సెక్షన్ (4)వ సబ్-సెక్షన్ తదనుగుణంగా, మీరు, ప్రతివాదులు ఈ క్రింది అంశాలు గమనించవలెను:
1) సమన్లు జారీ చేసిన 30 రోజులలోగా కోరిన ఉపశమనం ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపాలి.
2) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన ఎస్సెట్స్ లేదా ఆస్తులు కాకుండా ఇతర ఆస్తులు మరియు ఎస్సెట్స్ వివరాలను వెల్లడించాలి.
3) ఆస్తులు ఎటాచ్మెంట్ కొరకు దరఖాస్తు విచారణ మరియు డిస్పోజల్ పెండింగ్లో ఉన్నందున, సెక్యూర్డ్ ఎస్సెట్స్ లేదా అటువంటి ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన వాటితో లావాదేవీలు చేయుట లేదా విక్రయించుట నుండి మిమ్మల్ని నిరోధించడమైనది.
4) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన లేదా బహిరంగ పరచిన సెక్యూర్డ్గా ఇచ్చిన ఎస్సెట్స్ మరియు / లేదా ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు పైన మీరు సాధారణ వ్యాపారం మినహా, వాటిని ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా విక్రయించుట, లీజు లేదా ఇతరత్రా లావాదేవీల ద్వారా మీరు బదిలీచేయ వీలులేదు.
5) సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు అమ్మకం ద్వారా వచ్చిన అదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అట్టి విక్రయ ఆదాయాన్ని సదరు ఆస్తులు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిగియున్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు నందు నిర్వహిస్తున్న ఖాతా నందు జమ చేయవలెను.
ఇందుకు సంబంధించి లిఖిత స్టేట్మెంట్ను దాని కాపీని దరఖాస్తుదారునికి దాఖలు చేస్తూ తేది.01.04.2025న ఉదయం 10.30 గంటలకు ప్రిసైడింగ్ ఆఫీసర్/ రిజిస్ట్రార్ సమక్షంనకు హాజరు కావలసినదిగా కూడా మీకు సూచించడమైనది అట్లు చేయనిచో దరఖాస్తు మీ పరోక్షమున విచారించబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.
(ఇది నా స్వహస్తాలతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 05 మార్చి, 2025న ఇవ్వడమైనది)
సం/- అధీకృత అధికారి వారి సంతకం
సమన్లు జారీ చేయు వారు

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం**
గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020.

**ఓ.ఎ.నెం.87/2025**

డెట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రక్రియ) రూల్స్, 1993 యొక్క సబ్-రూల్ (2ఎ)తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారం సమన్లు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (గణపవరం), ప్రాతినిధ్యం వహించువారు మేనేజర్ & అధీకృత సంతకందారు ... దరఖాస్తుదారు
మరియు
నందమూరి అంజనా దేవి మరియు వేరొకరు
టు,
1. శ్రీమతి నందమూరి అంజనా దేవి, భర్త : నందమూరి మురళీ నాగేంద్ర వెంకట సత్య వర ప్రసాద్, డి.నెం.12-4-44, నల్లం వారి వీధి, గుణుపూడి, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా - 534201.
2. నందమూరి మురళీ నాగేంద్ర వెంకట సత్య వర ప్రసాద్, తండ్రి : శ్రీహరి ఉదయ భాస్కర మోహనరావు, డి.నెం.12-4-44, నల్లం వారి వీధి, గుణుపూడి, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా - 534201. ... ప్రతివాదులు

**పేపరు ప్రచురణ ద్వారా ప్రతివాదులకు సమన్లు**

గౌరవనీయ ప్రిసీడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ వారి సమక్షమున ఓ.ఎ.నెం.87/2025, తేది.26.03.2025న జాబితా (లిస్టెడ్) చేయటమైనది.
రుణం రూ.30,39,893.42 పై వసూలు కొరకు మీ పైన చేసిన దావా (ఓ.ఎ) ననుసరించి, చట్టం యొక్క 19(4) సెక్షన్ క్రింద సదరు దరఖాస్తు పైన గౌరవనీయ ట్రిబ్యునల్ సమన్లు / నోటీసు జారీ (దరఖాస్తు డాక్యుమెంట్లు కాపీలు వగైరాతో మా సమక్షమున అందచేయబడతాయి) చేయబడినది.
చట్టం యొక్క 19వ సెక్షన్ (4)వ సబ్-సెక్షన్ తదనుగుణంగా, మీరు, ప్రతివాదులు ఈ క్రింది అంశాలు గమనించవలెను:
1) సమన్లు జారీ చేసిన 30 రోజులలోగా కోరిన ఉపశమనం ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపాలి.
2) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన ఎస్సెట్స్ లేదా ఆస్తులు కాకుండా ఇతర ఆస్తులు మరియు ఎస్సెట్స్ వివరాలను వెల్లడించాలి.
3) ఆస్తులు ఎటాచ్మెంట్ కొరకు దరఖాస్తు విచారణ మరియు డిస్పోజల్ పెండింగ్లో ఉన్నందున, సెక్యూర్డ్ ఎస్సెట్స్ లేదా అటువంటి ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన వాటితో లావాదేవీలు చేయుట లేదా విక్రయించుట నుండి మిమ్మల్ని నిరోధించడమైనది.
4) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన లేదా బహిరంగ పరచిన సెక్యూర్డ్గా ఇచ్చిన ఎస్సెట్స్ మరియు / లేదా ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు పైన మీరు సాధారణ వ్యాపారం మినహా, వాటిని ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా విక్రయించుట, లీజు లేదా ఇతరత్రా లావాదేవీల ద్వారా మీరు బదిలీచేయ వీలులేదు.
5) సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు అమ్మకం ద్వారా వచ్చిన అదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అట్టి విక్రయ ఆదాయాన్ని సదరు ఆస్తులు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిగియున్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు నందు నిర్వహిస్తున్న ఖాతా నందు జమ చేయవలెను.
ఇందుకు సంబంధించి లిఖిత స్టేట్మెంట్ను దాని కాపీని దరఖాస్తుదారునికి దాఖలు చేస్తూ తేది.26.03.2025న ఉదయం 10.30 గంటలకు ప్రిసైడింగ్ ఆఫీసర్/ రిజిస్ట్రార్ సమక్షంనకు హాజరు కావలసినదిగా కూడా మీకు సూచించడమైనది అట్లు చేయనిచో దరఖాస్తు మీ పరోక్షమున విచారించబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.
(ఇది నా స్వహస్తాలతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 27 ఫిబ్రవరి, 2025న ఇవ్వడమైనది)
సం/- అధీకృత అధికారి వారి సంతకం
సమన్లు జారీ చేయు వారు

**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం, డి.నెం. 9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

**స్వాధీనత ప్రకటన**
**Annexure-13 (Revised SI-10 )** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము పంజాబ్ నేషనల్ బ్యాంక్ (బ్రాంచ్ పేరు: పాలకొల్లు (994400)) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: శ్రీ కదలి వీర వెంకట శ్రీనివాస్ మరియు హామీదారు : శ్రీమతి కదలి కృష్ణ వేణి వారు తేది.06-01-2025 నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 994400NC00000371 నకు రూ.19,75,624.10 పై (అక్షరాల పంతొమ్మిది లక్షల డెబ్బై ఐదు వేల ఆరు వందల ఇరవై నాలుగు రూపాయల పది పైసలు మాత్రమే) + తేది.07-01-2025 నుండి తదుపరి వడ్డీ వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.06-01-2025న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది (తేది.30-12-2024న ఎన్.పి.ఏ అయినది).
ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము తేది.20-03-2025న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీన పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.
ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.06-01-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.19,75,624.10 పై (అక్షరాల పంతొమ్మిది లక్షల డెబ్బై ఐదు వేల ఆరు వందల ఇరవై నాలుగు రూపాయల పది పైసలు మాత్రమే) + తేది.07-01-2025 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

**స్థిరాస్తి వివరములు**
శ్రీ కదలి వీర వెంకట శ్రీనివాస్ గారి పేరున గల ఆస్తి : సమాన తనఖాలో గల పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు ఎస్ఆర్ఓ, పాలకొల్లు మున్సిపల్ ఏరియా, పాలకొల్లు రెవెన్యూ మండలం, కొత్త సర్వే నెం.366/1, 366/2 లోని ప్లాట్ నెం.30,31,32,33 లతో కొత్త వార్డు నెం.4, పాత వార్డు నెం.11 లోని 60 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా భూమితో పాలకొల్లు వద్ద స్టిల్ + జి + 4 అంతస్తులతో కూడిన బివిఆర్ టవర్స్ నాల్గవ అంతస్తు నందు 1600 చ॥అ॥ల విస్తీర్ణంతో గల ఫ్లాట్ నెం.504. మొత్తం స్థలమునకు హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం):
ఐటమ్ నెం.1: ప్లాట్ నెం.30 లోని 291-1-00 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 15-3-124 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంకు హద్దులు: తూర్పు : 33' వెడల్పు లే అవుట్ ప్లాన్ రోడ్డు - 40'-0", పడమర : ప్లాట్ నెం.25 లోని స్థలం - 40'-0", దక్షిణం : ప్లాట్ నెం.31 లోని స్థలం - 64'-0", ఉత్తరం : ప్లాట్ నెం.29 లోని స్థలం - 67'-0".
ఐటమ్ నెం.2: ప్లాట్ నెం.31 లోని 295-0-00 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 15-5-102 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంకు హద్దులు: తూర్పు : 33' వెడల్పు లే అవుట్ ప్లాన్ రోడ్డు - 40'-0", పడమర : ప్లాట్ నెం.26 లోని స్థలం - 40'-0", దక్షిణం : ప్లాట్ నెం.32 లోని స్థలం - 66'-3", ఉత్తరం : ప్లాట్ నెం.30 లోని స్థలం - 66'-4".
ఐటమ్ నెం.3: ప్లాట్ నెం.32 లోని 280-0-00 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 14-7-80 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంకు హద్దులు: తూర్పు : 33' వెడల్పు లే అవుట్ ప్లాన్ రోడ్డు - 40'-0", పడమర : ప్లాట్ నెం.27 లోని స్థలం - 40'-0", దక్షిణం : ప్లాట్ నెం.33 లోని స్థలం - 63'-0", ఉత్తరం : ప్లాట్ నెం.31 లోని స్థలం - 63'-0".
ఐటమ్ నెం.4: ప్లాట్ నెం.33 లోని 266-0-00 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 14-0-126 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంకు హద్దులు: తూర్పు : 33' వెడల్పు లే అవుట్ ప్లాన్ రోడ్డు - 37'-0", పడమర : ప్లాట్ నెం.28 లోని స్థలం - 39'-0", దక్షిణం : 33' వెడల్పు లే అవుట్ ప్లాన్ రోడ్డు - 63'-0", ఉత్తరం : ప్లాట్ నెం.32 లోని స్థలం - 63'-0".
ఫ్లాట్కు హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు : వరండా, పడమర : ఓపెన్ టు స్కై, దక్షిణం : లిఫ్ట్ & ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.
సేల్ డీడ్ నెం.3642/2016, తేది.15.06.2016, రిజిస్టర్డు తేది.16.06.2016 ప్రకారం.
తేది : 20-03-2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

# తాడేపల్లిగూడెంలో కళా వైభవం చాటేలా కృషి చేస్తా
## ఎమ్మెల్యే బొలిశెట్టి



**అత్తిలి తాడేపల్లిగూడెం ప్రభాత వార్త:**
తాడేపల్లిగూడెంలో కళారంగాన్ని కళా వైభవాన్ని పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గీతా మందిరంలో ప్రముఖుల సత్కార కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కళా రంగాన్ని ప్రోత్సహించేందుకు తాను ఎప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. పేద కళాకారులను, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కళాకారులను ఆదుకునేందుకు రంగస్థల సంక్షేమ సంఘం ప్రముఖులకు సత్కారాలు అందించి వారి ద్వారా అందించిన సాయాన్ని పేద కళాకారులకు అందించడం అభినందనీయమన్నారు. జబర్దస్త్ తో పాటు సినీ రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న జబర్దస్త్ అప్పారావు రంగస్థలం కళాకారుల కోసం రావడం అభినందనీయమన్నారు. నందమూరి సర్పంచ్ సెనగల వరలక్ష్మి రాంబాబులు గ్రామం కోసం ఎంతో పాటు పడతారని వారి కోసం ఎప్పుడూ నా దగ్గరికి రాలేదని అలాంటి వారిని ఢిల్లీలో సత్కారం అందించడం, వారిని గుర్తించి రంగస్థలం కళాకారులు సత్కారం అందించడం ఎంతో మంచి విషయం అన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి మాట్లాడుతూ రంగస్థల కళాకారులు నిర్వహించే ఈ కార్యక్రమాలు అభినందనీయమని దాన్ని ముందుండి నడిపిస్తున్న నడిపిస్తున్న సూరంపూడి వెంకటరమణ సేవలు మరువలేని అన్నారు. నందమూరి కు చెందిన సర్పంచ్ శనగన వరలక్ష్మి రాంబాబులు రంగస్థల కళాకారుల అందించే సత్కారానికి అర్హులన్నారు. సినీ నటులు జబర్దస్త్ అప్పారావు మాట్లాడుతూ తాను 50 ఏళ్లుగా రంగస్థలం కళామ్మతల్లి సేవలో ఉన్నామని కళాకారులకు డబ్బులు ముఖ్యం కాదని చప్పట్లు అభినందనలు ముఖ్యమన్నారు. అలాంటి కళాకారులను ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి వారికి ఆర్థిక సత్కారం అందించే ఈ రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం సేవలు అభినందనీయమన్నారు. రంగస్థలం కరుణాకర్ల సంక్షేమ సంఘ అధ్యక్షులు సూరంపూడి వెంకటరమణ మాట్లాడుతూ తమకు మొదటి నుంచి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఎన్నో సహాయ సహకారాలు అందించారని ప్రతినెల రంగస్థలం నిర్వాహనకు మూడు వేలుతో పాటు వేత కళాకారులకు పింఛన్లు కూడా వారు అనునిత్యం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రంగస్థలం కళాకారుల కార్యక్రమాల నిర్వహణకు ఆడిటోరియం నిర్మాణానికి సహకరించాలని వినతిపత్రం అందించారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**
సినీ నటులు జబర్దస్త్ అప్పారావు పంచలతో నిర్వహించిన స్కిట్లు, రంగస్థల కళాకారుల సహకారంతో నిర్వహించిన చేసిన ప్రత్యేక సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకోగా. జబర్దస్త్ అప్పారావు స్వయంగా ఘంటసాల గీతను గీతాలను ఆలపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



**ఘనంగా సత్కారాలు...**
రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలో మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వర్క్ షాప్ లో పాల్గొనే అవకాశం దక్కించుకున్న నందమూరి సర్పంచ్ శనగన వరలక్ష్మీ రాంబాబు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, తాడేపల్లిగూడెం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వలవల బాబ్జి, సినీ నటులు జబర్దస్త్ అప్పారావుల చేతుల మీదుగా జనసత్కారం నిర్వహించారు. వారితోపాటు ఆర్టీసీ ఉద్యోగి విజయకుమార్ ఉద్యోగ సత్కారం పొందగా. జబర్దస్త్ అప్పారావు కళా సత్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా దాతలు అందించిన సొమ్మును ఆర్థిక సత్కార గ్రహీతకు అందించారు. ఈ సత్కార కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ ఏలూరు సత్యనారాయణమూర్తి, సర్పంచులు పోతుల అన్నవరం, పీతల బుచ్చిబాబు, పీతల సత్యనారాయణ, మద్దుకూరి గంగాభవాని ధనరాజ్, బేతపూడి వెంకటేశ్వరరావు, నాయకులు మిద్దె కనకారావు, దాసరి కృష్ణవేణి, రంగస్థల కళాకారుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# సచివాలయంలో 3వ జిల్లా కలెక్టర్ల సమావేశం



**భీమవరం మార్చి 25 ప్రభాతవార్త :**
అమరావతి రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు జరుగనున్న 3వ జిల్లా కలెక్టర్ల సమావేశం మంగళవారం ఉదయం ప్రారంభమైంది. ఈసమావేశంలో రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డిజిపి హరీశ్ కుమార్ గుప్తా, వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు.

# సీఎంతో కలెక్టర్ల సమావేశం



**ఏలూరు ప్రభాతవార్త :**
సచివాలయంలో మంగళవారం, బుధవారంలలో రెండు రోజులపాటు జరగనున్న జిల్లా కలెక్టర్ల సమావేశం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన మంగళవారం ప్రారంభమైంది. ఈసమావేశంలో రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,డిజిపి హరీశ్ కుమార్ గుప్తా,వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు,ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు,జిల్లా కలెక్టర్లు, పోలీసు సూపెరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు. ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివ కిషోర్ లు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చెయ్యాలి..


**- ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిశీలించిన జెసి**
**- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను సమీక్షించిన జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి.**



ప్రభాతవార్త పోలవరం/ఏలూరు,మార్చి 25:
రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టు పర్యటన నేపథ్యంలో ఆయా ప్రాంతాలను జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పరిశీలించారు. ఏ.ఎస్.ఎల్. నిర్వహణలో భాగంగా మంగళవారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతలో సీఎం పర్యటించే పలు ప్రాంతాల్లో ఏర్పాట్ల పరిశీలన చేశారు. ఈ నెల 27వ తేదీన పోలవరం లో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జెసి పి.ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో పర్యటించిన అనంతరం అధికారులకు ఆమె పలు సూచనలు జారీ చేశారు. పోలవరం ప్రాజెక్ట్ వ్యూపాయింట్ వద్ద నున్న హెలీప్యాడ్ ఏర్పాట్లు, ప్రాజెక్ట్ పురోగతి పనులు సందర్శించే ప్రాంతాలను, పార్కింగ్, విఐపి గ్యాలరీ, ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించే సమావేశపుహాలు, తదితర ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి వారికి కేటాయించిన విధులలో ఎటువంటి పొరపాట్లు జరుగకుండా అధికారులందరూ సమన్వయంతో తగు జాగ్రత్తలుతీసుకొని ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పి ఎన్.సూర్యచంద్ర రావు,జంగారెడ్డిగూడెం ఆర్డీఓ ఎం.వి. రమణ, పోలవరం డిఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు, డీయం సివిల్ సప్లైస్ వి.శ్రీలక్ష్మి,డి ఎస్ వో ప్రతాపరెడ్డి, డి సి హెచ్ డా.పాల్ సతీష్,జిల్లా ఫైర్ ఆఫీసర్ సి హెచ్.రత్నబాబు, ఏపి ఈపిడిసిల్ ఎస్ఈ పి.సాల్మన్ రాజు,పోలవరం ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నవోదయకు ఎంపికయిన పెదగరువు పాఠశాల విద్యార్థి

**పోడూరు, మార్చి-25, ప్రభాతవార్త:**
పాలకొల్లు మండలం పెదగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న మంతెన వెంకట రిషి శ్లోక్ అనే విద్యార్థి నవోదయకు ఎంపికయ్యాడు. 6వ తరగతిలో చేరుట కొరకు జనవరి 18న జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ టెస్ట్ – 2025 పరీక్ష వ్రాశాడు. మంగళవారం విడుదల నవోదయ ఫలితాలలో వెంకట రిషి శ్లోక్ ఎంపికయ్యాడు. నవోదయలో సీటు సాధించిన ఈ విద్యార్థికి పాలకొల్లు మండల విద్యాశాఖాధికారులు జి వీరాస్వామి, శ్రీ ఆర్ ఎన్ వి జి శర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిల్లా సురేష్ బాబు, సహోధ్యాయులు పంపన లక్ష్మీనారాయణ, పాఠశాల ఎస్ ఎం సి ఛైర్మన్ కోటి విజయ లక్ష్మి, వైస్ ఛైర్మన్ పసుపులేటి ధనలక్ష్మి మరియు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.



# మున్సిపల్ పన్నుల్లో వడ్డీ రాయితీ 50%
## మార్చి 31 వరకు సదవకాశం - సెలవు రోజుల్లోనూ పన్ను వసూలు

**నరసాపురం ప్రభాతవార్త :**
పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థల్లో ఇంటిపన్ను, ఖాళీ స్థలాలపై పన్నులు సకాలంలో అనగా మొదటి అర్ధసంవత్సరానికి జూన్ నెలఖారులోపు మరియు రెండవ అర్ధసంవత్సరానికి డిసెంబర్ నెలాఖరులోపు పన్ను చెల్లించనియెడల 2% వడ్డీతో కలిపి చెల్లించవలసి ఉంటుంది. అయితే పన్ను చెల్లింపుదారుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు మరియు పురపాలకసంఘాలలో పేరుకుపోయిన పన్ను బకాయిల వసూలు మెరుగుపరుచుటకు, ఆస్తిపన్ను మరియు ఖాళీ స్థలాల సన్ను బకాయిలను 31.03.2025 లోపు ఒకేసారి ఏకమొత్తంలో చెల్లింపు చేసినట్లయితే, అట్టి చెల్లింపుదారులకు వడ్డీ 50% రాయితీని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం6 తేదీ: 25.03.2025 లో ఉత్తర్వులు జారీ చేసిందని ఏలూరు నగర పాలక సంస్థ కమిషనర్ ఏ భాను ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు . ఈ ఆదేశాల ప్రకారం ఆస్తి మరియు ఖాళీ స్థలాల పన్ను బకాయిలను అనగా ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలు (arrear) మరియు ఈ ఆర్థిక సంవత్సరం పన్ను బకాయిలను (current), 50% వడ్డీతో 31.03.2025 లోపు ఒకేసారి ఏకమొత్తంలో చెల్లించి మిగతా 50% వడ్డీ రాయితీని పొందవచ్చు. ఈ సదుపాయం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే పన్ను బకాయిలు లేకుండా వడ్డీ కట్టిన వారందరికీ కూడా వర్తించును, సదరు వడ్డీలో 50% రాబోవు ఆర్థిక సంవత్సర పన్నులకు జమ కాబడును.కావున ప్రభుత్వం వారు కల్పించిన ఈ సదవకాశాన్ని రాష్ట్రం లో గల అన్ని మునిసిపల్ కార్పొరేషన్స్, మునిసిపాలిటీలు మరియు నగర పంచాయతీలలో గల ప్రజలు వినియోగపరుచుకోని మీ యొక్క ఆస్తి మరియు ఖాళీ జాగా పన్ను బకాయిలని 50% వడ్డీతో ఒకే సారి తేది. 31.03.2025 లోపు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధిలో పాలుపంచుకోవాలిసిందిగా కోరారు .

# తాడేపల్లిగూడెంలోధాన్యం కొనుగోలు కేంద్రం

**భీమవరం మార్చి 25 ప్రభాతవార్త:**
జిల్లాలో మొదటిగా తాడేపల్లిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేయడం జరిగిందని, ఈ ఏడాది 308 రైతు సేవా కేంద్రాల ద్వారా ఆరు లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసేందుకు తక్షణ చర్యలుచేపట్టమనిజిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిచెప్పారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు టి.రాహుల్ కుమార్ రెడ్డి రబీ సీజన్ కు ధాన్యం కొనుగోళ్లు ఏర్పాట్లపై సివిల్ సప్లయిస్, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో మొదటిగా తాడేపల్లిగూడెంలో ఏప్రిల్ మూడవ తేదీన ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి జిల్లాలో మండల వ్యవసాయ అధికారులు అందరు ఆయా రైతు సేవ కేంద్రాలలో ఉన్న ధాన్యం కొనుగోలుకు సంబంధించిన మౌలిక సదుపాయాలు అన్ని సరి చూసుకుని సరైన నిర్ధారణతో సర్టిఫికెట్ అందచేయాలని ఆదేశించారు. జిల్లాలో పంట కోతలు ప్రారంభ దశ నుండి ఎప్పటి వరకు జరుగుతాయి వివరాలు సమర్పించాలని అన్నారు.



# తప్పుడు ప్రచారం చేసిన వైకాపా శ్రేణులపై చర్యలు తీసుకోవాలి
## -కూటమి నాయకులు

**జీలుగుమిల్లి, మార్చి-25, ప్రభాతవార్త:**
మండలంలోని తాటియాకులగూడెంలో ఈ నెల 17వ తేదీన జరిగిన గంధం బోసు హత్య ను వైసీపీ నేతలు తమ రాజకీయ ప్రయోజనాలకు కోసం ఈ హత్యకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, మాజీ ఎంపిటిసి, శ్రీ జగదాంబ ఆలయ కమిటీ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరరావుకు సంబంధం ఉందంటూ ఓ పత్రికలో, ఛానల్ లో ప్రచారం చేయడం హేయమైన చర్యని కూటమి నాయకులు అన్నారు. మంగళవారం ఈ అవాస్తవ ప్రచారాలను ఖండిస్తూ జీలుగుమిల్లిలో కూటమి నాయకులు నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హత్యపై అసలు నిజాలు తెలియకుండానే ఎమ్మెల్యేపై వైకాపా నాయకులు, వారి మీడియా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. దుష్ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు కూటమి నేతలపై చేసిన ఆరోపణలు చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సుంకవల్లి సాయి, పసుపులేటి రాము, గణేశుల ఆదినారాయణ, నాలి శ్రీను, ఏడు మండలాల జనసేన పార్టీ ప్రెసిడెంట్ లు టిడిపి మండల ప్రెసిడెంట్, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# 10 వ తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి
## - జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని నాగరాణి

**మునునూరు, మార్చి26 ప్రభాతవార్త:**
పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఏలూరు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఆర్. వి. నాగరాణి అన్నారు. మంగళవారం ఆమె ముసునూరు బీసీ బాలురు వసతి గృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను గురించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించాలని పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులకు కీలకమైంది అన్నారు. పదో తరగతిలో వచ్చే మార్కులను బట్టి జీవితం మలుపు తిరుగుతుంది అన్నారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయులకు, వసతి గృహ అధికారులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పరీక్షలు సమయంలో ఏ విధమైన మానసిక ఒత్తిళ్లకు గురికాకుండా ఏమైనా సమస్యలు ఉంటే పాఠశాలలో ఉపాధ్యాయులకు, వసతు గృహంలో వార్డెన్ ఇతర సిబ్బంది దృష్టికి తీసుకురావాలన్నారు. సహచర విద్యార్థులతో ఏమైనా సమస్యలు ఉంటే ఆ విషయాన్ని కూడా హాస్టల్ సిబ్బంది లేదా ఉపాధ్యాయులకు తెలియ చెప్పాలన్నారు. విద్యార్థులందరూ ఐకమత్యంగా ఉండాలన్నారు.



# నవోదయ కు ఎంపికైన కైకలూరు విద్యార్థులు



కైకలూరు మార్చి 25 (ప్రభాతవార్త) :జవహర్ నవోదయ విద్యాలయం 2025-2026 విద్యా సంవత్సరానికి నిర్వహించిన 6వ తరగతి ప్రవేశ ఫలితాల్లో కైకలూరు పట్టణంలోని భాష్యం పాఠశాలకు చెందిన కే రేవంత్ నాగసాయి, శ్రీ చైతన్య పాఠశాలలకు చెందిన చిన్నం తన్వికలు మంగళవారం విడుదలైన ఫలితాల్లో ఎంపికయ్యారు. జనవరి 18న జరిగిన ప్రవేశ పరీక్షలకు హాజరై అత్యధిక మార్కులు సాధించి ఈ సీటు కైవసం చేసుకున్నారు. నవోదయ విద్యాలయానికి ఎంపిక కావడానికి ఉపాధ్యాయులు దత్తు మాస్టర్ ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. నాగ సాయి తల్లి సీతా కుమారి,తండ్రి రవికుమార్ కైకలూరులో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. తన్విక తల్లి ఉపాధ్యాయురాలిగా,తండ్రి గన్ మాన్ గా చేస్తున్నారు. ఈ సందర్భంగా సాయి, తన్వికలు మాట్లాడుతూ నవోదయ కు ఎంపిక కావడానికి శిక్షణ ఇచ్చిన దత్తు మాస్టర్ కి, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉగాది వేడుకలకు శ్రీవారి ఉగాది మండపం ముస్తాబు

**ద్వారకా తిరుమల ప్రభాతవార్త :**
ఉగాది వేడుకలను ఘనంగా జరిపేందుకు దేవస్థానం శ్రీకారం చుట్టింది.దీనిలో భాగంగా పనులు చురుగ్గా జరుగుతున్నాయి. శ్రీవారి ఆలయ ప్రధాన ఆర్చ్ గేటు వద్ద ఉగాది మండపాన్ని కి రంగులు వేసి విద్యుద్దీపాలను కారణాలు పనులు ప్రారంభించారు. ఈనెల30వ తేదీన శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది నాడు శ్రీ స్వామివారు ఉభయదేవేరుల తో మండపంలో కొలువై భక్తులకు దర్శనమిస్తారు.అర్చకులు, పండితులు, పంచాంగ శ్రవణం, తర్వాత పండితుల సత్కారము జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి తెలిపారు.భక్తులు నిబంధనలు పాటిస్తూ స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ అధికారులు తెలిపారు.



## దివ్యాంగులకు సదరం స్లాట్ ఏప్రిల్ 1 నుండి తిరిగి పునఃప్రారంభం

ప్రభాతవార్త నరసాపురం : దివ్యాంగులకు సదరం స్లాట్ ఏప్రిల్ 1 నుండి తిరిగి పునఃప్రారంభం అని ఆంధ్రప్రదేశ్ సెకండరీ హెల్త్ డైరెక్టర్ డా. ఏ.సిరి మాట్లాడుతూ సదరం స్లాట్లు ఏప్రిల్ 1 నుండి తిరిగి ప్రారంభంఅవుతాయని రాష్ట్రంలో దివ్యాంగుల పెన్షనర్ల వెరిఫికేషన్ కారణంగా జనవరిలో విడుదల కావలసిన సదరం స్లాట్లు నిలిపివేయబడ్డాయి. దివ్యాంగ సంఘాల విజ్ఞప్తుల మేరకు, వెరిఫికేషన్తో పాటు స్లాట్లను తిరిగి ప్రారంభించి, అర్హులైన వారికి సర్టిఫికెట్లు అందజేయనున్నాము మరియు ఈ స్లాట్లు ఎంపిక చేసిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రి,, టీచింగ్ ఆసుపత్రులు మరియు జిజిహెచ్ లలో ప్రతి మంగళవారం అందుబాటులో ఉంటాయి. ఏప్రిల్ 1, 2025 నుండి ఈ సేవలు అమలులోకి వస్తాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ డాక్టర్ ఎ. సిరి తెలిపారు.

## స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో సి.ఎస్.ఇ. అధ్యాపకునికి డాక్టరేట్

**ప్రభాతవార్త నరసాపురం రూరల్ :**
నరసాపురం మండలంలో, సీతారామపురం గ్రామములోని స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాలలో సి.ఎస్.ఇ. విభాగములో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేయుచున్న నేతల తులసీరాజు డాక్టరేట్ సాధించినారు. ఈయన డాక్టరేట్ ఒరిస్సా రాష్ట్రానికి చెందిన "గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీ" నుండి వైస్ ఛాన్స్ లర్ డాక్టర్. ఏ.వి.ఎన్. ఎల్.శర్మ గారి చేతుల మీదుగా తులసీరాజు పి.హెచ్.డి.పట్టా అందుకున్నారు. ప్రొఫెసర్.డాక్టర్. బిదూష్ కుమార్ సాహు మరియు స్వర్ణాంధ్ర కళాశాల సి.ఎస్.ఇ. హెచ్.ఓ.డి. డాక్టర్.పి.శ్రీనివాసులు పర్యవేక్షణలో "ఏన్ ఆప్టిమైజ్డ్ మైక్రో ఎర్రే డాటా ఎక్స్ట్రాక్షన్ అండ్ క్యాన్సర్ క్లాసిఫికేషన్ యూజింగ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్" అనే అంశం పై చేసిన పరిశోధనకు గాను తులసీరాజుకు డాక్టరేట్ లభించినది. ఈ సందర్భముగా స్వర్ణాంధ్ర విద్యా సంస్థల ఛైర్మన్ శ్రీ కొండవీటి సత్యనారాయణ(KS) గారు, ట్రెజరర్ శ్రీ కొండవీటి వెంకటేశ్వర స్వామి గారు, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి గారు, ప్రిన్సిపాల్ డా.ఎస్.సురేష్ కుమార్ గారు, వైస్ ప్రిన్సిపాల్ డా ఏ గోపిచంద్ గారు, వివిధ విభాగాధిపతులు మరియు స్వర్ణాంధ్ర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులతో పాటు గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్.వి.జి.రావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా.పి.విజయ కుమార్ తదితరులు డాక్టరేట్ పొందిన డా.తులసిరాజును తమ శుభాభినందనలు అందించినారు.



# సర్వేపై సమస్యలు ఉంటే తెలియజేయండి

**పోడూరు, మార్చి-25, ప్రభాతవార్త:**
రీ సర్వే పూర్తి అయిన నేపథ్యంలో రైతులు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని పోడూరు తాసిల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ తెలిపారు. మంగళవారం మండలంలోని మట్టపర్రు గ్రామంలో రీ-సర్వే పూర్తి అయిన సందర్భంగా రైతులందరితో గ్రామ సర్పంచ్ దోమ్మెటి శ్రీను అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ పాజిల్ మాట్లాడుతూ సర్వే జరిగిన వివరములు రైతులకు తెలియజేసినట్లు తెలిపారు.సర్వేలో ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల తెలుపవలసిందిగా రైతులకు 9 (2) నోటీసులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర ప్రజా ప్రతినిధులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.




# వైభవంగా కాళ్ళకూరులో పోలేరమ్మ జాతర

**కాళ్ళ మార్చి 25(ప్రభాతవార్త) :**
మండలంలోని కాళ్ళకూరు గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఒకప్పుడు చిన్న పెంకుటిశాలగా ఉన్న ఈ దేవాలయానికి ఒక దాత దేవాలయం పడిపోతుందని గ్రహించి పెంకుటీ శాల పెంకు తీసివేసి గోడలు పెంచి స్లాబు వేసి అమ్మవారికి చిన్న భవంతి ఏర్పాటు చేశారు. కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి పోలేరమ్మ అమ్మవారిని ఏ కోరిక కోరితే ఆ కోరిక నెరవేరుతుందనీ గ్రామస్తులకు నమ్మకం. అదే నమ్మకంతో గ్రామంలో ఏ కార్యక్రమం తలపెట్టిన అమ్మవారిని దర్శించుకుని ఆ పని సక్రమంగా అవుతుంది అని గ్రామస్తులు చాలామంది తెలిపారు. అమ్మవారిని తమ ఇలవేల్పుగా కొలుస్తారు. అమ్మవారి దేవాలయాన్ని అభివృద్ధి చేయాలనే తలంపుతో కొంతమంది గ్రామస్తులు ముందుకు వచ్చి దాతలు, గ్రామస్తుల సహకారంతో దేవాలయాన్ని అభివృద్ధి పరుస్తున్నారు.

## కోకో రైతుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి అంటూ
# కోకో రైతులు తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన



లింగపాలెం మార్చి 25 ప్రభాతవార్త....కోకో గింజలలో అంతర్జాతీయ మార్కెట్ ధర ప్రకారం కొనుగోలు చేయుట రైతుల వద్ద ఉన్న అల్ సీజన్ కోకో గింజలను కంప్లైంట్ వెంటనే కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోకో రైతుల రాష్ట్ర అధ్యక్షులు బొల్లు. రామకృష్ణ తెలిపారు మంగళవారం లింగపాలెం తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తాసిల్దార్ ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బోలు రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో 75 వేల ఎకరాల్లో కొబ్బరి ఆయిల్ పామ్ అంతర పంటగా కోకో సాగు చేస్తున్న ము. ఏలూరు జిల్లాలో రాష్ట్రం అత్యధిక విస్తీర్ణం కలిగి ఉన్నాము అప్పులు చేసి పెట్టుబడి పెట్టి ఎంతో కష్టపడి కోకో గింజలు ఉత్పత్తి చేస్తున్నాం కోకో సాగులో అనేక కష్టనష్టాలను ఎదుర్కొన్నాము తగినంతగా కోకో గింజల ఉత్పత్తి లేదు విదేశీ దిగుమూతులపై ఆధారపడుతున్నాము ఆఫ్రికా దేశాల నుండి దిగుమతి చేస్తున్నాము మన దేశ అవసరాలలో 20 శాతం మాత్రమే ఇక్కడ ఉత్పత్తి జరిగి 80% దిగుమతి చేసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయి గత సంవత్సరం అంతర్జాతీయ మార్కెట్లో కిలో కోకో గింజలు రూ. 1040 వరకు ధర వచ్చింది ఎన్నో ఏళ్ల నుండి కష్టపడుతున్న మాకు ఆధర రావడంతో ఎంతో సంతోషించాము అయితే ఈ సంతోషం అంతకాలం లేదు ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో కిలో కోకో గింజలకు రూ. 900. వరకు ధర ఉన్న ప్రస్తుతం కోకో గింజలు కొనుగోలు కంపెనీలు ఆధర చెల్లించడం పాత కొత్త గింజలు పేరుతో కోకో రైతులను కంపెనీలు ఇబ్బందులు గురిచేస్తున్నాయి అయితే ఇక్కడ కంపెనీలు సిండికేట్ గా మారి కిలో కోకో గింజలకు. రూ. 500 నుండి650 వరకు ధర ఇస్తున్నాయి ఇంతకుముందు లేనివిధంగా డ్రైవింగ్ విధానం తీసుకొచ్చి రైతులను ఇబ్బందులు పెడుతున్నారు కోకో గింజల కొనుగోలు సందర్భంగా ఎటువంటి నాయక ప్రమాణాలు నిర్ణయించలేదు ఆ విధంగా ప్రకటించలేదు కంపెనీలు చెప్పిన విధంగా తయారుచేసిన కోకో గింజలను కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయి.

## మినవిల్లూరు లో వీరేశ్వర స్వామి కల్యాణోత్సవాలు.



అత్తిలి – మార్చి 25 ( ప్రభాత వార్త ): పెంటపాడు మండలం మీనవిల్లూరు గ్రామం లో గల భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి వారి కల్యాణోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఎంతో చరిత్రకల్గిన వీరేశ్వరస్వామి వారు చోళుల కాలంలో ఉన్నట్లు చెబుతారు. రాజరాజునరేంద్రుని తల్లి కుం దా దేవి ఆలయాన్ని దర్శించిబసచేసినట్లు చెబుతారు. ముష్కరులు దండెత్తిన మార్గాన్ని దండు దారిగాను, ముత్యాల హారం పడిన ప్రదేశాన్ని ముత్యాల కుంటగా ఇప్పటికీ పిలుస్తారు. దండుదాడిలో భక్తులు పోరాడగా తలలు తెగిన ప్రదేశాన్ని ఆరుతలాల కోడు గాను క్రమేణా ఆరుదల కోదుగా రూపాంతరం చెందినట్లు చెబుతారు. ఆలయ అనువంశిక ధర్మకర్త పెమ్మరాజు సూర్యనరేంద్ర ఆధ్వర్యంలో కల్యాణం జరుగుతుందని పెమ్మరాజు శ్రీనివాస్ తెలిపారు. 26 న గ్రామోత్సవం నిర్వహిస్తారు. ఉగాదినాడు గ్రామ పురోహితులు వేలూ రి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పంచాంగ శ్రావణ కార్యక్రమం జరుగుతుంది.

# ఫోక్స్ చట్టం గురించి అవగాహన సదస్సు



మొగల్తూరు మార్చి 25(ప్రభాతవార్త) మండల కేంద్రమైన మొగల్తూరు. మంగళవారం పడమటిపాలెం అంగన్వాడీ కేంద్రంలో ఫోక్స్ చట్టం గురించి మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ వారు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ప్రతి ఆడపిల్ల తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని ఎవరైనా మగవారు ఆడపిల్లలను లైంగికంగా వేధిస్తే వెంటనే చెప్పాలని అదే విధంగా వన్ స్టాప్ సెంటర్ లో బాధితులకు ఐదు రోజులు వసతి కల్పిస్తారని అనేక విషయములు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వనస్టాప్ సెంటర్ లాయర్ పసుపులేటి దుర్గ కౌన్సిలర్ సూర్యప్రభ మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ దుర్గ పి ఎల్ వి డి వరలక్ష్మి గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అభాగ్యుల పాలిట అండగా కూటమి ప్రభుత్వం



తణుకు, మార్చి 25 ( ప్రభాత వార్త ):అభాగ్యుల పాలిట కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. ఇటీవల చంద్రబాబునాయుడు తణుకు పర్యటనలో కలిసి తన గోడు వెళ్లబోసుకున్న మహిళకు ఇంటి స్థలం పట్టాను మంగళవారం అందజేసిన ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడారు. మాట ఇచ్చిన అయిదు రోజుల్లోనే బాధితురాలిని గుర్తించి సీఎం సహాయ నిధి నుంచి రూ. లక్ష చెక్కును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అందజేశారని గుర్తించారన్నారు. స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తణుకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఒక మహిళ తన గోడు వినిపించుకుందన్నారు. తన కుమారుడు మానసిక దివ్యాంగుడు కావడంతో 17 ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని కనీసం పెన్షన్ అయినా మంజూరు చేయాలని కోరడంతో స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించారని చెప్పారు. అయితే ఆమె వివరాలు లేకపోవడంతో కేవలం ఫొటో ఆధారంగా తణుకు మండలం దువ్వ గ్రామానికి చెందిన నందివాడ ఏసమ్మగా గుర్తించామన్నారు. ఆమెను ఆదుకునే విధంగా ఇంటి స్థలం మంజూరు చేసి పట్టా అందజేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకుంటారనే మాటకు ఈ ఘటన నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

# నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థులపై కోతులు దాడి

**నూజివీడు, మార్చి26 ప్రభాతవార్త:**

ట్రిబుల్ ఐటీ లో పియూసీ చదువుతున్న ఇద్దరు బాలికలపై కోతులు దాడి చేసి గాయపరిచిన సంఘటన మంగళవారం జరిగింది. ట్రిబుల్ ఐటీ చుట్టూ చెట్లు. కొండ ప్రాంతం ఎక్కువగా ఉండటంతో కోతులు ఎల్లప్పుడు అక్కడే ఉంటున్నాయి. విద్యార్థుల రూములలో కూడా చొరబడి వారి సామాన్లను కూడా పాడు చేస్తున్నాయి. దీనికి విద్యార్థులు భయంతో బయటకు పరుగులు తీస్తున్నారు. విద్యార్థులు రూములలో దాచుకున్న పండ్లు, ఇతర స్నాక్స్ కూడా కోతులు పాడు చేస్తున్నాయి. సమీపంలో ఉన్న సెక్యూరిటీ గార్డులు వాటిని తరిమికొట్టేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ వారిని లెక్కచేయడం లేదు. గత కొంతకాలంగా ట్రిబుల్ ఐటీ లో ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ అధికారులు కోతుల ఆగడాలకు ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేదు. విద్యార్థులను కోతులు కరవడంతో ట్రిబుల్ ఐటీ సిబ్బంది బాధిత విద్యార్థులను నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు విద్యార్థులకు చికిత్స నిర్వహించి వారు ఆరోగ్య పరిస్థితి సక్రమంగా ఉందన్నారు. ట్రిబుల్ ఐటీ చుట్టు కోతులు గుంపులు గుంపులుగా ఉండటంతో విద్యార్థులు మరింతగా ఆందోళన చెందుతున్నారు. కోతులను పట్టి అటవీ ప్రదేశానికి తరలించి విద్యార్థులకు రక్షణ కల్పించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థులపై కోతులు దాడులు చేసేయనే విషయం తెలియటంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఏలూరు జిల్లా కలెక్టర్ స్పందించి నూజివీడు ట్రిబుల్ ఐటీ విద్యార్థులకు కోతుల నుంచి రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## గ్రామీణ తపాలా భీమా ప్రయోజనకారి

అత్తిలి – మార్చి 25 ( ప్రభాత వార్త ): కేంద్ర ప్రభుత్వం 30 సంవత్సరాల క్రితం ప్రవేశపెట్టిన గ్రామీణ తపాలా భీమా పథకం ప్రజలకు ఎంతో ప్రయోజనకారిగా ఉందని తపాలా శాఖ అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ ఎం. సూర్య ప్రకాష్ అన్నారు. తణుకు హెడ్ పోస్టుమాస్టర్ సీహెచ్ . వి. సుబ్బారావు అధ్యక్షతన జరిగిన గ్రామీణ తపాలా భీమా 30 వ వార్షికోత్సంలో మాట్లాడారు. కొత్తగా1775 పాలసీలు నమోదు ఐనట్లు613 క్లైములు పరిష్కారించినట్లుతెలిపారు. 115 మందికి ఋణాలు మంజూరుచేసినట్లు90 పాలసీలు సరెండర్ ఐనట్లు చెప్పారు. 43 క్లైములు పరిష్కరించామన్నారు. పోస్టల్ సిబ్బంది బొక్కా గణేషుబాబు ఎం.డి. షాకీర్ , రామకృష్ణ , ఎస్.వి. హెచ్ బాపన్న శాస్త్రి ని సత్కరించారు. అత్యధిక తపాలా భీమా చేయించినవి. మనోజ్ కుమార్ , ఎస్. వి. భాస్కర రాజు , ఎం. విజయకుమార్ లను సత్కరించారు. జాతీయ స్థాయి లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో భీమవరం డివిజన్ లో ప్రదమ స్తానం పొందిన తణుకు ఎకెటిపి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. రామకృష్ణ కు 25 వేల రుపాయలు ,ద్వితీయ స్తానం పొందిన ఎం.వివి. సత్య లకు 10 వేలరూపాయలు బహుమతిగా అందచేశారు. తపాలా కార్యాలయ సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# రసాభసగా దువ్వ సొసైటీ సర్వసభ్య సమావేశం



తణుకు, మార్చి 25(ప్రభాత వార్త): తణుకు రూరల్ మండలం దువ్వ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సర్వసభ్య సమావేశం రసాభసగా ముగిసింది. సొసైటీ ప్రత్యేక అధికారి పి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ఈ సమావేశంలో రైతులు మాట్లాడుతూ సొసైటీ సిబ్బంది చేతివాటంపై దర్యాప్తు చేపట్టాలని పట్టుబట్టారు. దీంతో సమావేశాన్ని వాయిదా వేశారు. స్టాఫ్ అసిస్టెంట్ చేతి వాటం చూపించి రూ. 14 లక్షలు స్వాహా చేసి గ్రామం నుంచి పరారైనట్లు రైతులు ఆరోపించారు. పలువురు సభ్యులు తమ బకాయిలను ఎప్పటికప్పుడు సొసైటీ స్టాఫ్ అసిస్టెంట్‌గా పదేళ్ల నుంచి పని చేస్తున్న కొప్పిశెట్టి రామ హనుమకుమార్‌కు తమ ఫోన్ పే ద్వారా మొత్తాలను రైతుల నుంచి చెల్లించుకుని అలా రైతులు చెల్లించిన రూ. 14.22 లక్షలను సొసైటీకి చెల్లించలేదని దీనిపై పోలీసుకు పిర్యాదు కూడా చేసినట్లు సొసైటీ ప్రత్యేక అధికారి పి.వెంకటేశ్వరరావు సభ్యులకు వివరించారు. ఈమేరకు సభ్యులు ఈనెల 12వ తేదీన తణుకు రూరల్ పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు.

# ట్రాన్స్ జెండర్స్ నిరసన



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: ఇటీవల అనకాపల్లిలో ట్రాంజెండర్ దీపు పై జరిగిన ఘటనలో జంగారెడ్డిగూడెంలో కారం రమ్య ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ర్యాలీ జరిగింది. ఆమె మాట్లాడుతూ మాపై జరుగుతున్న అత్యాచారాలను ఖండిస్తూ మాకు రక్షణ కల్పించాలని, హిజ్రా అయినందుకు మాపై జరిగే అఘాయిత్యాలకు రక్షణ కల్పించాలని ఆమె కోరారు. నిందితుడు బన్నీ కఠినంగా శిక్షించాలని అన్నారు. నిందితుడికి ఉరిశిక్ష విధించాలని ట్రాంజెండర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకుల దుర్గ, భాష ,అనిత, బుఖ్య వైష్ణవి, చోడగిరి మీనాక్షి, షేక్ సోనీ ,మడకం విజయ, చాపల లక్ష్మి,గోడపర్తి సత్య శృతి, చదలవాడ అవంతిక, హైమావతి, తదితరులు, ట్రాంజెండర్లు పాల్గొన్నారు.

## అవి పులి అడుగుజాడలు కావు
### - తేల్చి చెప్పిన అటవీ శాఖ అధికారులు



చాట్రాయి, మార్చి 25, ప్రభాతవార్త : మండలంలోని చిన్నంపేట గ్రామంలో పులి సంచరిస్తున్నట్లు సోమవారం గ్రామస్తులు హడావిడి చేసి ఆందోళన చెందడంతో అటవీశాఖ అధికారులు పోలీస్ యంత్రాంగం రంగంలోకి దిగారు. సోమవారం రాత్రి చిన్నంపేటలో ప్రాంతాలలో పోలీసులు అటవీశాఖ అధికారులు పహారా కాయటంతో పాటు కదలికలపై పూర్తిస్థాయిలో పరిశీలన చేశారు. అయితే ఆ ప్రాంతంలో కనపడిన అడుగు జాడలో పులివి కావని డిఆర్ఓ హరి గోపాల్ చెప్పారు. అయితే ఆ ప్రాంతంలో తిరిగిన జంతువు ఏది అనేది పరిశీలన చేస్తామని ఆయన చెప్పారు. దీనితో గ్రామస్తులు చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## నవోదయాకు ఎంపికయిన సరిపల్లి విద్యార్థి



అత్తిలి – మార్చి 25 ( ప్రభాత వార్త ): గణపవరం మండలం సరిపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న యాసరపు రేష్మశ్రీ నవోదయ విద్యాలయంలో 6 వ తరగతిలో చేరేందుకు ఎంపికైంది. విద్యార్థిని మండల అధికారులు , ఉపాధ్యాయులు అభినందించారు. ఈ బాలిక తండ్రి వై . శ్రీనివాస్ ను అభినందించారు.

## చిన్నతిరుపతి లో కోకో రైతులు
## కోకో రైతుల నిరసన



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : కోకో రైతుల వద్ద ఉన్న ఆన్ సీజన్ కోకో గింజలు వెంటనే కొనుగోలు చేయాలని, అంతర్జాతీయ మార్కెట్ ధర చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల మండలం తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం కోకో రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం నాయకులు బొబ్బా రమేష్, నిడదవోలు సుబ్బారాయుడు మాట్లాడుతూ ఈ సంవత్సరం కోకో రైతులకు తగిన ధర రాక, కంపెనీలు గింజలు కొనుగోలు చేయక తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోకో తోటలు కౌలుకు తీసుకున్న రైతుల పరిస్థితి దయనీయ మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.

# కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం భక్తులచే నడపాలి



జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: సర్వ మంగళ సహిత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంను ఎండోమెంట్ కి ఇవ్వకుండా నిలుపుదల చేసి, భక్తులచే ఆలయ కార్యక్రమాలు నిర్వహించాలని మంగళవారం చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ కు బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ దేవాలయానికి ఆదాయం చాలా తక్కువ అని, మీరు చొరవ తీసుకొని ఎండోమెంట్ కమిషనర్ కి ప్రజలు భక్తుల అభ్యర్థన మేరకు ఎండోమెంట్ శాఖ తీసుకోకుండా సూచన చేయమని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు తాలికొండ సుధాకర్ బిజెపి సీనియర్ నాయకులు కొప్పాక శ్రీనివాసరావు, నియోజకవర్గ కన్వీనర్ యేసు వరప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు వేమూరి శ్రీనివాస్, గంట అనురాధ బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ పాల్గొన్నారు.

## పెట్రోల్ బాంక్ ను తనిఖీ చేసిన విజిలెన్సు అధికారులు .



అత్తిలి – మార్చి 25 ( ప్రభాత వార్త ):రీజినల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి వి. శ్రీరాం బాబు, వారి ఆదేశాల మేరకు అత్తిలి గ్రామంలో నిర్వహించుచున్న సూర్య పెట్రోల్ బంకు నందు అవకతవకలు జరుతున్నాయని వచ్చిన విశ్వసనీయ సమాచారంతో విజిలెన్సు, పౌర సరఫరాల అధికారులు రెవిన్యూ అధికారులు సంయుక్తంగా తనిఖీ నిర్వహించారు. 2 నాజిల్స్ నందు 5 లీటర్ల ప్రామాణిక కొలతకు గాను 30 ంల్ తక్కువ పరిమాణం వస్తున్నట్లు గుర్తించి ఆ పంపు నందు అమ్మకాలు నిలుపుదల చేసి పంపు సీజ్ చేశారు. ఈ తనికీల నందు విజిలెన్సు ఇన్స్పెక్టర్ డి. ప్రసాద కుమార్, విజిలెన్సు ఎస్ ఐ. కే. సీతారాము, ఏఎస్ ఓ ఎం .రవి శంకర్ ,సి యస్ డిటి యం .మురళీ మోహన్ , సంబందిత సేల్స్ అధికారులు పాల్గొన్నారు.

## తెదాపా మండల అధ్యక్షులు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో
### తహసిల్దార్ కార్యాలయానికి వాటర్ ఫ్రిజ్ డొనేట్



వేలేరుపాడు, ప్రభాత వార్త : వేలేరుపాడు మండలం తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ అమరవరపు.అశోక్ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ ఆఫీస్ కి కూలింగ్ వాటర్ ఫ్రిజ్ డొనేట్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో తెదాపా మండల అధ్యక్షులు అమరవరపు. అశోక్, సూరా.శ్రీరాములు, మాజీ జడ్పీటిసి శాఖమూరి. సంజీవులు, కట్టం.రాంబాబు, పాలడుగుల.వెంకటేశ్వర్లు, అడపా. శ్రీను, కోటివల్లి. ముత్యాలరావు, కుకునూరు.రాంబాబు, కరటూరి. రాధాకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో ఉంగుటూరు శాసనసభ్యులు పి ధర్మరాజు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త :చిన్న వెంకన్న ఆలయానికి మంగళవారం ఉదయం ఉంగుటూరు శాసనసభ్యులు పెనుమత్స ధర్మరాజు విచ్చేశారు. వారికి ఆలయ అర్చకులు అధికారులు తూర్పు గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. ముఖమండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి ప్రసాదాలను జ్ఞాపికను అందించారు. ఈ క్రమంలో ఆలయ సిబ్బంది కూటమి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## డైల్ యువర్ డిఎమ్ కార్యక్రమం

అత్తిలి – మార్చి 25 ( ప్రభాత వార్త ):26 న బుధవారం ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు డయల్ యువర్ డి. యమ్. ప్రోగ్రామ్ జరుగుతుందని డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ తెలిపారు. హైదరాబాద్, తిరుపతి, విజయవాడ సర్వీస్ లపై తమ సూచనలు ఫిర్యాదులు తెలియపరచాలని అన్నారు. తణుకు డిపో పరిసర ప్రాంత ప్రయాణికులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు,99592 25484 నెంబర్ కి ఫోన్ చేసి మరింత మెరుగైన సేవలు అందించే నిమిత్తం సలహాలు, సూచనలు ఇచ్చి డిపో అభివృద్ధి కి సహకరించాలని డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ కోరారు.

# కార్గో ఏజెంట్ల సమావేశం



అత్తిలి – మార్చి 25 ( ప్రభాత వార్త ):తణుకు డిపో మేనేజర్ కార్యాలయం లో డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ ఆధ్వర్యంలో పశ్చిమ గోదావరి, ఏలూరు కార్గో కమర్షియల్ మేనేజర్ జి.వల్లీశ్వర సుబ్బారావు తణుకు పట్టణ పరిసర ప్రాంత గ్రామాల కార్గో పార్శిల్స్, కొరియర్స్ బుకింగ్ ఏజెంట్ లకు సమావేశం నిర్వహించారు. కార్గో అభివృద్ధి కి సలహాలు, సూచనలు ఇచ్చారు. గత రెండు రోజులనుండి తణుకు డిపో తిరుపతి, హైదరాబాద్ బస్ లు తణుకు పట్టణం లోనుండి వెళుతున్నాయని పట్టణం లోని ఏజెంట్ లు అందరు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కేవలం 2000 డిపాజిట్ తో కార్గో, టికెట్ బుకింగ్ ఏజెంట్ లు గా పనిచేయుటకు అవకాశం ఇస్తున్నామని తెలిపారు. తణుకు పట్టణ, పరిసర గ్రామాలలో ఆసక్తి కలిగిన వారు తణుకు డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పేక్ లాల్ సెల్ నెంబర్ 9849169396 ని సంప్రదించాలని కోరారు. హైదరాబాద్ తదితర దూరప్రాంతాలకు కంటైనర్ సదుపాయం ఉందని పెద్ద పెద్ద సామాగ్రి, ఇంటి సామాగ్రి, వ్యాపార, వ్యవసాయ అవసరాలకు ఈ కంటైనర్ సేవలు ఉపయోగించుకోవాలని డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ కమర్షియల్ మేనేజర్ సుబ్బారావు తెలిపారు.

# సారా పట్టివేత
# బెల్లం ఊట ధ్వంసం



చాట్రాయి, మార్చి 25, ప్రభాతవార్త : చాట్రాయి మండలం,పోతనపల్లి చిన తండాలో జరిపిన దాడులలో 300 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి నేరస్తలం నుండి పారిపోయిన ధరావతు బద్రు పై కేసు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ.మస్తానయ్య తెలిపినారు. ఏలూరు జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ సి. హెచ్.అజయ్ కుమార్ సింగ్ వారి ఆధ్వర్యములో ఎన్ఫోర్స్మెంట్ టీం జరిపిన దాడులలో చింతలపూడి మండలం, నాగిరెడ్డిగుడెం గ్రామమునకు చెందిన భుక్యా ప్రసాద్, చాట్రాయి మండలం చీపురుగూడెం గ్రామమునకు 20 లీటర్ల నాటు సారాయిని హీరో హొండా బైక్ పై తరలిస్తుండగా అదుపులోనికి తీసుకోని కేసు నమోదు చేయడంతో పాటు అదే వ్యక్తికి చెందిన 300 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి ఇతనికి బెల్లం సప్లై చేస్తున్న చింతలపూడి గ్రామమునకు చెందిన వైష్ణవి ట్రేడర్స్ అయిన కేసేట్టి ప్రసాద్ అను అతనిపై కేసు నమోదు చేసినట్లు ఏలూరు జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ సి. హెచ్.అజయ్ కుమార్ సింగ్ తెలిపారు. ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ పి.యస్.డి.భోగేశ్వర రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లల సంరక్షణ కోసం ఫోక్సో చట్టం





భీమవరం మార్చి 25 ప్రభాతవార్త : “18 సం. లోపు పిల్లల సంరక్షణ కొరకు ఏర్పడిన చట్టమే పోక్సో చట్టమని, లైంగిక వేధింపులకు గురవుతున్న పిల్లలు ధైర్యంగా ఉండి టీచర్ల దృష్టికి గానీ, తల్లిదండ్రుల దృష్టికి గానీ తీసుకువస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని” భీమవరం 2వ అదనపు జుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ డి. ధనరాజు అన్నారు. రాష్ట్ర మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో భీమవరంఎస్ సి, బిసి గవర్నమెంట్ బాలికల వసతి గృహం లో ఫోక్సో చట్టం పై అవగాహన కల్పించుటకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి యోహాన్ (న్యూటన్), ప్యానల్ న్యాయవాదులు బి.సురేష్ కుమార్, ఎం.బి.భవాని, బి.లోకేశ్వరరావు, పారా లీగల్ వాలంటీర్లు జె.ఎస్.సుధామ, వి.శ్రీలక్ష్మి, పి.సూర్యనారాయణ, చాంద్ బాషా, హాస్టల్ వార్డెన్లు సీహెచ్.భానుమణి, జి.శ్యామల, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## 25 మంది పురోహితులకు 25 కేజీల చొప్పున బియ్యం అందజేత



భీమవరం మార్చి 25 ప్రభాతావార్త : మానవసేవయే మాధవసేవ అని, తోటివారికి సహాయం చేయడం భగవత్ సేవతో సమానమని ప్రముఖ సినీ దర్శకులు కృష్ణవంశీ (శ్రీ ఆంజనేయం ఫేమ్ ) అన్నారు. భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీపద్మావతి వెంకటేశ్వర స్వామి మందిరంలో అల్లం రమేష్, వాణి దంపతుల 25వ వివాహ వార్షికోత్సవం సందర్బంగా 25 దేవాలయాల పురోహితులకు 25 కేజీల చొప్పున 25 బస్తాల బియ్యం (625 కేజీలు) ను కృష్ణవంశీ చేతుల మీదుగా అందించారు. అయన మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని, సమాజ సేవ చేయడం నైతిక బాధ్యత అని అన్నారు. మందిర అధ్యక్షులు కంతేటి వెంకటరాజు మాట్లాడుతూ పట్టణానికి చెందిన అల్లం రమేష్ దంపతుల సహకారంతో 25 మంది పురోహితులకు 25 కేజీల చొప్పున 25 బియ్యం బస్తాలను, నిత్యావసర సరుకులను అందించామని అన్నారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, కుక్కల బాల, సరిపిడకల రామారావు, జనపాటి మధుసూదన్ రావు, శ్రీనివాసాచార్యులు, కడలి వెంకటేశ్వరరావు, కడలి ఫణి, మహిళలు పాల్గొన్నారు.

# ధర్మాజీ గూడెం మసీదులో రంజాన్ తోహాఫా



లింగపాలెం మార్చ్ 25 ప్రభాతవార్త.... పవిత్రమైన రంజాన్ నెలను పురస్కరించుకునిఈరోజు అనగా 25/3/25న జమాత్ ఇస్లామీ హింద్ శాఖ ధర్మాజీ గూడెంవారు గ్రామ ముస్లిం పేద, వితంతు,అనాధ మహిళలకు పురుషులకు చీరలు, జాకెట్లు,లుంగీలు, చొక్కా బిట్లు, బిలాల్ మసీదు వద్ద పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ వెంకన్న గారి చేతుల మీదుగా అర్హులందరికీ అందించబడినవి. ఇందు దాదాపు 70 మందికి ఈ కార్యక్రమము లో లబ్ధి చేకూర్చబడినది. ఈ సేవా కార్యక్రమం గత 40 సంవత్సరాల నుండి జమాతే ఇస్లామి హింద్ ధర్మాజీగూడెం శాఖ బిలాల్ మస్జిద్ కమిటీ ద్వారా నిర్వహించబడుచున్నది ఈ కార్యక్రమంలో ఆర్థికంగా సహకరించిన దాతలు అందరికీ కృతజ్ఞతలు మరియు ఈ కార్యక్రమం నిర్వహించే భాగ్యం కలిగించిన అల్లాహ్ కు కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో ఎండి అక్బర్అలీ. గ్రామ ముస్లిం పెద్దలు ముతవల్లి గౌస్ తాహెర్ సెక్రటరీ 7 సయ్యద్ బాజీ, మసీదు ఇమాం తౌఫిక్ షరీఫ్, సుభాని,నాగులు,మస్తాన్ ,సాధిఖ్ బ్యాంకు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు

# సేవా కార్యక్రమాలతో రామ్ చరణ్ తేజ పుట్టినరోజు వేడుకలు

భీమవరం మార్చి 25 ప్రభాతవార్త : సినీ నటులు మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ తేజ పుట్టినరోజు వేడుకలను మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో మూడురోజులపాటు సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తున్నామని టౌన్ వైడ్ మెగా ఫాన్స్ అధ్యక్షుడు చల్లా రాము అన్నారు. మంగళవారం బివి రాజు కళాశాల రోడ్డులోని శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో పూజ కార్యక్రమాలను పుట్టినరోజు వేడుకలను ప్రారంభించారు.

# పారిజాత గిరి హుండీ ఆదాయం లెక్కింపు



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెం లోని గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీల లెక్కింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. హుండీ ఆదాయం లెక్కింపు పర్యవేక్షకులుగా శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ ఆర్ వి చందన సమక్షంలో ఆదాయం లెక్కింపు జరిగింది.90 రోజులకు గాను రూ. 10,65,862 లు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి మానికల రాంబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయవాడ, ఏలూరు రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్, కామయ్యపాలెం, పుట్లగట్ల గూడెం, జంగారెడ్డిగూడెం సేవా

# 'నీలఖి'కి యంగ్ సెన్సేషన్ అవార్డ్

'బ్యూటీ' చిత్రంతో నీలఖి త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. ఈ సినిమాను గీతా సుబ్రమణ్యం, హలో వరల్డ్ ఫేమ్ వర్ధన్ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో అంకిత్ కొయ్య, నీలఖి హీరో హీరోయిన్లుగా నటించారు. నీలఖి తెలుగులోకి పరిచయం కాక ముందే ఒడిశాలో తన సత్తాను చాటుకుంటున్నారు. ఒడిశాలో నంబర్ వన్ ఛానెల్ అయిన తరంగ్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన తరంగ్ సినీ ఉత్సవ్ కార్యక్రమంలో యంగ్ సెన్సేషన్ ఆఫ్ ది ఇయర్ డెబ్యూ ఫీమేల్ కేటగిరీలో నీలఖికి అవార్డు వచ్చింది. ఇక తెలుగులోనూ నీలఖి తన మార్క్ వేసుకుంటారని బ్యూటీ టీం ఎంతో నమ్మకంగా ఉంది. ఇప్పటికే రిలీజ్ చేసిన బ్యూటీ పోస్టర్లు, టీజర్‌లో నీలఖి అందరినీ ఆకట్టుకున్నారు. ఎమోషన్స్ పండించడంలోనూ నీలఖి పర్ఫామెన్స్ బాగుందని టీం ఇదివరకే చెప్పేసింది. ఇక బ్యూటీ సినిమాతో నీలఖి తెలుగులోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నారు. త్వరలోనే బ్యూటీ చిత్రం థియేటర్లోకి రానుంది. వానరా సెల్యులాయిడ్ బ్యానర్ మీద మారుతి టీం ప్రొడక్ట్‌తో కలిసి జీ స్టూడియోస్ సమర్పిస్తున్న చిత్రం బ్యూటీ. ఈ మూవీకి అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కేఆర్ బన్సాల్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.



# 'రాబిన్‌హుడ్' ఫన్ ఎంటర్‌టైనర్

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్‌తో నిర్మించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకీ కుడుముల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. **రాబిన్‌హుడ్ జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది?** భీష్మ సినిమా తర్వాత చిరంజీవి కోసం ఒక కథ అనుకున్నాను. ఆయనకి ఫస్ట్ ఐడియా చెప్తే చాలా ఎక్సైట్ అయ్యారు. నేను చిరంజీవికి ఫ్యాన్ బాయ్‌ని. చాలా అద్భుతంగా ఉండాలని స్టోరీ, స్క్రీన్ ప్లే డెవలప్మెంట్‌కి చాలా సమయం తీసుకుని చేశాను, అయితే ఎక్కడో ఓ దగ్గర చిరంజీవిని సాటిస్ఫై చేయలేకపోయాను. మేము అనుకున్న లాగా అది అవ్వలేదు. మరో కథతో వస్తానని చెప్పాను. **భీష్మ తర్వాత నితిన్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** భీష్మ సినిమాతో మా మధ్య కంఫర్టబుల్ జర్నీ వచ్చింది. నేను అంతకుముందే అ ఆ సినిమాకి అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేశాను. అప్పటి నుంచి నితిన్ అన్నతో మంచి పరిచయం ఉంది. రాబిన్‌హుడ్ జర్నీ కూడా వండర్ఫుల్‌గా జరిగింది.




**ఇందులో హీరో క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఇందులో హీరో మాన్యుపులేటర్. ఫిజికల్ స్ట్రెంత్ కంటే మెంటల్ స్ట్రెంత్ స్ట్రాంగ్ అని నమ్మేపర్సన్. సినిమాల్లో ఫస్ట్ 20 మినిట్స్ క్యారెక్టర్ ఇంట్రడక్షన్ చేయడానికి రకరకాల గెటప్స్ అలరిస్తాయి. 20 నిమిషాల తర్వాత కథ మారిపోతుంది. చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ఈ సినిమానితిన్ కెరీర్‌లో, నా కెరీర్‌లో బెస్ట్ మూవీ అవుతుందని నమ్మకం ఉంది. సినిమా అంతా రెగ్యులర్ ఇంట్రవెల్స్‌లో ఫన్ ఉంటుంది. ఫ్యామిలీ అంతా కలిసి చూడదగ్గ ఎంటర్టైనర్ ఇది. **డేవిడ్ వార్నర్ పాత్ర గురించి?** ఇందులో ఒక క్యామియో రోల్ ఇంటర్నేషనల్ స్టార్ చేస్తే బాగుంటుందని అనుకున్నాను. నిర్మాతలు ఎవరని అడిగినప్పుడు డేవిడ్ వార్నర్ అని చెప్పాను. నాకు క్రికెట్ చాలా ఇష్టం. అలాగే డేవిడ్ వార్నర్ ఆట కూడా ఇష్టం. అయితే ఇది సాధ్యమవుతుందని అనుకోలేదు. నిర్మాత రవి చాలా సీరియస్‌గా ట్రై చేసి మీటింగ్ అరేంజ్ చేశారు. నేను చాలా సర్ప్రైజ్అయ్యాను. వార్నర్‌ని ఢిల్లీలో కలిసి ప్రజెంటేషన్ ఇచ్చాను. ఆయన కూడా చాలా ఎక్సైట్ అయ్యారు. **రాజేంద్రప్రసాద్ క్యారెక్టర్ గురించి?** ఈ సినిమాలో రాజేంద్ర ప్రసాద్‌ది చాలా ఇంపార్టెంట్ రోల్. ఆయన సెక్యూరిటీ ఏజెన్సీ నడుపుతుంటారు.




# 'జయహో రామానుజ' సాంగ్స్ రిలీజ్ ఈవెంట్

లయన్ డా.సాయి వెంకట్ నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా "జయహో రామానుజ". ఈ చిత్రాన్ని సుదర్శనం ప్రొడక్షన్స్‌లో సాయిప్రసన్న, ప్రవల్లిక నిర్మిస్తున్నారు. అమెరికా నటి జో శర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా, సుమన్, ప్రవల్లిక ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా త్వరలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, సంస్కృత భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా ఈ చిత్ర సాంగ్స్ రిలీజ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ముత్యాల రాందాస్ మాట్లాడుతూ, లయన్ సాయి వెంకట్ నాకు మంచి మిత్రులు. ఆయన జయహో రామానుజ వంటి గొప్ప సినిమాను రూపొందించడం సంతోషంగా ఉంది. పాన్ ఇండియా భాషల్లో తెలుగు, తమిళ, మలయాళ,కన్నడ, హిందీ, సంస్కృతంలో ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారంటే ఇది చిన్న సినిమా అనకూడదు. ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేయడంలో మా వంతు సపోర్ట్ చేస్తాం. జయహో రామానుజ సాయి వెంకట్‌కు మంచి పేరు తీసుకు రావాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత, సినీ జర్నలిస్ట్ సురేష్ కొండేటి మాట్లాడుతూ, "జయహో రామానుజ" సాంగ్స్ లాంచ్‌లో పాల్గొనడం సంతోషంగా ఉంది. ఈ సినిమా మంచి విజయం సాధించి సాయి వెంకట్‌కి గొప్ప పేరు తీసుకురావాలని కోరుకుంటున్నా. పుట్టిన రోజు జరుపుకుంటున్న సాయివెంకట్‌కి శుభాకాంక్షలు అందిస్తున్నా అన్నారు. సింగర్ పద్మ మాట్లాడుతూ, "జయహో రామానుజ" చిత్రంలో నేను పాట పాడాను. ఈ పాట పాడమని సాయి వెంకట్ ఎంకరేజ్ చేశారు. సింగర్ కావాలనే నా కల ఈ చిత్రంతో తీరింది. మీరంతా "జయహో రామానుజ" చిత్రానికి పెద్ద సక్సెస్ఇస్తారని కోరుకుంటున్నా అన్నారు. దర్శకుడు, హీరోడా.లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ, మన తెలుగు రాష్ట్రాల్లో రామాను జాచార్యుల గురించి పెద్దగా తెలియదు. కానీ తమిళనాట ప్రతిఒక్కరికీ ఆయన ఎవరో తెలుసు. చినజీయర్ స్వామి సమతామూర్తి విగ్రహాన్ని మన దగ్గర ప్రధాని, రాష్ట్రపతి వంటి పెద్ద వాళ్లు వచ్చి ఆవిష్కరించినప్పుడు తెలుగు రాష్ట్రాల వారికి బాగా ఆయన గురించి తెలిసింది. తెలుగు ప్రజలకు రామానుజాచార్యుల వారి గొప్పదనం తెలియజేసే ప్రయత్నంలోనే ఈ చిత్రాన్ని రూపొందించాను. వెంకటేశ్వర స్వామికే గురువు లాంటి వారు రామానుజులు. వెంకటేశ్వరుడికి శంఖు చక్రాలు రామానుజాచార్యుల వారే బహూకరించారు. కమల్ హాసన్ సోషల్ మూవీలో 10 పాత్రలు చేశారు. కానీ పౌరాణికంలో ఎవరూ 11 పాత్రల్లో నటించలేదు. నేను "జయహో రామానుజ" చిత్రంలో 11 పాత్రలు చేసి వరల్డ్ రికార్డ్ క్రియేట్ చేస్తున్నా. ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయండి అని మిత్రులు ఇచ్చిన సలహాతో తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ, సంస్కృతంతో పాటు మిగతా ప్రపంచ భాషల్లో రిలీజ్ చేయబోతున్నాం. నా బర్త్ డే సందర్భంగా సాంగ్స్ రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. ఈ క్రమంలో నాకు నా మిత్రులు ముత్యాల రాందాస్‌తో పాటు ఇతర ఫ్రెండ్స్ డిస్ట్రిబ్యూషన్‌లో సపోర్ట్ చేస్తున్నారు. నా కూతురు ప్రవల్లిక సినిమా నిర్మాణంలో ఎంతో పట్టుదలగా పనిచేస్తోంది.



# 'హోం టౌన్' ట్రైలర్ లాంచ్

ఆహా సబ్ స్క్రైబర్స్ కోసం వస్తున్న మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ హోం టౌన్. మన ఇంటి చుట్టు అల్లుకున్న జ్ఞాపకాలు, బంధాల నేపథ్యంతో ఈ వెబ్ సిరీస్ రూపొందింది. రాజీవ్ కనకాల, ఝాన్సీ, ప్రజ్వల్ యాద్మ, సాయిరామ్, అనీ, అనిరుధ్, జ్యోతి కీలక పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్‌కు శ్రీకాంత్ రెడ్డి పల్లే దర్శకత్వం వహించారు. నవీన్ మేడారం, శేఖర్ మేడారం నిర్మించారు. ఏప్రిల్ 4వ తేదీ నుంచి హోం టౌన్ వెబ్ సిరీస్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్‌కు రాబోతోంది. ఈ వెబ్ సిరీస్ ట్రైలర్‌ను హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేశారు. హోం టౌన్ ట్రైలర్ తనకు బాగా నచ్చిందని చెప్పిన విజయ్..వెబ్ సిరీస్ టీమ్‌కు తన బెస్ట్ విశెస్ అందించారు. హోం టౌన్ వెబ్ సిరీస్ ట్రైలర్ ఎమోషన్, ఎంటర్ టైన్‌మెంట్‌తో ఆకట్టుకుంది. ఉపాధి కోసం సొంతూర్లను వదిలి వచ్చినా, ఆ జ్ఞాపకాలను మాత్రం మర్చిపోలేం. మళ్లీ ఆ జ్ఞాపకాలను గుర్తు చేసేలా ట్రైలర్ ఉంది. జ్యోతి ఫొటో స్టూడియో జీవనోపాధిగా ఉన్న రాజీవ్ కనకాల..తన కొడుకు శ్రీకాంత్ (ప్రజ్వల్ యాద్మ)ను విదేశాల్లో చదివించి గొప్ప స్థాయిలో చూడాలనుకుంటాడు. కానీ శ్రీకాంత్ ఫ్రెండ్స్‌తో సరదాగా గడిపే ఓ సగటు మధ్య తరగతి కుర్రాడు, అతనికి చదువుల మీద శ్రద్ధ ఉండదు. ఇక్కడే కుటుంబంలో సంఘర్షణ ఏర్పడుతుంది. తండ్రి కోరుకున్నట్లు శ్రీకాంత్ విదేశాల్లో చదివేందుకు ఒప్పుకున్నాడా లేదా, కొడుకును విదేశాల్లో చదివించేందుకు మధ్య తరగతి తండ్రి ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాడు అనేది హోం టౌన్ వెబ్ సిరీస్ ట్రైలర్ లో ఆసక్తికరంగా చూపించారు. ఝాన్సీ, అనీ, రాజీవ్ కనకాల, ప్రజ్వల్ యాద్మ తమ పర్ ఫార్మెన్స్ లతో ఆకట్టుకున్నారు. ఈ సిరీస్ కు దేవ్ దీప్ గాంధీ కుండు సినిమాటోగ్రాఫర్ కాగా...సురేష్ బొబ్బిలి సంగీతాన్ని అందించారు.




# స్ట్రాంగ్ కంటెంట్‌తో 'సీతన్నపేట గేట్'

వేణుగోపాల్, 8పీఎం సాయి కుమార్, పార్థు, రఘుమారెడ్డి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "సీతన్నపేట గేట్". ఈ చిత్రాన్ని వైఎంఆర్ క్రియేషన్స్, ఆర్ఎస్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. వై రాజ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. మాస్‌యాక్షన్ ఎంటర్ టైనర్ కథతో రూపొందిన "సీతన్నపేట గేట్" సినిమా ఏప్రిల్ 4వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రెస్ మీట్‌ను హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వై రాజ్ కుమార్ మాట్లాడుతూ, మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే అని కార్ల్ మార్క్స్ చెప్పినట్లు మన సమాజంలో చాలా వరకు మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగానే ఉంటున్నాయి. కొన్నిసార్లు ఇవి అక్రమ సంబంధాలుగా మారుతున్నాయి. ఇలాంటి కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా సీతన్నపేట గేట్ సినిమాను రూపొందించాను. ఇప్పుడున్న ట్రెండ్‌కు సరి పోయేలా మాస్, యాక్షన్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమా తెరకెక్కింది అన్నారు. హీరో వేణుగోపాల్ మాట్లాడుతూ, సీతన్నపేట గేట్ సినిమాలో హీరోగా నటించే అవకాశం ఇచ్చిన మా ప్రొడ్యూసర్ ఆర్ శ్రీనివాస్, మా డైరెక్టర్ రాజ్ కుమార్‌కి థ్యాంక్స్. ఈ సినిమాలో నేను చాలా మాస్ రా అండ్ రస్టిక్‌క్యారెక్టర్‌లో కనిపిస్తాను. చాలా స్ట్రాంగ్ ఎమోషన్ ఉన్న క్యారెక్టర్ ఇది. ఈ క్యారెక్టర్‌తో తెలుగు ఆడియెన్స్‌కు దగ్గరవుతానని ఆశిస్తున్నా. ఏప్రిల్ 4న థియేటర్స్‌లోకి వస్తున్న మా సినిమాను ఆదరిస్తారని కోరుకుంటున్నా అన్నారు. డైలాగ్ రైటర్ బయ్యవరపు రవి మాట్లాడుతూ, సీతన్నపేట గేట్ సినిమాకు డైలాగ్స్ రాయమని డైరెక్టర్ రాజ్ కుమార్ నన్ను అప్రోచ్ అయినప్పుడు ఈ కథ చాలా యూనిక్‌గా అనిపించింది. వందలఏళ్ల క్రితమే కార్ల్ మార్క్స్ మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలే అని చెప్పాడు. కానీ ఈ కథలో ఈ ఆర్థిక సంబంధాలు కొన్ని సందర్భాల్లో అక్రమ సంబంధాలుగా ఎలా మారుతున్నాయో దర్శకుడు చూపించారు అన్నారు. యాక్టర్ కట్టప్ప మాట్లాడుతూ, సీతన్నపేట గేట్ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ రాజ్ కుమార్‌కి నిర్మాత శ్రీనివాస్‌కి థ్యాంక్స్. మా ఈవెంట్‌లో పాల్గొన్న సముద్రకి థ్యాంక్స్. ఆయన దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నా అన్నారు. డీవోపీ యోగి రెడ్డి మాట్లాడుతూ, సీతన్నపేట గేట్ సినిమా డీవోపీగా నాకు మొదటి మూవీ. ఈ సినిమా కోసం ఒక డిఫరెంట్ కలర్‌లో సినిమాటోగ్రఫీ ఉండాలని మేము ప్లాన్ చేశాం. మూవీ చేసేప్పుడు డైరెక్టర్ నుంచి కంప్లీట్ సపోర్ట్ లభించింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర కాస్ట్ అండ్ క్రూ మెంబర్స్ పాల్గొన్నారు. నటీనటులు: వేణుగోపాల్, 8పీఎం సాయి కుమార్, పార్థు, రఘుమారెడ్డి, యశ్వన్, గంగాధర్, సురభి తివారి, కస్లాయ్ చౌదరి, అనూష జైన్, సుదీక్ష ఝా, తదితరులు.




# కెవిఎన్ ప్రొడక్షన్స్ 'జన నాయగన్'

దళపతి విజయ్ చివరి సినిమా 'జన నాయగన్' జనవరి 9, 2026న విడుదల కాబోతోందని మేకర్లు అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి హెచ్. వినోద్ దర్శకత్వం వహిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దళపతి విజయ్ సినీ ప్రయాణానికి నివాళిలా ఈ చిత్రం ఉంటుందని మేకర్లు ఇది వరకు చెప్పేశారు. తాజాగా రిలీజ్ డేట్ ప్రకటించి మరింతగా హైప్ క్రియేట్ చేశారు. దళపతి విజయ్ నటిస్తున్న ఈ జన నాయగన్ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి బరిలోకి దించుతున్నారు. సంక్రాంతి సందడి మొదలయ్యే కంటే ముందే బాక్సాఫీస్ వద్ద విజయ్ సందడి షురూ కానుంది. కోలీవుడ్‌లో పొంగల్ అంటే విజయ్ సాధించిన రికార్డులు, వసూళ్ల వర్షం అందరికీ గుర్తుకు వస్తుంటుంది. ఇక చివరగా ఇలా సంక్రాంతి బరిలోకి విజయ్ వచ్చి రికార్డులు సునామీని సృష్టించబోతోన్నారని అందరికీ అర్థమై ఉంటుంది. విజయ్ బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లకు మంచి స్పందన వచ్చింది. స్టైలీష్ లుక్‌లో విజయ్ తన ఫ్యాన్స్‌ను ఇట్టే కట్టిపడేశారు. ఫార్స్ ఫిల్మ్ ద్వారా ఓవర్సీస్‌లో ఈ మూవీని భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు. ఇక విజయ్ నటించే చివరి చిత్రం అవ్వడంతో చెన్నై నుంచి చికాగో.. ముంబై నుంచి మెల్‌బోర్న్ వరకు అభిమానుల్లో అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ప్రస్తుతం కేవీఎన్ ప్రొడక్షన్స్ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్', 'జన నాయగన్' వంటి భారీ చిత్రాల నిర్మాణంలో బిజీగా ఉంది.




# 'షష్టిపూర్తి' సాంగ్ విడుదల

రూపేష్ కథానాయకుడిగా, నిర్మాతగా మా ఆయి ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న సినిమా షష్టిపూర్తి. రాజేంద్ర ప్రసాద్, అర్చన ప్రధాన పాత్రధారులు. ఆకాంక్ష సింగ్ కథానాయిక. పవన్ ప్రభ దర్శకుడు. ఈ చిత్రానికి మేస్ట్రో ఇళయరాజా సంగీత దర్శకుడు. ఆయన సంగీతంలో తొలిసారి ఆస్కార్ పురస్కార గ్రహీత ఎంఎం కీరవాణి పాట రాయడం విశేషం. ఆస్కార్ అవార్డు విజేతగా నిలిచిన తర్వాత కీరవాణి రాసిన తొలి గీతం కూడా ఇదే కావడం విశేషం. ఇద్దరు దిగ్గజ సంగీత దర్శకుల కలయికలో రూపొందిన ఖిఏదో ఏ జన్మలోదోఖి అంటూ సాగే గీతాన్ని ఈ రోజు ప్రఖ్యాత సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు పవన్ ప్రభ మాట్లాడుతూ, మేం ఇళయరాజా గారి దగ్గరకు పాటల రికార్డింగ్ కోసం చెన్నై వెళ్లాం. రెండు పాటలకు బాణీలు అందించారు. సెకండ్ సాంగ్ రికార్డింగ్ టైంలో మూడో పాట కూడా తీసుకోవచ్చు కదా, మళ్ళీ రావడం ఎందుకని రాజా గారు చెప్పారు. సందర్భం చెప్పిన తర్వాత ఆయనొక బాణీ ఇచ్చారు. రెగ్యులర్ టైపు సాంగ్ కాదది. ఆ పాటలో కథ చెప్పాలి. ఆ అమ్మాయి జీవితంలో జరిగిన విషయాలు చెబుతున్నట్టు ఉండాలి. అలాగే, ప్రేమిస్తున్న వ్యక్తికి ఆ అమ్మాయి తాను ఇలా ఉండబోతున్నానని చెప్పాలి. అప్పటికి రెహమాన్, చైతన్య ప్రసాద్‌పాటలు రాశారు. వాటిలో వాళ్ళ స్టైల్ వినబడుతోంది. కొంచెం కొత్తగా వెళదామని అనుకున్నాను. కీరవాణిలో చమత్కారమైన రైటర్ ఉంటారు. ఆయనరాస్తే అందరికీ అర్థమయ్యేలా, సాహిత్య విలువలతో, క్యాచీగాఉంటుందని అనిపించింది. మెల్లగా నా మనసులో మాటను రూపేష్‌కి చెప్పాను. ఆ తర్వాత చైతన్య ప్రసాద్ చెవిలో వేశా. ట్రై చేద్దామని ఆసక్తి చూపించారు. అప్పుడు ఆ తర్వాత మరో ఆలోచన లేకుండా కీరవాణిని సంప్రదించాం. ఆయనకు చైతన్య ప్రసాద్ ఫోన్ చేశారు. వేరే సినిమా రీ రికార్డింగ్ చేయడం కోసం ఆయన చెన్నైలో ఉన్నారు. వెంటనే కలిసి షష్టిపూర్తిలో పాట రాయమని అడిగాం. రాజాకి చెప్పారా? అని కీరవాణి అడిగారు. మీరు ఓకే అంటే చెబుదామని చెప్పాను. బాణీ అడిగారు. పల్లవి రాసి పంపిస్తానని, నచ్చితే పాట రాస్తానని అన్నారు. కీరవాణి దగ్గర నుంచి రాజా స్టూడియో దగ్గరకు వెళ్లే సరికి పల్లవి వచ్చింది. నభూతో న భవిష్యత్. అంత అద్భుతంగా రాశారు. అనన్యా భట్ కూడా పాటను అద్భుతంగా పాడారు. రాజా బాణీలో కీరవాణి సాహిత్యం, అనన్యా భట్ గాత్రం కలిసి పాట అద్భుతంగా వచ్చింది అని అన్నారు.



# '$28^0$సి' ట్రైలర్ సూపర్

పొలిమేర చిత్రం విజయంతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు డా. అనిల్ విశ్వనాథ్. ఆయన దర్శకత్వం వహించిన మొదటి సినిమా $28^0$సి ఏప్రిల్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఎమోషనల్‌గా సాగే అద్భుతమైన ప్రేమ కథతో తెరకెక్కిన ఈ చిత్రంలో నవీన్ చంద్ర హీరోగా నటించగా, షాలినీ వడ్నికట్టి హీరోయిన్‌గా కనిపించనుంది. $28^0$సి చిత్రాన్ని వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రొడ్యూసర్ సాయి అభిషేక్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య మ్యూజిక్ నిరంజన్ మాట్లాడుతూ, $28^0$సి సినిమా ఏప్రిల్ 4న రిలీజ్‌కు రెడీ అవుతున్న సందర్భంగా మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. ఆదిత్య మ్యూజిక్ ద్వారా ఈ సినిమా సాంగ్స్ రిలీజై మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటున్నాయి. సినిమా కూడా సూపర్ హిట్ కావాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత సాయి అభిషేక్ మాట్లాడుతూ, $28^0$సి సినిమా గురించి మాట్లాడాలంటే ఎమోషనల్ అవుతాము. ఈ సినిమాను 2018లో స్టార్ట్ చేశాం. ఆ తర్వాత ఓటీటీకి ఇవ్వాలనే ప్రపోజల్స్ వచ్చాయి. కోవిడ్ టైమ్‌లో సినిమాను రిలీజ్ చేయలేకపోయాం. అయితే మా సినిమాను ఓటీటీ కంటే బిగ్ స్క్రీన్ మీదకు తీసుకురావాలనే పట్టుదలగా ఉన్నాం. నాకో ప్రొడ్యూసర్స్ కూడా సపోర్ట్ చేశారు అన్నారు. డైరెక్టర్ డా.అనిల్ విశ్వనాథ్ మాట్లాడుతూ, దర్శకుడిగా నేను చేసిన తొలి సినిమా '$28^0$సి. ఈ సినిమా గురించి మాట్లాడాలంటే ఎంతో ఉద్వేగంగా ఉంది. ప్రతి దర్శకుడికి తన తొలి సినిమా ఇలా చేయాలి అలా చేయాలనే కోరికలు ఉంటాయి. నేనూ ఈ మూవీ కోసం ఎంతో కష్టపడ్డాను. కానీ నేను ఇది నా తొలి సినిమా అని గర్వంగా చెప్పుకోగలను అన్నారు. హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ, $28^0$సి సినిమా మా టీమ్ అందరికీ ఒక ఎమోషనల్ జర్నీ ఇచ్చింది. 2018లో దర్శకుడు అనిల్ విశ్వనాథ్ నాకు ఈ కథ చెప్పాడు. కథ వినగానే ఇంప్రెస్ అయ్యాను. 2019లో సినిమా ఫినిష్ చేసి రిలీజ్‌చేయాలని ప్లాన్‌చేశాం. అయితే కోవిడ్ వల్ల అప్పటి పరిస్థితులు ఎలాఉండేవో మీ అందరికీ తెలుసు. ఓటీటీ ఆఫర్స్ వచ్చినా మా ప్రొడ్యూసర్ సాయిఅభిషేక్ ఇవ్వలేదు. థియేటర్‌లోనే ఈసినిమాను రిలీజ్ చేయాలనిపట్టుదలగా ఉన్నారు. డాక్టర్స్ అయిన ఓజంట ప్రేమకథ.



# అక్రమ వలసదారుల ఏరివేతకు చర్యలు

## ట్రంప్ ప్రకటనతో గ్రీన్‌కార్డు దారుల్లో ఆందోళన




**వాషింగ్టన్, మార్చి 25:** అమెరికాలో అక్రమ వలసదారుల ఏరివేత లక్ష్యంగా డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఈ దిశగా సోషల్ మీడియా ఖాతాలపై దృష్టి పెట్టిన ట్రంప్ ప్రభుత్వం.. ఆ పరిధిని మరింత విస్తరించాలని ప్రతిపాదించింది. దానికింద అమెరికాలో నివసిస్తోన్న గ్రీన్‌కార్డుదారులంతా తమ సోషల్ మీడియా ఖాతాల వివరాలను అప్పగించాల్సి రావొచ్చని తెలుస్తోంది. ఇప్పటికే వీసా దరఖాస్తుదారులు యుఎస్ సిటిజెన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్‌కు తమ ఖాతాల వివరాలను వెల్లడించాల్సి ఉంది. కొత్త ప్రతిపాదన అమెరికాలో చట్టబద్ధంగా నివసిస్తోన్న, శాశ్వత నివాసం, ఆశ్రయం కోరుతున్న వారికీ వర్తిస్తుంది. ఈ ప్రక్రియ మెరుగైన గుర్తింపు ధ్రువీకరణను సాధ్యం చేస్తుందని, దేశ భద్రతకు సంబంధించిన ముప్పును నివారించేందుకు దోహదం చేస్తుందని అమెరికా ప్రభుత్వం గత నోటీసుల్లో పేర్కొంది.

గ్రీన్‌కార్డు పొందినంత మాత్రాన వారికి అమెరికాలో ఎల్లకాలం ఉండిపోయే హక్కు లేదు అంటూ అగ్రరాజ్య ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు లక్షల మంది వలసదారుల్లో, ముఖ్యంగా భారత సంతతి వారిలో గుబులు రేపుతోంది దీనికి అనుగుణంగానే గత కొన్ని వారాలుగా అమెరికా తమ వలస చట్టాలను కఠినతరం చేయడం వలసదారుల్లో ఆందోళనను పెంచుతోంది ఇక తాజా ప్రతిపాదన కింద.. అమెరికా విధానాలు విమర్శించేవారు ఆ దేశాన్ని తమ నివాసంగా మార్చుకోకుండా నిరోధించే వీలు కలుగుతుంది. అమెరికాలో చట్టబద్ధంగా నివసిస్తూ, యుఎస్-భారత్ సంబంధాల్లో చురుకైన పాత్ర పోషిస్తోన్న పలువురు భారత సంతతి వ్యక్తులపై ఈ ప్రతిపాదనలు ప్రభావం చూపేలా ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే రాజకీయ అంశాలపై స్వేచ్ఛగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే పరిస్థితి లేకుండా పోతుందనే విమర్శలూ వినిపిస్తున్నాయి. ఇటీవల యుఎస్ ఇమిగ్రేషన్ అటార్నీ అధికారులు కీలక అడ్వైజరీ జారీ చేశారు. హెచ్-1బి, ఎఫ్-1, గ్రీన్‌కార్డు కలిగిన భారతీయులు ప్రయాణాల్లో అప్రమత్తత పాటించాలని సూచించారు. వీరు అమెరికాలో ప్రవేశించే, నిష్క్రమించే సమయంలో తనిఖీలు మరింత ఎక్కువగా ఉంటాయని, సహనంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా 43 దేశాలకు చెందిన పౌరులు అమెరికాలోకి రాకుండా నిషేధం విధించాలని ట్రంప్ సర్కారు ప్రణాళికలు సిద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్ ఈ ఆంక్షల జాబితాలో లేనప్పటికీ అమెరికా వెలుపల ప్రయాణాలు చేయాలనుకునే భారతీయులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.


జనవరి 20న ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయగానే అమెరికా ప్రజల రక్షణకు సంబంధించిన పలు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేశారు. 'గత నాలుగేళ్లలో అమెరికాలో అక్రమ వలసదారులు పోటెత్తారు. లక్షల మంది సరైన పత్రాలు లేకుండానే మన సరిహద్దులు దాటి దేశంలోకి వచ్చారు. ఆ తర్వాత ఇక్కడ చట్టవ్యతిరేక కార్యకపాలకు పాల్పడుతూ దేశ భద్రత, ప్రజల రక్షణకు ముప్పుగా మారుతున్నారు. అందుకే అక్రమ వలసదారుల కట్టడికి చర్యలు తీసుకుంటున్నాం' అని ట్రంప్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



# లోక్‌సభలో ఆర్థికబిల్లు 2025 ఆమోదం

**న్యూఢిల్లీ, మార్చి 25:** బడ్జెట్‌సమావేశాల్లో కొత్తగా ప్రవేశపెట్టిన ఆర్థికబిల్లు 2025ను లోక్‌సభ ఆమోదించింది. ఈ బిల్లులో తెచ్చిన 35 ప్రభుత్వ సవరణలు కూడా ఆమోదం పొందాయి. వీటిలో ఆన్‌లైన్ వ్యాపారప్రకటనలపై నిషేధించిన ఆరుశాతం డిజిటల్ పన్నుపైనా సవరణలు తెచ్చారు. ఆర్థిక బిల్లును ఆమోదించడం ద్వారా లోక్‌సభలో బడ్జెట్ ఆమోదం ప్రక్రియను పూర్తి చేసినట్లయింది. ఎగువ సభలో ఈ బిల్లు ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. రాజ్యసభ ఆమోదం పొందిన తర్వాత 2025-26 బడ్జెట్‌ప్రక్రియ మొత్తం పూర్తయినట్లు అవుతుంది. కేంద్ర బడ్జెట్ కొతనత సంవత్సరానికిగాను 50.65 లక్షలకోట్లు వ్యయంగాచూపించిన సంగతి తెలిసిందే. ప్రస్తుత సంవత్సరం కంటే అంచనాబడ్జెట్‌లో 7.4శాతం పెరుగుదల నమోదయింది. మూలధన వ్యయం వచ్చే ఆర్థిక సంవత్సరానికిగాను రూ.11.22 లక్షలకోట్లు ఉంటుందని, మొత్తంగా మూలధన వ్యయం 15.48 లక్షలకోట్లుగా కేంద్ర ఆర్తికశాఖ తన పద్దుల్లో చూపించింది. స్థూల పన్నులరాబడి రూ.42.70 లక్షలకోట్లు కాగా రుణాలు ఇతరత్రా సమీకరణల ద్వారా రూ.14.01 లక్షలకోట్లు ఉన్నాయి. బడ్జెట్ పత్రాలప్రకారం కేంద్ర ప్రాయోజిత పథకాలకోసం రూ.5,41,850.21 కోట్లు కేటాయించారు. ఇక కేంద్ర పథకాలకోసం రూ.16.29 లక్షలకోట్లు కేటాయించారు. బడ్జెట్‌లో మూలధనవ్యయం పెరుగుదలకు అనేక కారణాలను పొందుపరిచారు. మార్కెట్ రుణాలకు వడ్డీచెల్లింపులు, ట్రెజరీ బిల్లులు, బాహ్య రుణాలు, చిన్నమొత్తాల పొదుపు, ప్రావిడెంట్ ఫండ్స్, సాయుధ దళాలకు మరింతగా ఎక్కువ నిధులు అవసరం రావడం, మూలధన వ్యయం, ఉపాధి కల్పన పథకానికి మరింతగా కేటాయింపులు వంటివి పెరిగాయని కేంద్రం చెపుతోంది. ఇక రాష్ట్రాల వాటా నిధులు బదలిలీపరంగా రాష్ట్రవాటాలు, గ్రాంట్లు,రుణాలు, కేంద్ర ప్రాయోజితపథకాల నిధులువంటి వాటికోసం రూ. 25,01,284 కోట్లు అవుతాయని అంచనా వేసారు. కొత్త బడ్జెట్‌లో ఆర్థికలోటు4.4శాతంగా ఉంటుంది. ప్రస్తుతం ఈలోటు 4.8శా తం గా ఉంది. ఇక 2025-26 సంవత్సరానికి గాను జిడిపి రూ.3,56,97,923కోట్లుగా అంచనా వే సారు. సవరించిన అంచనాలకంటే 10.1శాతం ఎక్కువగా ఉన్నట్లు బడ్జెట్ పత్రాల్లోనే స్పష్టం చేసారు.

# యుఎస్ అధ్యక్షుడు ట్రంప్‌కు పుతిన్ బహుమానం



**మాస్కో, మార్చి 25:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధాన్ని ఆపి శాంతిని నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో ఓ ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. రష్యా అధ్యక్షుడు పుతిన్ ట్రంప్‌నకు ఓ కానుకను బహూ కరించారట. ఈ విషయాన్ని క్రెమ్లిన్ స్వయంగా ధ్రువీకరించింది. ఇటీవల ట్రంప్ ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ మాస్కోలో పర్యటించారు. ఈ సమయంలో విట్‌కాఫ్‌కు ట్రంప్ చిత్రపటాన్ని ఇచ్చి దాన్ని ట్రంప్‌నకు అందించాలని కోరినట్లు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వివరించారు. విట్‌కాఫ్ గతవారం ఓ ఇంటర్వ్యూలో ఇదే విష యాన్ని పేర్కొంటూ ఆ బహుమతిని అం దమైనదిగా అభివర్ణించారు. 2018లో ట్రంప్ తొలిసారి అధికారంలోకి వచ్చాక పుతిన్ ఒక సాకర్ బంతిని ట్రంప్‌నకు బహూకరించారు.

గతేడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన సంగతి తెలిసిందే. పెన్సిల్వేనియాలో ప్రచారంలో ఉండగా 20 యేళ్ల యువకుడు జరిపిన కాల్పుల్లో.. ట్రంప్ చెవికి స్వల్పంగా గాయమైంది. భద్రతా సిబ్బంది వెంటనే ట్రంప్ చుట్టూ రక్షణగా చేరి.. వేదికపై నుంచి దించి ఆస్పత్రికి తరలించారు. ఆ ఘటన అప్పట్లో సంచలనమైంది. ఆ విషయం తెలుసుకున్న పుతిన్ ట్రంప్ క్షేమం కోసం అప్పుడు ప్రార్థనలు చేశారని ఇటీవల విట్‌కాఫ్ పేర్కొన్నారు. స్థానిక చర్చికి వెళ్లి, మత గురువును కలిసి, అధ్యక్షుడి కోసం ప్రార్థించారని తెలిపారు. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా 30 రోజుల కాల్పుల విరమణను ప్రతిపాదించారు. దీనికి ఉక్రెయిన్ అంగీకరించగా మాస్కో సూత్రప్రాయంగా ఓకే చెప్పింది. ఈ క్రమంలో ఇరు దేశాల అధ్యక్షులతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడారు. ఉక్రెయిన్ ఇంధన, మౌలిక సదుపాయాలపై నెల రోజులపాటు దాడులు నిలిపివేయాలని పుతిన్‌కు సూచించగా ఆయన అంగీకరించారు. అయితే, ఒప్పందం జరిగిన జరిగిన కొన్ని గంటలకే అది ఉల్లంఘనకు గురైంది. ఇదిలా ఉండగా సౌదీ అరేబియాలోని జెడ్డాలో కాల్పుల విరమణకు సంబంధించిన చర్చలు ప్రారంభమయ్యాయి. ఈ చర్చల్లో పురోగతి సాధించడం కష్టమని దిమిత్రీ పెస్కోవ్ వ్యాఖ్యానించారు. నల్లసముద్రంలో వాణిజ్య నౌకల భద్రతే తమకు కీలకమన్నారు.

# పరీక్షకోసం బస్సు వెనుకపరుగెత్తిన 12వ తరగతి బాలిక

## వీడియో వైరల్ కావడంతో బస్సు డ్రైవర్, కండక్టర్ల సస్పెన్షన్



**తిరుపత్తూరు, మార్చి 25:** పరీక్షలకు హాజర య్యేందుకాను బస్సుకోసం వేచి ఉన్న 12వ తరగతి విద్యార్థిని బస్సును పట్టుకునేందుకు బస్సువెంట పరుగెత్తిన వైనంపై ప్రభుత్వం తక్షణమే స్పందించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని బస్సు ఆమె ఎక్కేందుకు అనువుగా ఆపకుండా ముందుకు కదలడంతో బస్సును పట్టుకునేందుకు ఆమె బస్సువెంట పరుగులుతీసింది. తమిళనాడులోని కథకొట్టయి ప్రాంతంలో జరిగిన ఈసంఘటన ప్రభుత్వం దృష్టికి రావడంతో డ్రైవర్‌ను వెంటనే సస్పెండ్ చేసింది. బస్సువెనుక పరుగెత్తుతున్న విద్యార్థినిని చూసి ఎట్టకేలకు డ్రైవర్ బస్సు ఆపి ఆమెను ఎక్కించుకున్నప్పటికీ బస్టాప్‌లో పరీక్షల సమయంలో విదార్థినులపట్ల వ్యవహరించిన తీరుపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. మంగళవారం ఉదయం జరిగిన ఈ సంఘటన సోషల్‌మీడియాలో వైరల్ అయింది. వైరల్ అయిన ఈ విడియోను చూసిన రవాణాశాఖ వెంటనే డ్రైవర్ మునిరాజ్‌ను సస్పెండ్ చేసింది. కండక్టర్ అశోక్‌కుమార్‌ను విధులనుంచి తొలగించింది. కండక్టరు కాంట్రాక్టు ఉద్యోగి కావడంతో వెంటనే విధులనుంచి తొలగించింది. ఈ బాలిక నిమ్మియంబట్టు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతోంది. అదే ఆమెకు పరీక్షా కేంద్రం కూడా ఉంది. కొథకొట్టై స్టాప్‌నుంచి మూడు కిలోమీటర్ల దూరం ఉంటుంది. బస్సును ప్రతి స్టాప్‌లోను ఆపాల్సిన బాధ్యత డ్రైవర్‌దేనని ప్రయాణీకులు లేకపోయినా స్టాప్‌లో ఆగివెళ్లాలని అధికారులు చెప్పారు. పరుగెత్తి వస్తున్న బాలికను చూసి కండక్టర్ డ్రైవర్‌ను హెచ్చరించాల్సి ఉందని ఇద్దరూ కూడా విధుల్లో నిర్లక్ష్యం వహించినందున వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. బస్సు ఫైనల్ స్టేజికి చేరుకునేలోపే వారిపై చర్యలు తీసుకున్నారు. అయితే ఆ బాలిక సకాలంలోనే పరీక్షలకు హాజరుకాగలిగిందని రవాణాశాఖ అధికారులు చెప్పారు.

# కెనడా ఎన్నికల్లో భారత్,చైనాల జోక్యం

## కెనడా నిఘా సంస్థ డిప్యూటీచీఫ్ హెచ్చరికలు

**న్యూఢిల్లీ, మార్చి 25:** కెనడా జాతీయ ఎన్నికల్లో భారత్,చైనాలు జోక్యం చేసుకునే ప్రమాదం ఉందని కెనడా నిఘా వేగులు అక్కడి ప్రధానికి సమాచారం అందించారు. వచ్చే నెల 28వ తేదీ కెనడా పార్లమెంటు ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. కెనడా సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ సిఎస్ఐఎస్ వనెస్సా ల్లాయిడ్ మాటాడుతూ ఈ రెండుదేశాలు విస్తృతంగా కృత్రిమ మేధను వినియోగిస్తున్నాయని, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించి తమకు అనుకూలమైన పార్టీలకోసం ఇప్పటినుంచే ఈ దేశాలు కుట్రలు చేసే ప్రమాదం లేకపోలేదని హెచ్చరించారు. ప్రధాని మార్క్ కార్నీ ముందస్తు ఎన్నికలను ప్రకటించడంతో ముందునుంచే కెనడా నిఘా సంస్థలు ఇతర దేశాల ప్రమేయంపై ఆరా తీస్తున్నాయి. కెనడా ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో భారత్ జోక్యంచేసుకునే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని, భౌగోళికంగా భారత్‌కు పరపతి ఎక్కువ ఉన్నందున తమ దే శె న్నికల్లో జోకనయంచేసుకునే ప్రమాదం లేకపోలేదని నిఘా సర్వీస్ డిప్యూటి డైరెక్టర్ హెచ్చరించారు. అంతేకాకుండా పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్‌చైనా (పిఆర్‌సి)కూడా కృత్రిమమేథ టూల్స్‌ను వినియోగించి కెనడా ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకునే ప్రమాదం ఎక్కువ ఉందని హెచ్చరించారు. ముందుగా సోషల్ మీడియాను ఉపయోగించి తన ఆసక్తులు, ప్రాధాన్య తలను ప్రచారం చేస్తుందని, చైనా జాతి, సంస్కృతిక, మతపరమైన కెనడా కమ్యూనిటీల్లో వారిని తమ వైపు తిప్పుకుని తమకు అనుకూలమైన వ్యక్తులకు ఓట్లువేసేవిధంగా చర్యలుచేపట్టిందన్నారు. తాజాగా ఆయన చెపుతున్న వివరాలు తమకు అందిన విశ్వసనీయ సమాచారం అని భారత్,చైనాల జోక్యం ఎక్కువ ఉంటుందన్నారు. కెనడాలో భారతీయ సంతతి ప్రజానీకం మరింత ఎక్కువమంది ఉన్న సంగతి తెలిసిందే. భారత్ నిషేధిత సంస్థగా పేర్కొంటున్న ఖలిస్తానీ ఫోర్స్ కెనడా అడ్డాగా కార్యకలాపాలు సాగిస్తోంది. ఇక్కడినుంచే విదేశాలకు విస్తృతం అవుతున్నదని భారత్ కూడా వాదిస్తోంది. వీటికితోడుగా చైనా జనాభా కూడా కెనడాలో గణనీయంగా ఉంది. ఉత్తర అమెరికా దేశం అయిన కెనడా ఇపుడు అమెరికానుంచి కూడా హెచ్చరికలు అందుకుంటున్నది. ట్యారిఫ్‌లు పెంచుతామని ట్రంప్ హెచ్చరిస్తున్నారు. అక్రమ వలసలు కట్టడిచేయకపోతే 51వ రాష్ట్రంగా అమెరికాలో చేరిపోవాలని, కెనడా ప్రధాని అయినా అధ్యక్షుడు అయినా ఇక 51వ రాష్ట్ర గవర్నర్‌గా కొనసాగుతారని తీవ్రస్థాయిలో హెచ్చరికలుచేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో వచ్చే నెల 28వ తేదీ జరిగే పార్లమెంటు ఎన్నికల్లో భారత్,చైనాల జోక్యం ఎక్కువ ఉంటుందని కెనడా ముందునుంచే హెచ్చరికలు చేస్తోంది.





# జస్టిస్ వర్మ వ్యవహారంపై అఖిలపక్షం సమావేశం: ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

**న్యూఢిల్లీ, మార్చి 25:** ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మ నివాసంలో భారీ ఎత్తున నోట్లకట్టలు బయటపడినఘటన పెనుసంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. విచారణకమిటీ ఓపక్క దర్యాప్తుచేస్తోంది. ఇదే అంశంపై చర్చించేందుకు తాజాగా ఉపరాష్ట్రపతి రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్‌ధన్‌ఖడ్ అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. ఇది చాలా క్లిష్టమైన అంశమని రాజ్యసభాపక్షనేత, ప్రతిపక్షనేతతో చర్చించానని అఖిలపక్ష సమావేశంనిర్వహిస్తే మంచిదని వారు సూచించారని తెలిపారు. వారి అభిప్రాయాన్ని గౌరవించి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా జస్టిస్ యశ్వంత్‌వర్మ ఇంట్లో అగ్నిప్రమాదంసందర్భంగా ఈనోట్లకట్టలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికే సుప్రీంకోర్టు సిజెఐ ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని ఏర్పాటు చేసారు.

# విదేశంలో బంగారం కొనుగోలుకు హవాలా డబ్బు వినియోగం

## కన్నడ నటి రన్యారావు కేసులో మరో కీలక విషయం



**బెంగళూరు, మార్చి 25:** దుబాయ్ నుంచి అక్రమంగా బంగారం తరలిస్తూ అరెస్టయిన కన్నడ నటి రన్యారావు కేసులో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. విదేశంలో ఆమె బంగారం కొనుగోలు చేసేందుకు హవాలా డబ్బును వినియోగించినట్లు విచారణలో తేలింది. స్వయంగా రన్యారావు దీన్ని అంగీకరించినట్లు డిఆర్ఐ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. బంగారం కొనుగోలు కోసం హవాలా మార్గాల ద్వారా నగదు బదిలీ చేసినట్లు రన్యారావు అంగీకరించారని డిఆర్ఐ తెలిపింది. నటి బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా డిఆర్ఐ తమ విచారణలో తేలిన విషయాలను న్యాయస్థానానికి వివరించింది. కాగా అక్రమంగా బంగారాన్ని తీసుకొస్తూ బెంగళూరు ఎయిర్‌పోర్టులో రన్యారావు అధికారులకు చిక్కిన సంగతి తెలిసిందే. ఆమెను మార్చి 3న అధికారులు అరెస్టు చేశారు. ఈ కేసులో మరో నిందితుడు తరుణ్‌రాజ్‌కు ఆమె ఆర్థిక సహాయం చేసినట్లు విచారణలో తేలింది. ఆమె పంపిన డబ్బుతోనే అతడు దుబాయ్ నుంచి హైదరాబాద్ వెళ్లాడని అధికారులు ఆరోపించారు. బ్యాంకాక్, జెనీవాకు బంగారాన్ని అక్రమంగా రవాణా చేసే వారని పేర్కొన్నారు. హోటల్ వ్యాపారి తరుణ్ రాజ్, రన్యారావు స్నేహితులని, వీరిద్దరూ 2023లో దుబాయ్‌లో విరా డైమండ్ ట్రేడింగ్ ఎల్ఎల్‌సి అనే ట్రేడింగ్ కంపెనీని స్థాపించారని తెలిపారు. వ్యాపార భాగస్వాములుగా కొనసాగుతూ దీనిని నిర్వహిస్తున్నారని విచారణలో తేలింది. ఈ స్మగ్లింగ్ కేసులో రోజుకో కొత్త విషయం బయటకొస్తోంది. ఆమె హవాలా మార్గల్లో నగదు చెల్లించి బంగారం కొనుగోలు చేసినట్లుతాజాగా డిఆర్ఐ అధికారులు ఆరోపించారు.

# వర్షాకాల సమావేశాల్లో కొత్త ఆర్థిక బిల్లు

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ, మార్చి 25:** కొత్త ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఆర్థికబిల్లు 2025పై లోక్‌సభలో జరిగిన చర్చల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం పార్లమెంటు సెలక్ట్ కమిటీ పరిశీలనలో ఉన్న ఈ బిల్లును వర్షాకాల సమావేశాల్లోనే ప్రవేశపెడతామని చెప్పారు. వాస్తవానికి ఈ బిల్లును గత ఫిబ్రవరి 13వ తేదీ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. సెలెక్ట్ కమిటీ తననివేదికను పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలిరోజే పార్లమెంటుకు అందచేస్తుందని, ఆ తర్వాత వర్షాకాల సమావేశాల్లోనే ఈబిల్లును చర్చకు ప్రవేశపెడతామని చెప్పారు. వర్షాకాల సమావేశాలు జులైలో ప్రారంభం అయి ఆగస్టు నెలాఖరువరకూ జరుగుతాయి. సరళీకృతంచేసిన ఆదాయపు పన్ను బిల్లు 1961నాటి పాత ఆదాయపు పన్ను చట్టంతోపోలిస్తే సులువుగా అందరికీ అర్థం అయ్యేలా రూపొందించామని మంత్రి చెప్పారు. అంతేకాకుండా కొత్త బిల్లు వల్ల లిటిగేషన్‌కూడా తగ్గుతుందని వెల్లడించారు. కొత్తబిల్లు సుమారు 2.6 లక్షల పదాలతో ఉందని, పాతచట్టం అయితే 5.12 లక్షల పదాలతో ఉందని ఆమె చెప్పారు. అలాగే కొత్తచట్టంలో సెక్షన్లు కూడా 819 నుంచి 356కి తగ్గించారు. అలాగే అధ్యా యాలు కూడా 47 నుంచి 23కి తగ్గించినట్లు తెలిపారు. ఆదాయపు పన్ను బిల్లు 2025లో 57 పట్టికలు ఉన్నాయని ప్రస్తుతం ఉన్న చట్టం లో 18 పట్టికలు మాత్రమే ఉన్నాయని అలాగే 1200 ప్రొవిజన్లు, 900 వివరణలను తొల గించినట్లు చెప్పారు.

# వీసా ఫీజులు పెంచిన బ్రిటన్ సర్కార్!

**లండన్, మార్చి 25:** పర్యాటక వీసాలతోపాటు ఉన్నత చదువులకోసం బ్రిటన్‌కువెళ్లే విద్యార్థులపై ఆర్థికభారం పెరుగుతోంది. విద్యార్థి, విజిటర్‌సహా అన్ని కేటగిరీల వీసాఫీజులను పెంచుతున్నట్లు యుకెప్రభుత్వం వెల్లడించింది. ఈ కొత్త ఛార్జీలు 2025 ఏప్రిల్ 9నుంచి అమలులోకి వస్తాయని వెల్లడించింది. విద్యార్థి వీసాలపై గతంలో 115 పౌండ్లు ఉంటే పది శాతం పెరిగి 127 పౌండ్లకు చేరింది. అదే రెండేళ్ల కాలపరిమితి వీసారుముకూడాప ఎంచారు. విద్యార్థి వీసాలపై ఈపెరుగుదల ప్రభావం కనిపిస్తుంది. ప్రధాన దరఖాస్తుదారుసహా వారి డిపెండెంట్లు ప్రస్తుతం 490 పౌండ్లు చెల్లించాల్సి ఉండగా త్వరలో అది 524 పౌండ్లకు చేరనున్నది. చైల్డ్‌స్టూడెంట్లకు ఇదే పెంపు వర్తిస్తుంది. ఆరునెలలనుంచి 11నెలల స్వల్ప కాలపరిమితి ఇంగ్లీషు కోర్సు చదివే విద్యార్థుల ఫీజుకూడా 14 పౌండ్లుపెరిగింది.

# లక్ష కోట్లతో ఢిల్లీ ప్రభుత్వ బడ్జెట్

## రూ.31వేల కోట్లకు పెరిగిన మూలధన వ్యయం

## అటల్ క్యాంటీన్లు, మహిళలకు సాయం కీలక అంశాలు

## గతప్రభుత్వం కంటే మెరుగైన పాలన ఇస్తామన్న సిఎం రేఖాగుప్త



**న్యూఢిల్లీ,మార్చి 25:** రెండున్నరదశాబ్దాల తర్వాత ఢిల్లీ పీఠంపై కాషాయజెండా ఎగురవేసిన బిజెపి రేఖాగుప్త ప్రభుత్వం మొదటిసారి తన బడ్జెట్‌నుప్రవేశపెట్టింది. పది కీలక విభాగాలపై దృష్టిపెట్టి ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు సీఎం రేఖాగుప్తా వెల్లడించారు. మౌలికవనరుల వృద్ధి, మంచినీరు, విద్యుత్; రోడ్ల అభివృద్ధి వంటి మౌలిక సౌకర్యాలను అత్యంత ప్రాధాన్యతాక్రమంలో వృద్ధిచేయాలని నిర్ణయించినట్లు ఆమె అసెంబ్లీలో చెప్పారు. ఆర్థికశాఖను ముఖ్యమంత్రే నిర్వహిస్తుండటంతో ఢిల్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ముఖ్యమంత్రి తన బడ్జెట్‌లో మూలధన వ్యయం ఈసారి 28 వేలకోట్లకు పెంచినట్లు ప్రకటించారు. గత ఏడాది కేవలం 15 వేల కోట్లు మాత్రమే ఉన్న మూలధన వ్యయం గణనీయంగా పెంచామన్నారు. 2025-26 బడ్జెట్ లక్షకోట్లకుగా ఉంటుందని గత ఏడాది కంటే 31.5 శాతం పెరిగిందని ఇదొక చరిత్రాత్మక బడ్జెట్ అన్నారు. ఢిల్లీలో అటల్‌క్యాంటీన్ల ఏర్పాటుకోసం రూ.100 కోట్లు కేటాయించామని, నగరంలో 100 అటల్ క్యాంటీన్లు ఏర్పాటుచేస్తామన్నారు. మురికివాడల వృద్ధికోసం మౌలిక సౌకర్యాల కల్పనకు రూ.696 కోట్లు కేటాయించామన్నారు. అదేవిధంగా కొత్త బడ్జెట్‌లో ఢిల్లీ ఎన్సీఆర్ కనెక్టివిటీ కోసం రూ.1000 కోట్లు కేటాయిం చామన్నారు. మహిళలకు నెలనెలా రూ.2500 ఆర్తికసాయం కోసం బడ్జెట్‌లో 5100 కోట్లు కేటాయించామని చకెప్పారు. పిఎం జన్ ఆరోగ్య యోజనకింద 2144 కోట్లు కేటాయించామని చెప్పారు.

# పిఎంకిసాన్‌లో అనర్హులను ఏరివేస్తున్నాం..

## పార్లమెంటులో వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్



**న్యూఢిల్లీ, మార్చి 25:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన పిఎంకిసాన్‌సమ్మాన్‌నిధి పథకంలో అనర్హుల ఏరివేతపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నదని ఈక్రమంలోనే ఇప్పటివరకూ అనర్హులనుంచి రూ.416 కోట్లు రికవరీచేసినట్లు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.పిఎం కిసాన్‌పథకం ద్వారా అర్హులైన రైతులకు ఏడాదికిరూ.6వేలను మూడు విడతల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. 2019లోప్రారంభం అయిన ఈ పథకం ద్వారా ఇప్పటివరకూ 19 విడతల్లో రూ.3.68 లక్షల కోట్లు రైతుల ఖాతాల్లో జమచేసారని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అయితే ఈప థకం ప్రారంభంలో స్వీయ ధృవీకరణ ఆధారంగా లబ్దిదారుల పేర్ల నమోదుకు అనుమతించారు. ఇప్పటికే 100శాతం ఆధార్‌సీడింగ్ పూర్తిచేయగా ఆధార్, ఆదాయపు పన్నుశాఖ ఆర్థిక మంత్రిత్వ శాఖవద్ద ఉన్న సమాచారంతో అన ర్హులను ఏరివేసే కార్యక్రమం కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఈక్రమంలో ఐటి చెల్లింపుదారులు ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు, చట్టబద్ధ పదవుల్లో ఉన్నవారు దీనికింద లబ్దిపొందితే వారినుంచి రికవరీ చేయాలని రాష్ట్రాలు, కేంద్రపాలి తప్రాంతాలకు కేంద్రం సూచించింది. ఇదిలా ఉంటే ఈ పథకం ద్వారా లబ్దిపొందే రైతుల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిరంతరం కొనసా గుతుందని, పీఎం కిసాన్ ఆన్‌లైన్ పోర్టల్‌లో స్వయంగా రిజిస్టరు చేసుకోవచ్చని కేంద్ర వ్యవసాయ మంత్రి చౌహాన్ వెల్లడించారు.


# జమిలి ఎన్నికలపై జెపిసి కాలపరిమితి పొడిగింపు



**న్యూఢిల్లీ, మార్చి 25:** జమిలి ఎన్నికల కోసం లోక్ సభలోప్రవే శపెట్టిన రాజ్యాం గ సవరణ బిల్లుపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం నియమించిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ కాలపరిమితిని పెంచేందుకు లోక్‌సభ అంగీకరించింది. బిజెపి ఎంపి పిపిచౌదరి ప్రతిపాదించిన తీర్మానానికి సభ ఆమోదం తెలిపింది. వర్షాకాల సమావేశాల చివరివారంలో తొలిరోజు వరకూ గడువు పొడిగించింది. దేశవ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వ హించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలోప్రవేశపెట్టిన అంశం తెలిసిందే. ఈ బిల్లు భారత రాజ్యాంగ మూల స్వరూపానికి భంగం కలిగేలా ఉన్నందున సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించాలని ప్రతిపక్షాలు డిమాండ్‌చేసాయి. దీనితో 39 మంది ఎంపి లతో జెపిసి కమిటీ ఈ బిల్లును అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసారు. లోక్‌సభ నుంచి 27 మంది రాజ్యసభనుంచి 12 మందిస భ్యులున్నారు. వచ్చేనెల నాల్గవ తేదీతో ఈ కమిటీ కాలపరిమితి ముగియడంతో పదవీకాలం పెంచాలని ఛైర్మన్‌ప్రతిపాదించారు. ఈ అంవంపై పలువురు న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిగాయి ఇప్పటికే సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు జస్టిస్ యుయు లలిత్, జస్టిస్ రంజన్‌గగోయ్,ప్రఖ్యాతన్యాయకోవిదుడు హరీశ్ సాల్వే, ఢిల్లీహైకోర్టు మాజీ సిజెఐ జస్టిస్ ఎపిషాలు కమిటీముందు హాజరయి తమ అభిప్రాయాలుతెలిపారు. జెపిసిగడువు పొడిగించే తీర్మానానికి లోక్‌సభ తాజాగా ఆమోదం తెలిపింది.

# తీహార్ జైలు మరో చోటుకు మార్పు

## ప్రకటన చేసిన ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్త




**న్యూఢిల్లీ, మార్చి 25:** ఆసియాలోనే అతిపెద్దదైన తీహాడ్ జైలును మరో చోటుకు మార్చేందుకు ఢిల్లీ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఒక ప్రకటన చేశారు. ఢిల్లీ సరిహద్దుల్లో దీనిని ఏర్పాటు చేసేలా ఓ సర్వే, కన్సల్టెన్సీ సర్వీసుల ఏర్పాటుకు రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. జైలు విస్తీర్ణం, అందులో ఉంచే ఖైదీల కారణంగా దాని చుట్టుపక్కల నివసించేవారి భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ఢిల్లీ సిఎం చెప్పారు. ఈ కారాగారాన్ని 1958లో నిర్మించారు. మొత్తం 9 జైళ్లతో 400 ఎకరాల్లో ఇది విస్తరించి ఉంది. 1966లో దీని నిర్వహణను పంజాబ్ ప్రభుత్వం నుంచి ఢిల్లీకి బదిలీ చేశారు. దేశ రాజధానిలో ప్రధాన జైలుగా ఇది ఉంది. ఢిల్లీలో ప్రస్తుతం 19వేల మంది ఖైదీలు ఉండగా, తీహార్, మండోలి, రోహిణి ఈ మూడు జైళ్ల 10 వేల మంది ఖైదీల సామర్థ్యంతో ఉన్నాయి. ఇటీవలే ఖైదీల ఆగడాలకు అడ్డుకట్ట వేసేలా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఖైదీలు జైలు లోపల ఫోన్ల వినియోగాన్ని నిరోధించేందుకు ఆరు చోట్ల 15 జామర్లను పెడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

# ఐపిఎల్‌లో అత్యధిక ఫైనల్స్ ఆడిన స్టార్స్

## ఫస్ట్ ప్లేస్‌లో ఎంఎస్ ధోనీ


ఎంఎస్ ధోని


సరేష్ రైనా


అంబటి రాయుడు


హార్దిక్ పాండ్యా


రోహిత్ శర్మ


రవీంద్ర జడేజా


బ్రావో


పోలార్డ్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) 2008లో ప్రారంభమైనప్పటి నుంచి అనేక మంది ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శనను చూపించారు. అప్పటి నుండి ఇప్పటి వరకూ జరిగిన ఐపిఎల్ టోర్నీలో అత్యధిక ఫైనల్ మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్లు ఉన్నారు. ఆ ఆటగాళ్ల జాబితాలో చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ (ఎమ్ఎస్ ధోనీ) అగ్రస్థానంలో ఉన్నాడు. 2024 సీజన్ వరకు ధోనీ 11 ఐపీఎల్ ఫైనల్స్‌లో పాల్గొన్నాడు. అతని తర్వాత ఇతర ప్రముఖ ఆటగాళ్లు కూడా అత్యధిక ఫైనల్ మ్యాచ్‌లు ఆడిన లిస్ట్‌లో స్థానాన్ని సంపాదించారు. అటువంటి వారిలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు దిగ్గజ కెప్టెన్‌గా నిలిచిన ధోనీ మొత్తం 11 ఐపిఎల్ ఫైనల్స్‌లో పాల్గొన్నాడు. ఇందులో చెన్నైతో పాటు, 2017 సీజన్‌లో రైజింగ్ పుణే సూపర్ జెయింట్ తరఫున కూడా ఫైనల్ ఆడాడు. దీనితో ధోనీ ఐపిఎల్‌లో అత్యధిక ఫైనల్స్ ఆడిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. తర్వాత స్థానంలో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ తరఫున 8 ఐపిఎల్ ఫైనల్స్‌లో పాల్గొన్నాడు.

2008లో రాజస్థాన్ తరఫున ఆడిన జడేజా తరువాత చెన్నైలో ప్రధాన ఆటగాడిగా మారాడు. ఇక ఐపిఎల్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లలో ఒకరైన సురేశ్ రైనా చెన్నై సూపర్ కింగ్స్ తరఫున 8 ఫైనల్స్‌లో ఆడాడు. రైనా బ్యాటింగ్, ఫీల్డింగ్‌లో అద్భుత ప్రదర్శన చేసి చెన్నై విజయాల్లో కీలకపాత్ర పోషించాడు. అంబటి రాయుడు ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ తరఫున 8 ఐపిఎల్ ఫైనల్స్‌లో ఆడాడు. రాయుడు ఐపిఎల్లో ఒక స్థిరమైన బ్యాట్స్‌మెన్‌గా మాత్రమే కాకుండా, బెస్ట్ ఫినిషర్‌గా కూడా గుర్తింపు పొందాడు.

టీమిండియా మాజీ దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ వంటి జట్ల తరఫున 7 ఐపిఎల్ ఫైనల్స్‌లో ఆడాడు. మరో ప్లేయర్ డ్వైన్ బ్రావో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున 7 ఫైనల్స్ లో ఆడాడు. ఒక మంచి ఆల్ రౌండర్‌గా బ్రావో తన బౌలింగ్, హార్డ్ హిట్టింగ్ బ్యాటింగ్‌తో చెన్నై విజయాల్లో కీలక పాత్ర పోషించాడు.

ఇక హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ తరఫున 6 ఫైనల్స్‌లో పాల్గొన్నాడు. 2022లో గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్సీ చేసి జట్టును విజేతగా కూడా నిలిపాడు. ముంబై ఇండియన్స్ జట్టు తరఫున 6 ఐపీఎల్ ఫైనల్స్‌లో ఆడిన కీరన్ పొలార్డ్ ముంబై విజయాల్లో కీలక పాత్ర పోషించాడు.

హార్డ్ హిట్టింగ్, ఫినిషింగ్‌లో అతని బ్యాటింగ్ ఆటతీరు అద్భుతంగా ఉండేవి. డెక్కన్ చార్జర్స్, ముంబైఇండియన్స్ తరఫున 6ఫైనల్స్‌లో పాల్గొన్న రోహిత్ శర్మ ఐపిఎల్లో అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒకడిగా నిలిచాడు. వీరి తర్వాత సుబ్రమణ్యం బద్రీనాథ్ (చెన్నై సూపర్ కింగ్స్), లసిత్ మలింగ (ముంబైఇండియన్స్), అల్బీమోర్కెల్ (చెన్నై సూపర్ కింగ్స్)లు 5 సార్లు ఫైనల్స్ ఆడారు.







## సెంట్రల్ కాంట్రాక్ట్‌లో.. దీప్తి, హర్మన్, మంధానలకు లక్కీ

### 3 గ్రేడ్‌లుగా 19 మంది మహిళా క్రికెటర్లు

**న్యూఢిల్లీ:** కొత్త వార్షిక సెంట్రల్ కాంట్రాక్ట్‌లో పలువురు భారత మహిళా క్రికెటర్లకు చోటు దక్కింది. జాబితాను విడుదల చేసింది. ప్రస్తుత సీజన్ కోసం ఈసారి మొత్తం 16 మంది మహిళా ప్లేయర్స్‌కు భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) కాంట్రాక్ట్ ఇచ్చింది. ఈ మహిళా క్రికెటర్లను మూడు గ్రేడ్లుగా విభజించారు. ఈ జాబితాలో ముగ్గురు క్రికెటర్లను గ్రేడ్ ఎ లోకి, నలుగురుని గ్రేడ్ బి లోకి, మిగిలిన 9 మందిని గ్రేడ్ సి లోకి చేర్చారు. ఈ కాంట్రాక్ట్ 2024 అక్టోబర్ 1 నుండి 2025 సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటుంది. బిసిసిఐ విడుదల చేసిన జాబితాలో గ్రేడ్ ఎ లో భారత మహిళా జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, దీప్తి శర్మ ఉన్నారు. వీరు భారత జట్టుకు ప్రధాన ఆటగాళ్లుగా కొనసాగుతున్నారు. ఈ గ్రేడ్‌లో ఉన్న క్రికెటర్లకు రూ.50 లక్షలు వార్షికంగా అందజేయనున్నారు. ఇక గ్రేడ్ బి లో రేణుకా ఠాకూర్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, షెఫాలీ వర్మ చోటు దక్కించుకున్నారు. వీరికి సంవత్సరానికి రూ.30 లక్షలు కాంట్రాక్ట్ కింద లభించనుంది. అలాగే గ్రేడ్ సి లో యస్తికా భాటియా, రాధా యాదవ్, శ్రేయంకా పాటిల్, తితాస్ సాధు, అరుంధతి రెడ్డి, అమన్ జోత్ కౌర్, ఉమా చేత్రి, స్నేహ్ రాణా, పూజా వస్త్రకర్ ఉన్నారు. వీరికి సంవత్సరానికి 10 లక్షల రూపాయలు అందించనున్నారు. కాగా బిసిసిఐ మహిళా, పురుష క్రికెటర్లకు ఒకే రకమైన మ్యాచ్ ఫీజును ఇస్తున్నప్పటికీ, వార్షిక కాంట్రాక్ట్‌లో చాలా తేడా ఉంది. పురుష క్రికెటర్లకు ఎ+ గ్రేడ్ కూడా ఉంది. ఇందులో ఉన్న ఆటగాళ్లకు ఏడాదికి రూ.7 కోట్లు అందజేస్తారు. పురుషుల ఎ గ్రేడ్‌లో రూ.5 కోట్లు, బి గ్రేడ్‌లో రూ.3 కోట్లు, సి గ్రేడ్‌లో రూ.1 కోటి అందిస్తారు. దీనితో ఈ కాంట్రాక్ట్ లిస్టుపై మహిళా క్రికెట్ అభిమానులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పురుషులకంటే మహిళా క్రికెటర్లకు తక్కువ మొత్తాన్ని కాంట్రాక్ట్ కింద చెల్లించడం న్యాయమా? అనే ప్రశ్నలు కూడా చర్చనీయాంశంగా మారాయి.

## ఫుట్‌బాల్ వరల్డ్ కప్‌లో.. ప్రధాన టోర్నీకి న్యూజిలాండ్



**న్యూఢిల్లీ:** ప్రపంచ కప్ ప్రధాన టోర్నమెంట్‌కు న్యూజిలాండ్ పురుషుల ఫుట్‌బాల్ జట్టు అర్హత సాధించింది. పది దేశాలు పోటీపడ్డ ఓసియానియా జోన్ నుంచి 2026 ప్రపంచ కప్ టోర్నీకి అర్హత పొందిన తొలి జట్టుగా న్యూజిలాండ్ నిలిచింది. ఆక్లాండ్‌లో జరిగిన ఓసియానియా జోన్ ఫైనల్లో న్యూజిలాండ్ 3-0 గోల్స్ తేడాతో న్యూ కాలడోనియా జట్టుపై గెలిచింది. న్యూజిలాండ్ తరఫున మైకేల్ జోసెఫ్ బాక్సల్ (61వ నిమిషంలో), బార్సరూసెస్ (66వ నిమిషంలో), హెన్రీ జస్ట్ (80వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. అయితే ఫైనల్లో ఓడిన కాలడోనియాకు ప్రపంచ కప్ బెర్త్ దక్కించుకునేందుకు మరో అవకాశం మిగిలి ఉంది. ఆసియా, ఆఫ్రికా, ఉత్తర, మధ్య, దక్షిణా అమెరికా జోన్లకు చెందిన ఆరు జట్లు పోటీపడే ఇంటర్ కాంటినెంటల్ ప్లే ఆఫ్ టోర్నీలో విజేతగా నిలిస్తే న్యూ కాలడోనియా జట్టు కూడా ప్రపంచ కప్‌కు అర్హత పొందుతుంది. కాగా 2026లో ప్రపంచ కప్ టోర్నీకి అమెరికా, మెక్సికో, కెనడా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఆతిథ్య దేశాల హోదాలో అమెరికా, కెనడా, మెక్సికో ఇప్పటికే ప్రపంచ కప్‌కు అర్హత పొందగా, జపాన్, న్యూజిలాండ్ ఈ మూడు జట్లతో చేరాయి. వందేళ్ల చరిత్ర కలిగిన ప్రపంచ కప్ టోర్నీలో న్యూజిలాండ్ పోటీ పడనుండటం ఇది మూడోసారి.

## సాకర్ ఆసియా కప్ నుంచి భారత్ నిష్క్రమణ



### లెబనాన్ చేతిలో 1-6తో మూడో ఓటమి

**న్యూఢిల్లీ:** ఎఫ్‌సి బీచ్ సాకర్ ఆసియా కప్ ఛాపియన్‌షిప్‌లో భారత్ నిరాశాజనకమైన ముగింపునిచ్చింది. థాయిలాండ్‌లోని పట్టాయాలో జరిగిన ఎఎఫ్‌సి బీచ్ సాకర్ ఆసియా కప్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 1-6 తేడాతో లెబనాన్ చేతిలో ఓడిపోయింది. నాలుగు జట్ల గ్రూప్‌లో భారత్‌కు ఇది మూడో ఓటమి. అంతకుముందు ఆతిథ్య థాయిలాండ్ మరియు కువైట్ చేతిలో ఓడిపోయింది. మరోవైపు, లెబనాన్ తన రెండవ విజయాన్ని నమోదు చేసి ఆరు పాయింట్లతో ముగిసింది. లెబనాన్ తరఫున మహ్మద్ అల్ సలేహ్ (9 పెనాల్టీ), మహ్మద్ హైదర్ (10 ), అహ్మద్ ఎల్ ఖతీబ్ (22 ), మహ్మద్ ఒస్మాన్ (23), మహ్మద్ చోకర్ (32 ), మహ్మద్ మెర్హి (34 ) గోల్స్ చేయగా, భారత్‌కు చెందిన అమిత్ గోదారా (18) స్కోరుతో ప్రత్యర్థి రక్షణను ఛేదించడానికి పదే పదే చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో లెబనాన్ ఆధిక్యంలోకి రావడానికి తొమ్మిది నిమిషాలు పట్టింది. మొహమ్మద్ అల్ సలేహ్ సున్నితమైన ముగింపుతో పెనాల్టీని మలచడం ద్వారా లెబనాన్‌ను ఆధిక్యంలోకి నెట్టివేసిన ఒక నిమిషం తర్వాత, భారత కెప్టెన్ రోహిత్ యేసుదాస్ తన షాట్ క్రాస్‌పీస్‌ను ముద్దాడి అవుట్ అయ్యాడు. అయితే, లెబనాన్ జట్టు మొహమ్మద్ హైదర్ ఎడమవైపు నుండి ఒక చక్కని టచ్‌తో క్రాస్‌ను గైడ్ చేయడంతో దాదాపు వెంటనే స్కోరును 20కి చేర్చింది. రెండవ పీరియడ్‌లో భారత్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. 18వ నిమిషంలో, అమిత్ గొడారా సతీష్ సుభాష్ ఇచ్చిన కార్నర్ కిక్‌ను గోల్‌గా మలిచి లెబనాన్ డిఫెన్స్‌ను ఆశ్చర్యపరిచాడు. కానీ అత్యధిక స్కోరింగ్ జట్టు లెబనాన్‌ను ఆపడం అంత సులభం కాలేదు. వారు తమ గత రెండు మ్యాచ్‌లలో తొమ్మిది గోల్స్ సాధించారు. అంతేకాకుండా వారి గోల్ తేడాను మెరుగుపరచుకోవడానికి నిరంతరం మరిన్నింటి కోసం ఒత్తిడి చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే 23వ నిమిషంలో అహ్మద్ ఎల్ ఖతీబ్ సైకిల్ కిక్‌తో అద్భుతంగా మూడవ గోల్ కొట్టాడు. మరుసటి నిమిషంలోనే మొహమ్మద్ ఓస్మాన్ ఆధిక్యాన్ని పెంచాడు. మూడవ మరియు చివరి పీరియడ్‌లో మొహమ్మద్ చోకర్ మరియు మొహమ్మద్ మెర్హి ద్వారా విజేతలు రెండుసార్లు ఎక్కువ గోల్స్ చేసి జట్టును ఓడించారు. భారత్‌కు మార్జిన్‌ను తగ్గించే అవకాశం ఉన్నా కానీ ఈసారి అమిత్ గొదారా ముందు ఓపెన్ నెట్ ఉన్నప్పటికీ బంతిని ఫ్రేమ్‌లో ఉంచడంలో విఫలమయ్యాడు.

## భారత్ డబుల్స్ స్పెషలిస్ట్ సుమిత్ గుడ్ బై



**న్యూఢిల్లీ:** భారత డబుల్స్ స్పెషలిస్ట్, 2022 కామన్వెల్త్ గేమ్స్ బ్యాడ్మింటన్ మిక్స్డ్ టీమ్ రజత పతకం గెలుచుకున్న జట్టులో సభ్యుడు బి సుమీత్‌రెడ్డి రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రపంచ అత్యున్నత 17వ ర్యాంకింగ్ సాధించిన సుమీత్, హైదరాబాద్‌కు చెందిన 33 ఏళ్ల మను అత్రితో కలిసి 2016 దక్షిణాసియా క్రీడల్లో డబుల్స్ విభాగంలో బంగారు పతకాన్ని గెలుచుకున్నారు, రియోఒలింపిక్స్‌కుసైతం అర్హత సాధించారు. అంతేకాకుండా హైదరాబాద్‌లో జరిగిన ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్ పురుషుల జట్టులో కూడా భాగమయ్యాడు. అతను 2014 మరియు 2018 ఆసియా క్రీడలలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాడు. మరియు 2015 మెక్సికో సిటీ గ్రాండ్ ప్రిక్స్, 2016 కెనడా ఓపెన్లను గెలుచుకున్నాడు, 2015లో యుఎస్ ఓపెన్ మరియు డచ్ ఓపెన్లలో రన్నరప్‌గా నిలిచాడు. 2017 సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్‌లో అశ్విని పొన్నప్పతో పాటు, సుమిత్ కూడా రెండవ స్థానంలో నిలిచాడు. కాగా సుమీత్‌కు వెన్నుముక ఎముక క్షీణత సమస్యతో సహా కొన్ని ఎదురుదెబ్బలు తగిలాయి, దీని వలన శరీర దిగువ భాగం పక్షవాతం వస్తుందనే భయాలు ఉన్నందున వైద్యులు అతన్ని బ్యాడ్మింటన్ మానేయమని సలహా ఇచ్చారు. 2021లో హైదరాబాద్‌లో తన సొంత బ్యాడ్మింటన్ అకాడమీని ఏర్పాటు చేశాడు. సిక్కి సుమీత్ బ్యాడ్మింటన్ అకాడమీపేరుతో ప్రారంభించిన సుమిత్ భారతదేశ కోచింగ్‌ప్యానెల్లోకూడా భాగం అయ్యాడు.

# అమెరికాలో ఆర్థిక మాంద్యం!

**వాణిజ్యం**

**వాషింగ్టన్, మార్చి 25:** ఆర్థిక కార్యకలాపాలు మందగించడాన్ని ఎత్తి చూపుతూ 2025 మొదటి త్రైమాసికంలో అమెరికా జిడిపి వృద్ధి అంచనాలను ఆర్థికవేత్తలు సవరించారు. వాణిజ్యలోటు పెరగడం, వినియోగదారుల వ్యయం మందగించడం, శీతాకాల కార్యకలా పాలు ఆర్థిక వ్యవస్థకు ప్రతికూలంగా మారడం ఇందుకు కారణమని చెబుతున్నారు. దిగుమతులు పెరగడం, ఎగుమతులు స్తంభించడం తో వాణిజ్యలోటు రికార్డు స్థాయికి చేరుకుంది. ఒక్క జనవరి 2025లోనే వస్తు, సేవల లోటు 131.4 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఈ అసమతుల్యత విదేశీ వస్తువులకు పెరిగిన డిమాండ్‌ను ప్రతిబింబిస్తుంది. పాక్షికంగా సంభావ్య సుంకాల వల్ల వస్తువుల ఎగుమతులు సవాలుగా మారుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు కీలకమైన వినియోగ వ్యయం కూడా బలహీనత సంకేతాలను సూచి స్తుంది. విచక్షణతో ఆలోచించి చేసే ఖర్చుపైనే దృష్టిపెడు తున్నారు. చాలా కుటుం బాలు అత్యవసరం కాని కొనుగోళ్ల కంటే అవసరాలకు ప్రాధాన్యత ఇస్తున్నా యి. ద్రవ్యోల్బణ ఆందోళ నలు, నిర్దిష్ట జనాభాలో ఆర్థిక ఒత్తిడి వంటి అంశాలు ఈ వైఖరికి దోహదం చేస్తున్నాయి. బ్లూమ్‌బర్గ్ వెయిటెడ్ యావరేజ్ ఆఫ్ ఫోర్‌కాస్ట్ అంచనాల ప్రకా రం ఈ త్రైమాసికంలో ఆర్థిక వ్యవస్థ 1.4శాతం వార్షిక వృద్ధి కనబరిచినప్పటికీ 2024 చివరి మూడు నెలల్లో 2.3శాతం తో పోలిస్తే చాలా మందగించింది. ఆర్థిక అనిశ్చితి, తీవ్రమైన శీతాకాల వాతావరణం, అసాధారణంగా ఉండే ఫ్లూ సీజన్ వల్ల అనేక ప్రాంతాల్లో రిటైల్ కార్యకలాపాలకు అంతరాయం కలుగు తుంది. అమెరికా సుంకా లు సహా వాణిజ్య విధా నాలు ఆర్థిక పరిస్థితు లపై కీలక పాత్ర పోషి స్తాయని నిపుణులు భావిస్తున్నారు. ద్రవ్యో ల్బణం, వృద్ధి అనే ద్వంద్వ సవాళ్లను యుఎస్ సెంట్రల్ బ్యాంకు నిశితంగా పరిశీలిస్తూ ద్రవ్య విధాన నిర్ణయాలపై దృష్టిసారిస్తోంది. ఇటీవల ఫెడరల్ రిజర్వ్ బ్యాంకు వడ్డీరేట్లను ప్రస్తుత స్థాయిలోనే కొనసాగించినప్పటికీ, ఈ యేడాది చివర్లో వడ్డీరేట్ల కోత ఉండొచ్చని అంచనాలున్నాయి. వాణిజ్య ఉద్రిక్తతలు, ద్రవ్య సర్దుబాట్ల పర్యవసానాలతో ఇన్వెస్టర్లు, విధాన నిర్ణేతలు సతమతమవుతున్న నేపథ్యంలో మార్కెట్లో రానున్న రోజుల్లో ఒడుదుడుకులు ఎదురవుతాయని అంచనా వేస్తున్నారు. ఈ సంవత్సరం ద్వితీయార్థంలో ఆర్థిక మాంద్యం ప్రమాదాలు పెరగవచ్చని చెబుతున్నారు. అందుకోసం ప్రభుత్వ వ్యూహాత్మక ఆర్థిక జోక్యాలు అవసరమని సూచిస్తున్నారు.

## అమ్మకాల్లో టెస్లాను దాటేసిన బివైడి!

**చైనా, మార్చి 25:** చైనా కార్ల తయారీ సంస్థ బీవైడీ నుంచి అమెరికాకు చెందిన టెస్లాకు తీవ్రమైన పోటీ వస్తోంది. తాజాగా వార్షిక ఆదాయాల్లో మస్క్ నేతృత్వంలోని సంస్థను మించింది. షెంజెన్ కేంద్రంగా పని చేసే బీవైడీ గతేడాది 107 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని సంపాదించినట్లు పేర్కొంది. అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే ఇది 29శాతం అధికం. ఇక ఇదేకాలంలో టెస్లాకు వచ్చిన ఆదాయం 97.7 బిలియన్ డాలర్లే కావడం గమనార్హం. బీవైడీ విక్రయాల్లో హైబ్రీడ్ వాహనాల జోరు కొనసాగుతోంది. బీవైడీ గతేడాది టెస్లా విక్రయించిన విద్యుత్తు వాహనాల సంఖ్యకు (17.9 లక్షల) దాదాపు సమానంగా 17.6 లక్షల వాహనాలను అమ్మింది. కానీ, దీనిలో హైబ్రీడ్ వాహనాల విభాగంలో మాత్రం భారీ పెరుగుదలను నమోదు చేసింది. ఈసారి ఆ కంపెనీ ఏకంగా 43 లక్షల వాహనాలను ప్రపంచ వ్యాప్తంగా విక్రయించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. క్విన్ ఎల్‌గా పిలిచే ఈ కారు ధర టెస్లా మోడల్ 3లో దాదాపు సగమే ఉంది. ఇటీవలే ఈ చైనా సంస్థ టెస్లా మోడల్ 3కి పోటీగా ఓ చౌక మోడల్ కారును తీసుకొచ్చింది. చైనా 'ఇవి' మార్కెట్లో దూసుకెళ్లేందుకు వీలుగా దీనిని తీసుకువచ్చినట్లు సమాచారం. దీంతోపాటు బీవైడీ ఈ ఏడాది సరికొత్తగా ఫాస్ట్ ఛార్జింగ్ టెక్నాలజీలను ముందుకు తీసు కొచ్చింది. కేవలం ఐదు నిమిషాలు ఛార్జింగ్ చేస్తే.. 400 కిలోమీటర్లు దూసుకుపోవచ్చు. అదే సమయంలో టెస్లాలో 15 నిమిషాలు ఛార్జింగ్ పెట్టాల్సి రావచ్చు. ఇక బీవైడీ బేసిక్ మోడల్స్‌లో కూడా ఉచితంగా సరికొత్త డ్రైవర్ అసిస్టెన్స్‌ను సిద్ధం చేసింది. దీనికి 'గాడ్స్ ఐ' అని పేరు పెట్టింది. గత కొంతకాలంగా టెస్లా సారథి మస్క్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో సన్నిహిత సంబంధాలు నెరపడంతో కూడా ఈ కంపెనీ కార్ల విక్రయాలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. మరోవైపు చైనా తయారీ కార్లపై పశ్చిమ దేశాల్లో భారీగా పన్నులు విధిస్తున్నారు.



## అమ్మకానికి కాగ్నిజెంట్ హెడ్ ఆఫీస్

**వాషింగ్టన్, మార్చి 25:** అమెరికాకుచెందిన ప్రముఖ ఐటి సేవల సంస్థ కాగ్నిజెంట్ టెక్నా లజీ సొల్యూషన్స్ చెన్నైలోని ఓల్డ్ మహాబలిపురం రోడ్ ఒక్కియం తొరైపాక్కంలో ఉన్న 13.68 ఎకరాల ప్రైమ్ ప్రాపర్టీని రూ.612 కోట్లకు విక్రయించింది. నీలాంకరై సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ వారం ప్రారంభంలో ఈ అమ్మకం లావాదేవీలు నమోదయ్యాయి. తొరైపాక్కం కాంప్లెక్స్‌లో సుమారు రెండు దశాబ్దాలకుపైగా ఉన్న కాగ్నిజెంట్ ఇండియా ప్రధాన కార్యాలయం లెగసీ ఇక ముగిసినట్లు తెలుస్తుంది. చెన్నైలో కాగ్నిజెంట్ మొదటి పూర్తి యాజమాన్యంలోని క్యాంపస్‌గా ఉన్న ఈ ప్రాపర్టీకి గణమైన చరిత్రఉంది. ఒకప్పుడు కాగ్నిజెంట్ రిమోట్ కార్యకలాపాలకు ఇది ఎంతో తోడ్పడింది. అయితే ప్రస్తుతం అమ్మిన దాదాపు 15 ఎకరాల్లోని నాలుగు లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలంతో కూడిన ఈ కార్యాలయానికి సుమారు రూ.750 కోట్ల నుంచి రూ.800 కోట్ల వరకు ఆదాయం సమకూరుతుందని గత యేడాది సెప్టెం బరులో ఒకనివేదిక తెలిపింది. ఎంఇపిజెడ్, షోలింగనల్లూరు, సిరుసేరిలోని మూడు సొంత భవనాల్లో కాగ్నిజెంట్ తన కార్యకలాపాలను పటిష్టం చేసుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలకు అనుగుణంగా ఈ విక్రయం జరి గింది. ఈ లావాదేవీని సులభతరం చేయడానికి అంతర్జాతీయ ప్రాపర్టీ అడ్వైజరీ సంస్థ జెఎల్‌ఎల్‌ను నియమించి గత యేడాది ఆగస్టులో కంపెనీ ఈ ప్రాపర్టీని మార్కెట్లోకి తెచ్చింది. స్థానిక దెవలపర్లు బాశ్యామ్ గ్రూప్, కాసాగ్రాండ్ సహా పలువురు కొనుగోలుదారులతో చర్చించిన తర్వాత బెంగళూరుకు చెందిన రియల్ ఎస్టేట్ బగామానే గ్రూప్ విజయవంతమైన బిడ్డర్‌గా లిస్ట్‌అయింది. ఈ ప్రాపర్టీ విక్రయంద్వారా స్టాంప్ డ్యూటీతోపాటు రిజిస్ట్రేషన్ ఫీజులకోసం తమిళనాడు ప్రభుత్వానికి రూ.55.08 కోట్లు సమకూరాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.